
ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక



4 అణాలు

15-9-'54



సంవత్సర చందా
రు. 12-0-0
విడిపత్రిక 4 అ.

సంపుటము 48
సంచిక 8
15-9-54

సచిత్రవారపత్రిక
Founder K NAGESWARA RAO

జయ భాద్రపద బహుళ తదియ బుధవారం



ఘటికుడు!

ఫోటో శ్రీ కామలింగేశ్వరశాస్త్రి—తు|కాను

విషయానుక్రమణిక

ముఖచిత్రం: "గాంధీ పథ్" అనే చిత్రంలో బాలనటుడు ప్రేమ్.

కాలక్షేపం—	2
రాణి—	6
శాంతి, న్యాయం, హక్కు—	12
స్వర్గానికి దారి—	16
వనితాలోకం—	21
కాంతమ్మగారి పేరంటం—	24
స్వయంసిద్ధ—	32
సత్యసంధుడు—	37
అన్నా-చిన్నా (సీరియల్)—	38
వృశ్చికలగ్నంలో పెళ్లి—	44
అర్థరాత్రి హత్య—	46
విజ్ఞానవీథులు—	48
సినిమా—	49

ఫొటోగ్రఫీ కాంపిటీషన్

ఆంధ్రదేశములోని అమెచ్యూర్ ఫొటోగ్రాఫరులందరు పాల్గొనవచ్చును ముగింపు తేది 30-9-54 వివరాలకు ఫొటో ఆర్గనైజర్, జైహింద్ లైబ్రరీ, మచిలీపట్నం

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుం
శ్రేష్ఠమైన నూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలాము
సాంటలక్స్
ముఖం గజ్జలు, కాళ్లు మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజనగూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు
ఏజంట్లు: యునైటెడ్ కంపెనీ 54, బందరువీధి
మద్రాసు-1 బ్రాంచి: గాంధినగర్ విజయవాడ-2

కాలక్షేపం

ద్యుమణి పద్మాకరము వికచముగఁ జేయు;
కుముదహర్షంబు గావించు నమృతసూతి,
యర్థితుఁడు గాక జలమిచ్చు నంబుధరుడు;
సజ్జనులు దారె పరహితాచరణమతులు

తా॥ సూర్యుడు తామరకొలనును వికాసవంతముగ చేయును - కలువపూవులకు సంతోషమును కలుగజేసి వికసింప జేయుచున్నాడు చంద్రుడు - ప్రార్థింపబడినవాడు గాకపోయినప్పటికీ, నీటిని యిచ్చుచున్నాడు మేఘుడు - సజ్జనులైనవారు తమంత తామే పరులకు హితమైనదానిని చేయవలెననెడి బుద్ధిగలవారు -

అడిగితేనే గాని అమ్మఅయినా అన్నము పెట్టదు అనే సిద్ధాంతం ఒకటి ప్రసిద్ధంగా ఉంది కాని అడుగవలసిన అవసరం ఒకటి ముందుగా ఏర్పడాలి దాని అర్థం ఏమిటంటే, కడుపులో ఆకలిమంట ప్రజ్వలించాలి జఠరాగ్ని అనేది ఎప్పుడయితే, జాజ్వల్యమానంగా ఉంటుందో అప్పుడిక జగన్నాథరథం కదలినదన్నమాటే "కావలెను - పాపాయికి పాలు కావలెను" అనే ప్రకటన దినపత్రికలో పెద్ద పెద్ద అక్షరాలతో ముఖపత్రంలో అచ్చువేయడం కంటె, ఎక్కువ అమోఘంగా, ఆకలి అనేది, అప్పుడు పుట్టిన శిశువు చేత ఆర్తనాదం మాతృస్తన్యంకోసం చేయిస్తుంది ఆ బిడ్డకు ఆకలిమంట లేకపోతే, కడుపులో అసలు అగ్నిహోత్రం చల్లారిపోతే, అప్పుడింటి పెంకు లెగిరేటట్లుగా ఏడ్చేది ఎవరు? పిల్లబదులు తల్లి ఏడుస్తుంది. అందుచేత ఈ అగ్నిహోత్రం, అనగా యీ ఆకలిదప్పులఅగ్ని ప్రజ్వలిస్తే ఒక ఏడుపు, ప్రజ్వలించకపోతే ఇంకొక ఏడుపు అన్నట్లుగా ఉంది ఈఅగ్నికి ఆహుతిపడుతూ ఉండాలి. ఈ అగ్నిమాత్రము నిరతాగ్నిహోత్రంగా అఖండజ్యోతిగా ఆరిపోకుండా ఉండాలి అదేమన కోరిక అంతకంటె మనం కోరగల్గినది కూడా లేదు

మోటారు డ్రయివరు కోరేది పెట్రోలు ఇంజను డ్రయివరు కోరేది బొగ్గు చక్కెర ఫ్యాక్టరీకి కావలసింది చెఱకుగడ - ఫ్యాక్టరీ ఆసామికి కావలసింది చక్కెరకు తగిన చక్కని గిరాకీ - తన ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యేటటువంటి సరకునకు సమృద్ధిగా రవాణా ఉండాలి ఆ చక్కెర ఖర్చు కావాలి ఆ చక్కెర మెక్కేడి జనం మిక్కిలిగా ఉండాలి ఉత్పత్తి అయిన సరకు అంతా ఆహుతి కావాలి ఆవిధంగా ఫ్యాక్టరీలోనుంచి దిగుబడిఐన సరకు అంతా ఎగుమతి కావాలి ఎగుమతి కావడం అంటే ఏమిటి? ఆ సరకు అంతా కొనుక్కొని వినియోగించుకొనే జనం కావాలి ఆ సరకును స్వాహా చేసే వాళ్లు కావాలి వ్యాపార రంగం జ్వాలలాగున మండుతూ ఉండాలి బజారులో ధరలు జాజ్వల్యమానంగా ఉండాలి. అప్పుడు సరకును కొనుక్కొనేవాడు బజారుకు వెళ్లి బేజారైపోతూ ఉంటాడు "బజారులో ధరలు మండిపోతున్నాయండీ! మనం కొనలేకుండా ఉన్నాము బజారుకు ఎంత డబ్బు తీసికొనివెళ్లినా, అగ్నిలోపోసిన ఆజ్యంలాగున కరిగిపోతోంది మన ధనం ఇంధనం లాగున ఆహుతి అవుతోంది" అని కొనేవాడు ఆర్తనాదంచేసి ఏడుస్తూ ఉంటే,—ఉత్పత్తి చేసేవాడు ఉయ్యాల ఊపి, "ఉళఉళ హాయి! ఏడువకు ఏడువకు వెర్రి అబ్బాయీ!" అని జోల పాడుతూ ఉంటాడు ఈవిధంగా ఫ్యాక్టరీలో తయారైన సరకునకు బజారు అనేది హోమగుండం - అది ఆరిపోకుండా ఉండాలి అంటే, వ్యాపారయజ్ఞం జరుగుతూ ఉండాలి ఉత్పత్తిదారులు చేసేటటువంటి ఆ హోమంలో సమిధలు వేస్తూ ఉండాలి - కొనేవాళ్ల చేతిద్రవ్యం ఆహుతి కావాలి.

అయితే, ఫ్యాక్టరీలు ఆడుచున్నంత కాలమూ, వేలకొలది పనివాళ్లకు చేతి



నిండా పని ఉంటుందని ప్రతి ఫ్యాక్టరీ ఖామందూ వాదిస్తాడు ఫ్యాక్టరీలు లేక పూర్వము ప్రజలకు పనులు లేవనిన్నీ, ఫ్యాక్టరీలువచ్చినతర్వాత పనిపూరాగా కరవుతీరా లభించినదనిన్నీ వాదిస్తే, అందతా యంత్రయుగ మంత్రం అని మనము అంగీకరించ వలసినదేనా? కాని, అది యంత్రయుగ మంత్రంకాదు అది యంత్రయుగ తంత్రం అనే విషయం గాంధిమహాత్ముని వంటి జ్ఞానదయాసింధువు నిరూపించాడు గృహపరిశ్రమలకు గ్రహం పట్టుటకున్నూ, కుటీర పరిశ్రమలు కుంటివడుటకున్నూ, చేతిపనులు చేజారుటకున్నూ, ఫ్యాక్టరీలే మూలకారణం అని ఋజువుచేశారు ఢక్కా మజీలీనులు అనబడిన సన్నని ఉల్లిపొరవంటి వస్త్రములను భారతీయులు చేతితో వడికిన నూలుతో చేతిమగ్గములమీద తయారు చేశారు మన నేతపనివారికి చేతివ్రేళ్లను తెగకొట్టించుటకు యీస్టు ఇండియా కంపెనీవారే కారణభూతులైనారు యంత్రయుగం వచ్చేసరికి చేతిపనులు బూతుపనులైనాయి పసందైన మిల్లు మల్లు తానువచ్చినతర్వాత ముతక పల్నాటి పాటి నూలుబట్ట కట్టినవాడు మోట ఆటవికుడైనాడు మల్లెవంటి మిల్లుమల్లు సైనుతాను కట్టని వాడు మనకంటికి సైతానువలె కన్పించాడు బట్టలమిల్లులు వచ్చినతర్వాత మన చేమగ్గాల బ్రతుకు బట్టబయలైంది బ్రిటిష్ అధికారం ప్రబలమైనది చిట్టచివరకు పాంచాలీ పరాభవంవారిమూలం గానే మనకు సంభవించింది పంజాబు హత్యలూ, జలియన్‌వాలాబాగ్ దురంతములూ అనంతంగా జరిగాయి అప్పుడు మహాత్ముడు అవతరించి కాలచక్రమును సవ్యమైనమార్గంలోకి త్రిప్పుటకు రాట్నం అనే సాధనం చక్రాయుధం లాగున చూపించాడు సేవాగ్రామంలో దానికి ప్రాణప్రతిష్ఠ చేశాడు దేశం బాగుపడాలంటే, నాఉపదేశం వినండిఅన్నాడు చేతినిండా పని, కడుపునిండా తిండి కావాలంటే, చేతిపనులకు చెయ్యెత్తి నమస్కారం చెయ్యండి అన్నాడు చేనూలు, చేమగ్గం, చేకాగితం, చేబియ్యము ఇవే మనిషికి చేవ నిచ్చే చేయూతలు - తన చేతి పని తన చేతి రొక్కం అనేమాట వరాలమూట చేతిలో ఆయుష్షంలేనివాడు చేతనము లేని వానితో సమానం - చేతన్ అమ్ము(బాణము) లేనటువంటియోధుడు చేతనమ్ము (చేతనము అనగా ప్రాణము) లేని యోధుడే అవుతాడు "నా చేత నేయబడిన జిలుగు జరీ చీర ఇది ఈ మామిడిపిందెల అంచులో పొంచి చూచెడి సొగసు నా పనితనములోనుంచి ప్రభవించింది" అని పొంగి యుప్పొంగి చీర నేసి సారెసారెకు మనసార తన చేతిబిడ్డవలె ముద్దులాడిన సాలెవాని జీవితములో జీవకళ ఉంది చైతన్యం ఉంది "నా చేత," "నా చే" తయారుచేయబడింది అనేమాట మిల్లులో తయారైన చీరల బేళ్ళ విషయంలో, ఆ మిల్లులో పనిచేసెడి పనివాడు అనలేడు పదివేల పనివాళ్లు పదివేల చీరెలు ఒక్కటే నమోనాలో పదిగంటలలో తయారుచేయవచ్చు కాని ఆ పదివేల చీరెలలో ఒక్క చీరెను పైకితీసి, ఇది "నేను నేసిన నెమలిరంగు చీర" అని చెప్పగల నేర్పరి, తీర్పరి ఆ పదివేల పనివాండ్లలో ఒక్కడైనా చిక్కడు "నా చేత" "నా చే" అనేది కేవలం తృతీయా విభక్తి ప్రత్యయం మగ్గము అనేది నేతకు తగినసాధనం - ఫిడేలు అనేది సంగీతాని కొకసాధనం - ఆ ఫిడేలుమీద వాయించేవాడు సంగీతవిద్వాంసుడు కాని ఆ ఫిడేలుమీద శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు చెయిపెట్టితే, స్వరాలుఅమృతబిందువులవలె చిందులు త్రొక్కుతాయి అదే జీవకళ - అదే కళాచైతన్యం - అదే చిచ్ఛక్తి - ఆంధ్రభాగవతమును వ్రాసినవాడు బమ్మెరపోతరాజు ఆయన వ్రాసినది ఘంటంతో తాటియాకులమీద - కాని, "మందారమకరంద మాధుర్యం" అనేది తాటియాకులలోనుంచి రాలేదు పోతన్నగారి చేతిలోనుంచి రాలేదు ఆయన ఆత్మలోనుంచి ఆవిర్భవించింది అందుకనే కళాసాధకుడున్నూ, కళాసాధనమున్నూ కాకుండా, ఈ రెండూ కాకుండానూ అద్వితీయమైన తృతీయశక్తి యింకొకటి ఉంది అదే పోతన్నగారు మనకు మనవిచేశాడు "పలికించెడు వాడు రామభద్రుండట" అన్నారు

కాబట్టి కళాచైతన్యంఅనేది ఒక తృతీయ విశేషంగా ప్రత్యేకించి ఉంది అదే తృతీయా విభక్తి ప్రత్యయం. "నా చేత" "నా చే" అనే ఆనందంలో, "చేత, చే" అనే తృతీయావిభక్తి ప్రత్యయం ఉంది యంత్రాగారంలో తయారైన సరకులో యంత్రానికీ మనిషికీ అతీతమైన తృతీయ శక్తితేజం పూజ్యం ఆ యంత్రాలమధ్య శిల్పకల్పనలోని జీవకళ నలిగి నామరూపాలు లేకుండా ఆవిరియై, హరించిపోయింది చేతితో దంచిన బియ్యంలో జీవధాతువులు హరించవు మిల్లులో తెల్లగా మల్లెపూలవలె తయారైన నెల్లూరు పిషాణములయందు జీవధాతువులు మందునకైనా కానరావు తిరుగలితో విసిరిన గోధుమపిండియందు గోధుమ గింజలలోని చమురు పదార్థం సమృద్ధిగా ఉంటుంది. పిండిమరలో అతి వేగంగా అయిదునిమిషములలో తయారైన గోధుమపిండియందు ఆ గోధుమలలోని తైలపదార్థం ఆ యంత్ర వేగపు వేడికి ఆగలేక ఆవిరియై హరించిపోతుంది. జీవధాతువులేని పిండి అది ఆ పిండి తిన్నవాళ్లు పిండిబొమ్మలవుతారు ఉన్న జీవధాతువుకూడా శరీరంలో క్రమంగా సన్నగిల్లుతుంది మనిషీ సన్న నూలు వడుకుతూ నాజూకు గాజుబొమ్మ అవుతాడు తైలంలేని దీపంలాగున దివాలా తీస్తాడు ఉబ్బుగా ఉంటే జబ్బుచేసే శరీరం అవుతుంది అటువంటి దేహం దేవుడులేని గుడి నవాబులేని దివాణం. అందుకనే మహాత్ముడు పదికాలాలపాటు బ్రతికే మార్గం చూపించాడు బ్రతుకు తెరువు ఇదిగో అని చేతిపనులలోనే మన స్వర్గం మన మోక్షం చూపించాడు మన చేతిలోనే ఉంది మనమోక్షం అన్నాడు. నిజంగా అరచేతిలో వైకుంఠం చూపించిన వాడు కరంచందు గాంధి అటువంటి వానికి కరములెత్తి జోహారు అర్పించడం మనకు సుకరం అనేమాట నికరంగా చెప్పగల అనుచరనికరం అధిక సంఖ్యాకంగా ఉన్నదని చెప్పడం మన తరంకాదు *"He showed us the way"*

నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైనా తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు 1 సీసా రూ 10/-లు వి పి రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్షన్.

బి. ఏ. ఆంధ్రయూనివర్సిటీ

ప్రశ్నోత్తరావళి

"ANALYTICAL GEOMETRY"
And
"CALCULUS"
Rs. 4/-

మరియు

'Guide to Algebra & Trigonometry
(బి ఎ, బి ఎస్ సి)

అచ్చులోనున్నది

వలయువారు

ప్రొ॥ లక్ష్మణరావు M. A.
రైలుపేట, గుంటూరు.

★ కాలక్షేపం ★

(ఆయన మనకు దారి చూపించాడు) అని బాపూజీ బొమ్మలు ప్రతి రైలుస్టేషను గోడల మీదను అంటించాము కాని యీ రైలు స్టేషనులలో బాపూజీ చూపించిన త్రోవ మీటరుగేజిలో ఉన్నదో బ్రాడ్ గేజిలో ఉన్నదో తెలియజెప్పగల స్టేషను మాస్టర్లు లేరు. బాపూజీ చూపించిన త్రోవమీది స్టేషనులకు టిక్కెట్లు యివ్వగలవాళ్లు లేరు "చేమగ్గం" "చేనూలు" "చే బియ్యం" యివన్నీ చెత్త చేదారంగా భావింపబడి నంత కాలమూ "చే" అనే బీజాక్షరాన్ని కూడా కన్నెత్తి చూచేవాళ్లు ఉండరు "చే" "చే" మంత్రం జపించినవాడే త్రికరణ శుద్ధిగా గాంధిమహాత్మునకు "జే జే" అనగలడు మన "చే చే"లు ఆయనకు అసలైన "జే జే"లు

"సుజలాం సుఫలాం" వందేమాతరం అనే కీర్తనలో మాతృదేశస్తుతి చాలా ఉంది "దేశం అంటే మనుషులోయ్" అనే మాట జ్ఞాపకముంచుకోండి అని శ్రీగురజాడ అప్పారావుగారు పాడిన తెనుగు పాటలో "వందే మాతరం అనే బెంగాలీ పాటను ఔరవేసి భావన చెయ్యాలి భారతదేశంలో బ్రహ్మాండమైన నదులు ఉన్నాయి ప్రపంచంలోని పర్వతాల నన్నింటినీ మించిన మంచుకొండలున్నాయి చక్కని వృక్షాలున్నాయి ఎండలున్నాయి వానలున్నాయి నిజమే కాని, యీ భారతదేశంలో ఉండే మనుష్యులు ఎటువంటి వాళ్లు? ఆ ప్రశ్నకే మనం జవాబు చెప్పాలి. మనం గొప్పవాళ్ళమయితే మన దేశం కూడా గొప్పదే. ప్రతిమలో మహిమ ఉంటే, ఆ విగ్రహానికి ఉత్సవాలూ, ఊరేగింపులూ చేస్తారు. లోకులందరూ మొక్కుబళ్లు చెల్లిస్తారు. భారతమాతను దూరదేశాల వాళ్లుకూడా పూజిస్తారు మనలో సత్తా ఉంటే ఆసత్తా గంగానదిలాగున ప్రవహించాలి మనలో ఆత్మస్థైర్యంఉంటే అది హిమాలయపర్వతంలాగున అచంచలంగా ఉండాలి మనదేశం కోహినూరును మించిన ఆంధ్రరత్నములకూ

222 మందికి మా పోటీ నెం 22 లో బహుమతులు యివ్వబడినవి I వ బహుమతి · (1) ఎస్ తిప్పమ్మ, గడిగనూర్, బళ్లారి. (2) ఎస్ సుశీల, తిరుపతి, (3) బి శ్రీరాములు, తిరుపతి, చిత్తూరు. (4) పి వెంకటప్పయ్య, తెనాలి. మరియు 23 మంది II వ బహుమతి 3 గురు; III వ బహుమతి 180 మంది, IV వ బహుమతి 12 మంది. వివరాలు 10-9-54 "సన్‌బీమ్" లో చూడండి

గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం 628 పోటీ నెం 24

సీలువేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది వారి అధికారముతో అది ప్రకటించబడును ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు 12,500 రెండవబహుమతి, మొదటి రెండు లైనులు కరెక్టు రు 6,500 మూడవ బహుమతి, మొదటి ఒక లైన్ కరెక్టు రు 3,500 నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును

RAISING COMPETITIONS
KEY & NO 22 • 56 TO 71 = 254

66	57	69	62
60	71	59	64
63	68	56	67
65	58	70	61

We hereby certify that the above is the solution in original deposited with us by Raising Competitions No 22 on 9/8/54 in a sealed cover which was posted in our presence to day and that a copy of the above solution has been lodged with the Bank.


For The Premier Bank of India Ltd.
Agent Madras.

334

ఆఖరు తేది 28-9-54 ఫలితములు 12-10-54

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు 5/-; 14 ఎంట్రీలకు రు 10/-

సాల్వ్ చేయవలసిన విధానము :—ఈ చదరములో 76 నుండి 91 వరకు గల అంకెలు నిలువునా అయిమూలలా అడ్డముగా ఎటు కూడినా 334 వచ్చేట్లు వేయాలి ఒక అంకె ఒకమారే వాడాలి రూల్సు :—సాదా కాగితము మీద ఎన్ని ఎంట్రీలైనా నిర్ణయించిన సొమ్ముతో పంపినచో అంగీకరింపబడును ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తన పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లగాగాని, మనియార్డర్లగాగాని పంపవచ్చును మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను ప్రతి మనియార్డరు ఫారములోని కూపనులో సొమ్ము పంపువారు తన పేరు, అడ్రసు ఇంగ్లీషులో; వ్రాయవలెను "పనూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు చట్టబద్ధమైనది. 0-4-0 స్టాంపులు పంపిన పోస్టులో ఫలితముల లిస్టు పంపబడును. మా ప్రత్యేక రూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.




THE RAISING COMPETITIONS No. 24, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.

అఖిలభారత రత్నములకూ పుట్టినిల్లయితే, మనదేశం నిజంగా రత్నగర్భ అవుతుంది. మన ప్రజాహృదయ పద్మములు వికసించి కళకళలాడుతూ ఉంటే, మనదేశం బహు "పద్మవిభూషణ" విభూషితమైతే, మన దేశం లక్ష్మి నిలయమై పాడిపంటల మహాలక్ష్మి అవుతుంది ప్రజలకు కడుపునిండా తిండి లేనప్పుడు, కరవులతోనూ వరదలతోను గ్రామాలు మలమల మాడిపోతూఉంటే "సుజలాం సుఫలాం సస్యశ్యామలాం" అనే ఆలాపన అర్థంలేని ప్రలాపన - మతిలేని మాట - శ్రుతిలేనిపాట - అసలు జాతికి గీత సరిగ్గాఉన్నప్పుడే జాతీయగీతం పునీతంగా ఉంటుంది అది అమృతోపేతంగా ఉంటుంది

పైన ఆకాశంలో సూర్యుడు ప్రకాశించవచ్చు ప్రభువైనవాడు మనపైన "రవి తేజములలరగ – డాలుకత్తులు మెఱయగ" ప్రకాశిస్తూ ఉండవచ్చు క్రింద కాసారంలో పద్మములు ఉండవచ్చు కాని కాసారంలో సారం లేకపోతే, నీరు ఎండిపోతే, క్రింద ఉండే అరవిందములు అంతర్థానమవుతాయి కమలములు లేని కాసారం అవుతుంది పద్మాకరం అంటే కొలను - తామరలు వికసించే కొలను గనుక పద్మాకరం అనేపేరు ప్రసిద్ధమైంది నీరులేని కాసారం పద్మాకరం కాదు "జీవనం" అంటేనే నీరు అని అర్థం - జీవనంలేని కొలనులో పద్మాలు వికసించవు రవితేజం పైనుంచి క్రిందకు ఎంత విరజిమ్మినా వ్యర్థమే - అధికారం ఎంతచలాయించినా, దేశం కళకళలాడుతూ ఉండాలంటే ప్రజాహృదయాలు పద్మములవలె వికసించాలి ప్రజాజీవనం, పనిపాటుకు లోటులేకుండా, ఆకలిమంటకు చోటులేకుండా, ఆత్మవికాసానికి ఆటులేకుండా, జీవకళతో ఉత్సాహంగా సాగుతూ ఉండాలి అప్పుడు ప్రజలు అమందానంద కందళిత హృదయారవిందులవుతారు దేశం అటువంటి హృదయారవిందములతో నిండిన పద్మాకరం అవుతుంది ఆ కాసారంలో "జీవనం" పుష్కలంగా ఉండాలి పుష్కలంగా అందరికీ జీవనోపాధులను కల్పించేవి యంత్రాలు కావు చేతినిండా అందరికీ పని కల్పించేవి చేతి పనులు - దేశంలో కోట్లకొలది జనానికి జీవనోపాధి కల్పించి కోటలు కట్టవచ్చు. కొండలు పిండిగొట్టవచ్చు - వానరసైన్యంతో వారధి కట్టవచ్చుననే రామాయణం మళ్లీ పారాయణం చెయ్యవలెనని మహాత్ముడు మనవిచేశాడు ఆయన పరలోకగతుడైనాడు మనం పరాకు చిత్తగించాము

భారతదేశం పరాకు చిత్తగిస్తే, చైనా దేశం మనకు దారి చూపిస్తోంది "చైనాలో 12 లక్షలమంది ప్రజలు కలిసి పనిచేసి 100 మైళ్ళ కాలువను 89 రోజులలో త్రవ్వగలిగినారు అక్కడ సాధ్యమైన కార్యము ఇక్కడ ఇండియాలో కూడా సాధించగలుగుటకు సందేహంలేదు" అని భారత ప్రభుత్వ ప్రధాని పండిత జవహరిలాలు నెహ్రూగారు అన్నారు బీహారు రాష్ట్రంలో యీ శ్రావణ భాద్రపద మాసములందు అతివృష్టివల్ల కోసీనది పొంగి ప్రవహించింది, వేలకొలది గ్రామాలు నిర్ధూమధామాలు అయినాయి అక్కడ 37 లక్షల ఎకరాల భూమి జలమయమైంది. ఈకోసీనది బ్రహ్మాండమైనజీవనది-కాని, "సుజలాం" అని కీర్తిస్తే సుఫలాం ఏమీలేదు — దీనికొక పెద్ద ఆనకట్ట కట్టాలి బ్రహ్మాండమైన కోసీ ప్రాజెక్టుకు పని ప్రారంభించాలి పెద్దపెద్ద యంత్రాలు తెప్పిస్తే పని సాగుతుంది కాని, కోసీ ప్రాజెక్టు నిర్మాణంలో చైనా వారి పద్ధతినే అనుసరించడం మంచిదనిన్నీ, భారీ యంత్రాల బదులు ప్రజాశక్తినే వినియోగించడం మంచిదనిన్నీ పండిత నెహ్రూగారు తమ అభిప్రాయను మొన్న పాట్నాలో ప్రసంగిస్తూ ప్రస్తావించారు వరదప్రాంతాలన్నీ తిరిగి తిరిగి చివరకొక ప్రబోధం కలిగి "హా! తెలిసెన్" అని ఆ మాట అన్నారు ప్రజాశక్తి అంటే ఏమిటో చైనా మనకు దారి చూపిందన్నారు ప్రజా జీవనం చూపించే సాధనం ప్రజాశక్తి ఒక్కటే అని పండిత నెహ్రూ కిప్పుడు ఖండితంగా బోధించింది చైనాదేశం "అది మనకు దారి చూపింది" '*It showed us the way*' అని యిక మీదట పెద్ద అక్షరాలతో ప్రకటన పత్రాలు ముద్రించి ముఖ్యమైనచోట్ల అంటించవచ్చు ఇప్పుడు "*He showed us the way*" అనే మాట రాజఘాటువద్ద కూడా చాటుమాటుగా అనలేని స్థితిలో ఉన్నామా?

దేశానికి జీవకళ రావాలంటే, ప్రజలందరికీ "జీవనం" ఉండాలి అందరికీ జీవనం ఉంటే దేశం పావనం అవుతుంది. జనులు సజ్జను లవుతారు. సజ్జనులు పరహితాచరణమతు లవుతారు జనులు సజ్జనులు కావాలంటే ప్రజలకు పనిపాటులను తగ్గించే యంత్రాలకు, యింజనులకు జనులను బలియివ్వకూడదు. తక్కువ జనంతో ఎక్కువ పని చేసేవి యంత్రాలు. మనుష్యులకు పని తగ్గించి పనిలేకుండా చేసేవి యంత్రాగారములు ఇంజనులు వస్తే జనులు పనిలేని సోమరిపోతు లవుతారు. సుకుమారులవుతారు భోగవిలాసులవుతారు. ఇంజనులవల్ల జనులు సజ్జనులు కారు ప్రజలు పరహితాచరణమతులు కారు. తమంతట తామే స్వయంకృషివల్ల వృద్ధిలోకి వచ్చినవాళ్లే సజ్జనులు. వారి ఆదర్శమే అన్యులకు ఉపదేశం. అదే చైనా దేశ సందేశం అది భూతలస్వర్గమార్గం చూపిస్తోంది త్రివిష్టపం అంటే స్వర్గం. ఆ త్రివిష్టప శబ్దమే "టిబెట్టు" శబ్దంగా మారిందని శబ్దవేత్తల అభిప్రాయం ఆ టిబెట్టుకు ఇంకా ఉత్తరంగా ఎగువగా పైమెట్టుగా ఉంది నేటి చైనారాజ్యం. ఢిల్లీ భోగాలూ దేవేంద్ర భోగాలూ దాటి త్రివిష్టపం దాటి పెక్కుయోజనములు పోగల్గినవారికే చైనాలోని అసలైన కర్మపరతంత్రులు కన్పిస్తారు చైనాలోని సుజన భజన మనకు సుసాధ్యమవుతుంది ప్రజలకేది కావలెనో ప్రజలు కోరకుండానే లభిస్తున్నాయి అక్కడ కాని మనకు అడిగినదే అలభ్యమవుతోంది ఇక్కడ నందికొండ ప్రాజెక్టుమంచిదని ప్రజలు వాదిస్తే, ఆ ప్రాజెక్టును ప్రారంభించనావద్దా? అని మీనమేషాలు లెక్క పెట్టుతూఉండే ప్రభుత్వంలో ఉన్నదిజడత్వం "చెయ్యనా?" "మాననా?" అనే ప్రభుత్వాధికారం ప్రబలాంధకారం. "చెయ్యనా?" "మాననా?" అనే వాళ్లు "చెయినా" మార్గం అనుసరించలేరు "వందేమాతరం!" - అంతకన్నా మనం ఏమీ చెయ్యలేము "తల్లీ! ఆంధ్రమాతా! నీకొక నమస్కారం!" అని కరములు మోడ్చి కర్నూలువైపుకు తిరగాలి ★



డిస్ట్రిబ్యూటర్లు
మెస్సర్సు వి. సి. రామలింగం & సన్సు
2/422, టంకసాలవీధి, మద్రాసు

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితము: సలహాకు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)
"శాస్త్రాశ్రమము"
గోపాలపురం తూర్పుగోదావరి.

రాజీ

కొమ్మూరి వేణుగోపాలరావు

రైల్లోంచి దిగి రిక్షాలో సామాన్లతో కూడా శరీరాన్ని చేరవేసిన తర్వాత ఒకసారి బరువుగా ఊపిరి పీల్చుకుని, అక్కగారు రాసిన ఉత్తరాన్ని ఒకసారి పునశ్చరణచేసుకున్నాడు గంగాధరం.

తమ్ముడూ !

నువ్వోసారి అర్జంటుగా బయల్దేరి రావాలి. ఇక్కడ నీ మేనల్లుళ్ళిద్దరికీ బొత్తిగా పడకుండావుంది. ఇంటిని రెండు భాగాలు చేసేశారు. ఇద్దరికీ మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటూవుంది. ఈ వృద్ధాప్యంలో నాకు కొడుకులిద్దరి దెబ్బలాటలూ చూడవల్సివచ్చినందుకు కుమిలిపోతున్నాను. నీమాటంటే వాళ్ళకు గౌరవముంది. ఎలాగో నువ్వొచ్చి రాజీ కుదిర్చిపెట్టాలి. నీ అక్క, 'రాజమ్మ'.

రిక్షా గతుకులోపడ్డ కుదుపుకి ఒకసారి అటూయిటూ కదలాల్సివచ్చిన గంగాధరం మెల్లిగా నవ్వుకున్నాడు. పిచ్చిరుంకలు. అన్నదమ్ముల మధ్య ఎందుకో యీపోట్లాటలు.

మరుక్షణంలోనే మీసాలచాటున మిణుకుమన్న అతని నవ్వు అంతరించిపోయింది. ముఖలక్షణాలన్నీ చటుక్కున విచారసూచకంగా మారిపోయాయి.

"అయినా వీళ్ళకిదేం బుద్ధి? ఒక్కొక్కళ్ళకీ పాతికేళ్ళొచ్చి!"

అక్కయ్య తనమీద యీభారం మోపింది. ఆవిడంటే తనకు గౌరవం, అభిమానం, ప్రేమ. చిన్నప్పట్నుంచీ అదే అలవాటు. కంటతడిపెడితే చూసి సంతోషించలేదు. అటువంటిది ఆవిడ యీ పెద్ద వయస్సులో కొడుకుల తగాదాలవల్ల దుఃఖపడుతున్నదంటే...!

అసలెందుకు వచ్చివుంటుందీ దుమ్ములాట? తన దృష్టిలో యిద్దరూ మంచివాళ్ళే. చంద్రంకన్నా రెండేళ్ళు పెద్దవాడయిన దుర్వినియోగంచేసుకోటానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు. అలానే చంద్రంకూడా తన చిన్నతనపు దుడుసుతనాన్ని ప్రదర్శించలేదు నాలుగేళ్ళక్రితం బావ చనిపోయినప్పట్నుంచీ యిద్దరూ సఖ్యతగానే మెలుగుకుంటూ వస్తున్నారు ఇంతలో ఎలా పుట్టిందో యీబుద్ధి ?

బహుశా దీనికి కారణం ఆడవాళ్ళే అయివుంటారు. సందేహంలేదు. మొదట్లో వాడిపెళ్ళాం వీడిపెళ్ళాం కొట్లాడుకుని వుంటారు. అదే పెద్దదై వీళ్ళవరకూ పాకివుంటుంది. ఇంకేం ?

అంతా తెలిసిపోయినట్లు అనిపించింది గంగాధరానికి.

తను యీతగువు తీర్చాలి !

బరువుగా ఊపిరి పీల్చుకున్నాడు. కష్టమే! అయినా తప్పనిసరి!

తన శక్తిమీద తనకు నమ్మకంవుంది. తనమాటంటే వాళ్ళకు ఎంత గౌరవంవుందో తనకు తెలుసు. తను అక్కడికి చేరగానే ఎంత ఆదరిస్తారో తెలుసు. ఎట్లా యీ విషయాన్ని పరిష్కరించటం? తనంటే గౌరవం వున్నంతమాత్రంచేత ఒకళ్ళంటే ఒకళ్ళు మండిపడుతూన్న యిద్దరూ దగ్గరకు చేరుకుంటారా? అపనమ్మకం పుట్టింది. కష్టమే.

గంగాధరం యింకా ఆలోచించుకుంటూవున్నాడు. రిక్షా పోయిపోయి ఒక పెద్ద పెంకుటింటిముందు ఆగింది.

అతను ఆలోచనల్లోంచి రిక్షా దిగి, వాడికి డబ్బులిచ్చి పంపేశాడు. చేతిలో సంచీతో సహా గేటుదాటి లోపలకు

అటు ఒకభాగం; యిటు ఒక భాగం. మధ్య ఒక తడికకట్టవుంది. సందిగ్ధంగా నిలబడిపోయాడు. ముందు ఏ భాగంలోకి పోవాలి?

కొంతసేపటిదాకా ఎవరూ కనబడలేదు. తర్వాత అతను చొరవచేసి రెండడుగులు వేసేలోపలే "తమ్ముడూ" అంటూ కుడివైపు యింట్లోంచి దూసుకు వచ్చింది రాజమ్మ.

అక్కగారి ముఖంవంక పరిశీలించి చూశాడు గంగాధరం. పీక్కుపోయివున్న ఆ ముఖమూ, గుంటలుపడ్డ ఆ కళ్ళూ, తైలసంస్కారంలేని నెరిసిపోయిన ఆజుట్టూ... అతనికళ్ళు చెమ్మగిల్లాయి; మూర్తీభవించిన శోకదేవతలా వుంది.

"అక్కయ్యా." అన్నాడు చిన్నపిల్లాడిలాగా.

"వస్తూనే చూశావుగా పరిస్థితి ఎట్లావుందో? లోపలికి రా చెబుతాను" కళ్ళు తుడుచుకుని "రా" అంది మళ్ళీ. అతను మెల్లగా ఆమెను అనుసరించాడు. గుమ్మందాటుతూ "యిది ఎవరి భాగం?" అని ప్రశ్నించాడు.

"ఇందులో శంకరం వుంటున్నాడు. కూర్చో" కుర్చీచూపించింది. గంగాధరం చేతిలో సంచీ గోడకు ఆనించి కుర్చీలో చేరగిలబడ్డాడు.

"మంచినీళ్ళు తీసుకురానా?"

"ఊఁ"

రాజమ్మ లోపలకు వెళ్ళింది. ఇంటిలోని ఆ సగభాగాన్నీ నలువైపులా చూశాడు గంగాధరం.

రెండు నిమిషాలు గడిచేటప్పటికల్లా మంచినీళ్ళ గ్లాసుతో రాజమ్మ వచ్చింది.

"శంకరం లేడా?" గ్లాసు క్రింద పెడుతూ అడిగాడు.

"ఆఫీసునుంచి యింకా రాలేదు."

"కోడలు?"

"అదేమిటి? ఎందుకూ?" ఆశ్చర్యంతో ముందుకు వంగాడు

రాజమ్మ తలుపు కానుకుని నిల్చుని తాపీగా అన్నది "చిన్నదీ, యిదీ జుట్టూ జుట్టూ పట్టుకున్నారు కోపం తీరక పుట్టింటికి వెళ్ళిపోయింది"

గంగాధరం మనస్సులో హాయి కలిగించే తరంగాలు చెలరేగాయి అయితే తను అనుకున్నది నిజమే నన్నమాట!

"శంకరం వూరుకున్నాడా?"

"ఎందుకూరుకుంటాడు? చంద్రంతో దెబ్బలాడి విడిపోయాడు రేపో ఎల్లుండో పోయి దాన్నికూడా తెచ్చుకుందా మనుకుంటున్నాడు తిరిగి"

గంగాధరం ఒకసారి నిట్టూర్చి "అయితే ఆపెవాళ్ళిద్దరికీ తగాదా ఎందుకు వచ్చినట్లు?

రాజమ్మ ఏదో చెప్పబోయి ఆగిపోయింది బహుశా దుఃఖం అనేది ఆమె గొంతులో అడ్డుపడివుంటుంది కాని ఎలాగో ఆ దుఃఖం మింగివేసి చెప్పింది

"ఏముంటుందీ? నేనామధ్య జ్వరంవచ్చి మూడురోజులు మంచం ఎక్కేసరికీ అన్నం వండే విషయంలో వచ్చింది తగాదా సరిగ్గా వండటం యిద్దరికీ చేతకాదు ఆమెవంటలో ఉప్పు తక్కువయిందని యీవిడగారూ, యీవిడగారి వంటలో కారం తక్కువయిందని ఆమే, యిద్దరూ సాధింపులు మొదలు పెట్టుకున్నారు ఒకరోజు మాటా మాటా పెరిగి చేతుల్లోకి దిగింది. అంతే అక్కడ్నుంచీ ఆ దంపతులకీ యీదంపతులకీ మధ్య వైరుధ్యాలూ, వైషమ్యాలూ పెరిగిపోయాయి" రాజమ్మ గుక్క తిప్పుకుంది

"అంతే?" గంగాధరం ఆశ్చర్యంగా అన్నాడు


"దెబ్బలాటలకు ఎంత కావాలి? అలా పెరిగిపోయి చివరికి ఆస్తిపంపకమునే వరకూ వచ్చింది ఇంటిని మధ్యకు విడగొట్టేశారు. సామాన్లు పంచేసుకున్నారు నేవద్దని మొత్తుకున్నాను నామాట వినేవాళ్ళెవరు? చివరికి మూస్తూ ..కడుపు తరుక్కుపోతూ అలానే వూరుకోవాల్సివచ్చింది." రాజమ్మ వలవలా ఏడ్చేసింది

గంగాధరానికి కష్టం వేసింది కొంచం సేపు వూరుకుని తరువాత "అయితే నువ్వు ఎవరి యింట్లో వుంటున్నావు?" అని అడిగాడు

ఆమె అతికష్టంమీద ఏడుపు ఆపుకుంటూ "నేనెక్కడ వుంటె నేం? కాళ్ళు ముడుచుకొని పడుకునేందుకు రెండు గజాల చోటుచాలు పెద్ద కోడలు తెరు గదా అని

అబద్ధమాడని అద్దం!

ఫొటో : డి. రామలింగేశ్వరరావు.



★ రాజీ ★

పీడిదగ్గరేవుండి వండి పెడుతున్నాను" అంది.

గంగాధరం ఆలోచనలో నిమగ్నుడై పోయాడు. నిజంగా అక్కగారున్న స్థితిలో వున్న మనిషి, మనశ్శాంతి నశించి...అలా బ్రతికటం కష్టమే.

అతను ఎక్కువసేపు ఆలోచించక పూర్వమే బయట చెప్పులచప్పుడు వినిపించింది. రాజమ్మ ఉలిక్కిపడి "వాడు వస్తున్నాడు. నేచెప్పానని చెప్పకుసుమా." అని త్వరత్వరగా లోపలకు వెళ్ళిపోయింది. గంగాధరం వెనక్కి వాలుకుని దీర్ఘవిశ్వాసం విడిచాడు.

శంకరం చెప్పులు ముందు గదిలోవిడిచి, లోపలకువస్తూ అతన్ని చూసి "అరె ఏమిటి మామయ్యా ఎప్పుడూ రావటం?"అని అడిగాడు తను కూడా ఎదురుగుండా కూర్చుంటూ.

"ఇప్పుడేరా. అంతావచ్చి పదినిమిషాలు కాలేదు."

"ఏమిటి విశేషాలు? ఏమన్నా పనిమీదనా?"

"ఊ. లేకపోతే ... సరదాగా తిరగటానికి యీ వయస్సులో..." అంటూ నావ్వేశాడు గంగాధరం.

"అంతేలే. మాయింటికి యధాలాపంగా చూసిపోయేందుకు నువ్వెందుకు వస్తావు?"

"ఏమన్నా చూసేటట్లుంటేనా మీ యిల్లు?" అనేశాడు చప్పున గంగాధరం.

శంకరం అతనివంక ఒకసారి దీర్ఘంగా చూసి "తర్వాత మాట్లాడుకుందాం. భోజనానికిలే." అనేసి వడ్డించమని తల్లిలో చెప్పటానికి లోపలకు పోయాడు.

భోజనాలుచేస్తున్నంతసేపూ గంగాధరం ఆప్రసక్తి ఏం తీసుకురాలేదు. 'భోజనాలు చేశాక మాట్లాడుకోవచ్చులే. తొందరేముంది?' అనుకున్నాడు. శంకరం అంతకన్నా ఆవిషయం ఎత్తలేదు.

భోజనాలుచేశాక తడికకు యిటువైపు కుర్చీలువేసుకుని వక్కపొడి నములుతూ కూర్చున్నారు యిద్దరూ.

ఉన్నట్టుండి గంగాధరమే కదిపాడు "ఏమిట్రా శంకరం యిదంతా?"

శంకరం కూడా త్రుళ్ళిపడి "ఏమిటి మామయ్యా?" అన్నాడు.

"ఏమీ తెలియనట్లు నంగనాచిలా అడుగుతావేం? ఇదంతా మాకాకకూడా నేకా మాత్రం వూహించుకోలేననుకున్నావా?"

శంకరం తలవంచుకున్నాడు. "అయితే నీకంతా తెలిసినట్లుంది. దాన్ని గురించి యింకొతర్కవితర్కాలు చేసి ఏంలాభం?" అన్నాడు.

గంగాధరం ఆమాట వినిపించుకోకుండా "పెద్దవాడ్ని. మీకంటే చాలా అనుభవజ్ఞుడ్ని. మీ రిలా అయిపోతుంటే చూస్తూ ఎలా వూరుకుంటాను?" అన్నాడు మామూలుగా.

అతని ఆంతర్యం గ్రహించటానికి శంకరం ఎక్కువకాలం తీసుకోలేదు. తర్వాత ఎటువైపూ చూడకుండానే "ఎవరెన్ని చెప్పినా రాజీ కుదరటంమాత్రం అసంభవం మామయ్యా" అనేశాడు.

గంగాధరం నోరు తెరిచి ఏదో చెప్పబోయాడు. అంతలోకే గేటుదాటివస్తూ, తన భాగంవైపు వెళ్ళిపోతున్న చంద్రం యితన్ని చూసి ఆగిపోయాడు.

"చంద్రం!" అని పిలిచాడు గంగాధరం.

చంద్రం ఏదో మాట్లాడబోయి, తమాయించుకుని, మళ్ళీ "ఎప్పుడొచ్చావు మామయ్యా? మాట్లాడటం అయిపోయాక మాయింటికిరా" అని వెళ్ళిపోయాడు ఒక నిమిషంవరకూ గంగాధరం స్తబ్ధుడై కూర్చుండి పోయాడు.

తరువాత ఉపక్రమించాడు.

"చూడు శంకరం. మీ అమ్మ ఎంత వృద్ధాప్యంలోవుందో తెలుసుగదా. ఆమె యీస్థితిలో మీయిద్దరి వైరాలూ చూసి ఎంత కుమిలిపోతుందో ఆలోచించుకున్నావా? పెద్దవాడ్ని చెబుతున్నాను. మీయువకుల ఆవేశాలు నాకు తెలుసు. మీలో ప్రవహిస్తున్న ఉడుకురక్తంవిచక్షణాజ్ఞానాన్ని నశింపజేస్తుంది. అర్థంలేని బింకాలకిపోయి అన్నదమ్ములే యిలా కొట్లాడుకుంటే, అది చాలా తలవొంపులయిన పనికూడా"

గుక్కతిప్పుకుని శంకరంవంక చూశాడు. అతనిముఖంలో ఏభావం ద్యోతకంకావటంలేదు. కనీసం యీ పెద్దవాడిమాటలు విందామన్న ఆసక్తికూడా అతనిలోవున్నట్లు కనిపించలేదు.

"ఏమంటావు?"

శంకరం తలయెత్తాడు. ఇప్పుడతని ముఖంలో బాధవంటిది స్ఫుటంగా కాకపోయినా, అస్పష్టంగా గోచరిస్తున్నది.

"నువ్వు నన్ను క్షమించాలి మామయ్యా. నువ్వంటే నాకు చాలా గౌరవం వుంది. కాని అనవసరంగా యీ విషయంలో జోక్యంకలిగించుకుంటున్నందుకు బాధగా వుంది నీకు మొదటనే చెప్పాను నేను నిశ్చయించుకున్నదేమిటో చాలా దృఢంగా నిశ్చయించుకున్నాను నా నిశ్చయాన్ని మార్చటంకూడా ఎవరి తరమూ కాదని"

గంగాధరం హతాశుడైపోయాడు శంకరం యీలా అనటం అతనికి చిన్నతనం అనిపించలేదుగాని, తనమాట ఎందుకూ కొరగాకుండాపోతుందే అని బాధపడ్డాడు.

ఈవిషయంలో శంకరాన్ని యింకా వత్తిడిచేయటం సవ్యమైనపనిగా కనిపించలేదు అతనికి. అతనికాసంగతి మాట్లాడటంకూడా అంతగా ఇష్టంలేకపోయింది. కొంతసేపుమౌనంగా, మౌనంగాగడిచాక "అయితే అమ్మాయి ఎప్పుడొస్తుంది పుట్టింటినుంచి?" అంటూ ధోరణి మార్చేశాడు.

తర్వాత చాలాసేపటిదాకా సంభాషణ సాగిపోయింది. సంభాషణ అంతా ఏవేవో విషయాలమీద జరిగింది. ఒకగంట గడిచాక "నాకు టైమయింది మామయ్యా. ఆరింటికి వస్తాను మళ్ళీ, ఉం[illegible]గా" అంటూ శంకరం బయటికి వెళ్ళిపోయాడు.

గంగాధరాన్ని పూర్తిగా ఆలోచనలు ఆవరించాయి.

ఈసమస్య పరిష్కారంచేయటం ఎలాగో అతనికి అంతుపట్టలేదు. శంకరం మాటల్లోని నిశ్చలత, దృఢత్వం, ఆత్మవిశ్వాసం తన నెందుకూ పనికిరానివాడ్నిగా చేసింది. నీతిబోధలుచేసి అతన్ని మార్చేందుకు వీలులేదని తేలిపోయింది. అయితే యిప్పుడు చేయవలసింది?

అతనికేం తోచలేదు. రాజీ కుదర్చాలంటే యిద్దర్నీ సమాధానపరచాలి. ఆ చంద్రాన్ని సముదాయించినంత మాత్రంచేత ప్రయోజనం ఏముంది? అయినా వాడు మట్టుకు తనమాట వింటాడని నమ్మకం? వీడిలో ప్రవహించే రక్తమే వాడిలోనూ ప్రవహిస్తున్నది. వీడికన్నా వాడేమయినా తక్కువ తిన్నాడా?

అంతే. వాడిదగ్గరకు పోయి యీప్రస్తావన తీసుకురావటం చాలా అసమంజసంగా కనిపిస్తోంది. ఇప్పుడు శంకరంచేత అని

అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, బుతుబద్ధము, బుతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్ల లాగుట, మనస్తిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టిరియా మొ॥ హరించును.

సీసా రు. 8/- వి. పి. రు. 1/-

ఇండియన్ మెడికల్ హాల్

లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2.

పించుకున్నట్లే వాడి చేతకూడా అనిపించను కోవల్సి వస్తుంది

కర్తవ్యం?

సమాధానం చెప్పుకున్నాడు. స్వయం వచ్చినదారినే వెళ్ళిపోవటం ఉత్తమం. అంతే! అంతే!!

"తమ్ముడూ!"

లోపలినుంచి హీనస్వరం వినిపించింది ఆల్లోచన్ను త్రెంచుకుని, లేచి లోపలకు వెళ్ళాడు ఆమె యిందాకటిమాదిరిగానే తలుపుకానుకుని నిలబడివుంది.

గంగాధరం ఏదో చెప్పబోయాడు.

"నేనంతా విన్నాను తమ్ముడూ"

అంత పెద్దవాడైవుండికూడా, ఆమె... తన అక్కయ్య యిలా మాట్లాడుతుంటే తనో చిన్నపిల్లాడిలా అయిపోతున్నట్లు అనిపించింది

ఆవిడ యింకా అంటున్నది, "నువ్వు మాట్లాడు యింటిలో ఏం చేస్తావు? వాళ్ళంతే. వాళ్ళమనసులు మారవు ఇహ నా అదృష్టం యింతే ననుకుంటాను" కంఠస్వరం రానురానూ సన్నగిల్లి గద్గదంగా మారింది కన్నీళ్ళను కష్టంమీద ఆపుకుంది

గంగాధరం ఆమెవంక విహ్వలదృష్టితో చూస్తున్నాడు అతనిగుండెల్లో ఏదో కలికినట్లయింది. తను ఎందుకొచ్చాడిక్కడికి? ఆవిడ. తనను ఎందుకు పిల్చింది యిక్కడికి? కాని కాని... అతనేంచేయగలిగాడు?


కొలవకొత్తూ సహజంగా అతనిలో అణగారిపోతున్న పౌరుషం, పట్టుదలా యీ ఆత్మసంఘర్షణతో తిరిగి బయటికి పెల్లుబికసాగాయి తను. అంతటివాడు...అనేక చిక్కు వ్యవహారాలను అవలీలగా పరిష్కరించివేసే సామర్థ్యం తనకుంది...! అంతటివాడు!! ఈ చిన్న సమస్యను పరిష్కారం చేయలేక నిస్పృహతో, నిరాశతో వచ్చిన దారిన వెళ్ళిపోవటమా?

"ఏం చారిస్తున్నావా తమ్ముడూ? ఎందుకూ? ఎవరి కర్మకెవరేంచేస్తారు?... ఆ విషయం మరిచిపో"

తలయెత్తి ఆమెవంక చూశాడు. దిగులుతో బాధతో కళాకాంతులు కోలుపోయిన ఆకళ్ళు...!

"నన్ను కొంత ఆలోచించుకోనీవమ్మా"

VB. 231



సారిడన్

ఇప్పుడు ఆరోగ్యరక్షకమైన అభ్రకపు కాగిత ప్యాకింగులో దొరకుతోంది—
కొనుటకు, తీసుకువెళ్లుటకు ఎంతో వీలైనది

ప్రతి 2 అణాల బిళ్ల
ఒక పూర్తి మోతాదు—అనేక
సమయాల్లో నొప్పిని
ఉపశమనము చేయుటకు చాలు.



2 అణాలు

దీనిలో ఆస్పిరిన్ (ఎసిటిల్-సలిసిలిక్ ఆసిడ్) లేదు. మత్తుమందులూ లేవు..

సారిడన్ సత్వరముగ నొప్పిని పోగొట్టును. సౌమ్యముగ ఉత్తేజపరచును. బిగించబడిన నరములకు ఉపశమనము చేకూర్చి మీరు విశ్రమించుటలో సహాకరించును. మీకు నిజంగా నవోత్సాహమిచ్చును. స్త్రీలకు బహిష్టు రోజులలో అది వరప్రసాదము.

సారిడన్ పుచ్చుకొన్న తరువాత ఏ విధమైన అలసట, విరుత్సాహము కలుగదు. అది మీ కడుపుకు అస్వస్థత కలుగనీయదు. లేక మీకు చెమట పట్టనీయదు. రెండు అణాలకే క్రొత్త అభ్రకపు కాగిత ప్యాకింగులోనున్న ఒక మోతాదు కొనండి.

సారిడన్ నొప్పిని పోగొట్టి మీకు నవోత్సాహము నిచ్చును

10 బిళ్లలుగల సుపరిచితమైన చిన్న ట్యూబులలోకూడ, తగ్గించిన ధరకు దొరకును.

★ రాజీ ★

అంటూ లేచాడు చప్పున. సావిట్లోకి వచ్చి యీజీఛైర్‌లో కూర్చున్నాడు.

ఎలా? ఏవిధంగా?

అతని మనసు ఊహించలేనంత వేగంగా పరిపరివిధాలపరిగెడుతున్నది సమస్యలు పరిష్కరించేందుకు సవ్యమార్గాన్నే తొక్కాలని ఎక్కడవుంది? సవ్యానికి ఎంత విలువ వుందో అపసవ్యానికీ అంతే వుంది. ఒక్కొక్కప్పుడు మంచితనం సాధించలేని పన్లు చెడ్డతనమే సాధింపజేస్తుంది.

అతని మనసులో చెలరేగుతున్న భావాలు ముఖంలో ఎప్పటికప్పుడు స్పష్టంగా వ్యక్తం అవుతున్నాయి. ఆ భావాల తాలూకు స్వరూపాల ఛాయలుకూడా అతని ముఖంలో క్షణక్షణం మారిపోతున్నాయి కొంతసేపు గడిచాక వున్నట్లుండి...చివరికి - అతనికళ్ళలో కాంతీ, పెదవులమీద హాసం గోచరించాయి తెరలు తెరలుగా మారిపోతున్న అతని భావపరంపర ఒకచోట చిరస్థాయిగా నిలచిపోయింది ఒకసారి హాయిగా వూపిరి పీల్చుకున్నాడు. అతనికి భుక్తాయాసం యిప్పుడు గుర్తుకు వచ్చింది., యింతసేపు గడిచాక తరువాత నెమ్మదిగా వెనక్కివాలి నిశ్చింతగా కళ్ళుమూసుకున్నాడు.

* * *

ఆసాయంత్రం చంద్రం అంటున్నాడు భార్యతో "మామయ్య ఎందుకొచ్చినట్లు?"

"నాకుమట్టుకు ఏం తెలుసు?"

"నిన్ననే నడగటంలేదు. ఊరికినే మనసులోవున్నది బయటకు అనేశాను. సాధారణంగా ఆయన పనిలేకుండా రాడే అని?" చంద్రం ఆలోచిస్తూ సందిగ్ధంగా అన్నాడు.

ఒక క్షణంసేపు ఆలోచించాక ఆమె తెలివిగానే జవాబిచ్చింది "ఒకటయి వుంటుంది. మీ అమ్మగారేమయినా రమ్మని రాశారేమో?"

"ఎందుకు రాసివుంటుందంటావు?"

"బాగానే వుంది. ఆమాత్రం ఆలోచించటం చాతకాకపోయె మనిషికి మీఅన్నదమ్ముల తగువు తీర్చటానికేమో" పుల్లవిరుపుగా అంది ఆమె

"అయితే కావచ్చు" అనుకున్నాడు చంద్రం.

గుమ్మందగ్గర అడుగులచప్పుడు వినిపించింది. చంద్రం చప్పున తలయెత్తి "ఓ! రా మామయ్యా" అని కుర్చీ చూపించాడు. గంగాధరం స్వల్పంగా నవ్వుతూవచ్చి కూర్చున్నాడు. ఆమె! చంద్రం భార్య కొంచం ప్రక్కకు తొలిగి నిల్చుంది.

'ఇందాకనగా వస్తే యిప్పుడు రావటానికి తీరికయిందా మాయింటికి?" చంద్రం అడిగాడు నిర్వికారంగా

"అదికాదు లేరా..." అనేసి "కులాసాగా వున్నావమ్మా" అనడిగాడు చంద్రం భార్యవంక తిరిగి.

ఆమె క్లుప్తంగా 'ఊఁ' అంది.

"అయితే ఏమున్నా పని మీదనా?" చంద్రం అడిగాడు

"ఊఁ అంతే లేకపోతే సరదాగా రావటానికి నాకెక్కడ తీరుతుంది?" ఆపనేమిటో చంద్రం అడగలేదు; అడిగినా గంగాధరం చెప్పలేకపోడు.

తను అక్కడ వుండటం అనుచితం కాదు అని అనుకోకపోయినా, అనవసరం అనుకుని చంద్రం భార్య లోపలకు వెళ్ళిపోయింది

గంగాధరం సుఖంగా కూర్చుంటూ "పనిమీదనే అనుకో ఈ ఊరికి రావటం పొరపాటయింది అసహ్యమైన విషయాలు చాలా వినాల్సివచ్చింది" అన్నాడు.

"ఎవర్ని గురించి మామయ్యా?" అన్నాడు చంద్రం కుతూహలంగా

"ఎవర్ని గురించో వింటే నీతో చెప్పటమెందుకు?"

"అయితే నాగురించే అన్నమాట."

గంగాధరం తలవూపాడు.

"ఎవరు చెప్పారు?"

"ఎవరో అయితే నేను బాధపడటం, నీతో యీ విషయం ప్రస్తావించటం ఎందుకు సంభవించేది?"

"ఇంకేం? అన్నయ్యే చెప్పివుంటాడు."

గంగాధరం తలవూపాడు.

చంద్రానికి అరికాలిమంట నెత్తికెక్కింది. "ఏమిటి? ఏంచెప్పాడు?" అన్నాడు బొంగురుగొంతుతో.

"చేయవలిసిందేదో చేయనేచేశావుగా మళ్ళీ నానోట వినటానికి అంత కుతూహలపడతావెందుకు?"

"ఏమయినా కానీ. నువ్వు చెప్పాల్సిందే మామయ్యా"

వెంటనే చెప్పటానికి సాహసించలేకపోయాడు గంగాధరం. తరువాత...గొంతు సర్దుకుని ... "అదికాదురా. మీ నాన్న పోతూపోతూ మీయిద్దర్నీ విడిపోకుండా, కలసి మెలసి వుండమని ప్రాధేయపడి పోయాడుగదా నువ్వు అదంతా మరిచిపోయి అప్పుడే నీభాగంకోసం ప్రాకులాడుతున్నావటగా."

"అన్నయ్య చెప్పాడా?"

"ఇంకా వినవోయి 'వద్దురా యిది మంచిపనికాదు. నాన్న ఆత్మకు కష్టం కలుగుతుంది' అని అన్నయ్య చెప్పాడుట. నువ్వువింటేనా? ససేమిరా అని మొండికేసేవుట. నిజమేనా?"

"ఏమిటి? వాడు తప్పంతా నామీదే రుద్దిచెప్పాడన్నమాట. అంతేనా? ఇంకా ఏమయినా..?" అంటూ చంద్రం కోపంతో ఆగిపోయాడు

"చెప్పేందుకు చాలా చెప్పాడు. అయినా అవన్నీ నా నోటివెంట రావు"

"అయితే వాడు చెప్పింది నమ్మావా మామయ్యా?"

గంగాధరం మెల్లగా నవ్వాడు "ఉన్న విషయంచెబుతున్నాను విను వాడు నీమీద యింత కాదుగదా, యింకా ఎంత కల్పించి చెప్పినా నమ్మను వాడి మాటలన్నీ అబద్ధాలని నాకెప్పుడో తెలుసు. అయినా నిన్ను పరీక్షచేయటానికి అలా అనాల్సివచ్చింది"

"అయితే నేనిప్పుడేం చేయాలంటావు?"

"అది నేనేం చెప్పను? నీయిష్టం మెదలకుండా వూరుకున్నా వూరుకోవచ్చు. 'ఏమిట్రా మామయ్యతో యిలా అన్నావుట?' అని అడిగినా అడగవచ్చు సరే నాకు రైలుటైము అయిపోయింది వెళ్ళిపోతాను." అంటూ గంగాధరం లేచాడు, సంచీతో సహా.

"అదేమిటి మామయ్యా? అప్పుడే?"

"పోవాలి. అక్కడ చాలా అర్జంటు పన్లున్నాయి"

చంద్రం ఎంతచెప్పినా అతను వినిపించుకోలేదు "వస్తానమ్మాయి" అని బయటనుంచే కేకేసి గేటుదాటి - స్టేషన్‌కి - శంకరం ఆఫీసువైపుగా వెళ్ళిపోయాడు.

ఆయన చెప్పినవన్నీ చంద్రం భార్యతో పూసగుచ్చినట్లు చెప్పాక "ఏంచేయమంటావు?" అనిసలహా అడిగాడు

"ఇంకా ఏంచెయ్యనా అని ఆలోచిస్తున్నారా? యింటికిరాగానే 'ఏమిటిలా అన్నావుట?' అని మొహాన అడిగేయండి."

నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహము,నిర్వీర్యత,నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. ఎ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

"అంతేలే" అన్నాడతను.

ఒక అరగంట గడిచాక శంకరం గేటు దాటి లోపలకి వస్తున్నాడు అతను మెట్లు ఎక్కేటంతలో చంద్రం దూసుకువచ్చి "ఆగు అన్నయ్యా" అన్నాడు.

శంకరం చురచుర చూసి "నన్ను ఆగమనేందుకు నువ్వెవరివి?" అన్నాడు

"నేనెవర్నో నీకు తెలుసు. అదలావుంచి నిన్నో విషయం అడిగాలి నేను"

"నేనూ అడిగాలి"

ఆసమాధానాలు వింటుంటే చంద్రానికి అరికాలిమంట నెత్తికెక్కింది "నువ్వ అడిగేది తర్వాత అడుగుదువుగాని ముందు నా ప్రశ్నకి సమాధానం చెప్పు. మామయ్యతో ఏమిటి అన్నావుట?"

"నువ్వేమిటి అన్నావుట?"

"అదేగో తర్వాత చెబుతాకాని ముందు నువ్వు చెప్పు. నాగురించి లేనిపోనివి కల్పించి చెప్పావా లేదా?"

శంకరం కోపంతో మండిపడుతూ "ఏమీ తెలియనట్లు నంగనాచిలా మాట్లాడతావేం? ఆయన్తో అంతా చెప్పింది నువ్వేగా" అన్నాడు

"నేనా?" అని విస్తుపోయాడు చంద్రం.

"లేకపోతే నేననుకున్నావా?"

చంద్రం యీసారి వెంటనే మాట దులిపెయ్యకుండా ఆలోచనకు తావిచ్చాడు ఒకనిమిషం గడిచాక "ఏమని చెప్పాడు?" అని అడిగాడు.

"నేనే ఆస్తి విడదీద్దామని ప్రయత్నాలు చేశానట ఆవంకా యీవంకా పెట్టి ఎక్కువభాగం పంచుకోవాలని చూస్తున్నానుట నువ్వువద్దురా అనిప్రాధేయపడినా వినలేదుట ఇవన్నీ నువ్వేగా ఆయనకు చెప్పింది?" అన్నాడు శంకరం.

చంద్రం దిగ్భ్రాంతుడై "ఇదేమిటి? మామయ్య యిలా ఎందుకు చేశాడు?" అని అనగలిగాడు.

"ఏమిటి?"

"ఆ మాటలన్నీ నువ్వు చెప్పావని నాకు కూడా చెప్పాడు"

"అదేమిటి?"

"చెబుతాను. నీకిదంతా చెప్పిందెప్పుడు?"

"ఇంతకుముందే ఊరికి పోతూ పోతూ చెప్పాడు."

"అయితే నా దగ్గరనుంచి వస్తూ నీకు కూడా చెప్పిపోయాడన్నమాట."

"ఇలా ఎందుకు జరిగిందంటావు?" అన్నాడు శంకరం సాలోచనగా - సానునయంగా.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను."

"అదే నేనూ ఆలోచిస్తున్నాను."

అయిదునిమిషాలవరకూ ఎవరూ మాట్లాడలేదు. తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయారు. ఉన్నట్లుండి శంకరం ముఖంలోకి వింతకాంతి ప్రవేశించింది. అతనికళ్లు ఏదో రహస్యాన్ని పసిగట్టినట్లు ప్రకాశించాయి.

"తెలిసింది తెలిసింది,"

"ఏమిటి?" చంద్రం ఆత్రుతతో అడిగాడు

"మనంయిద్దరం చిన్నవాళ్ళం అమాయకులం ఏదో తగాదావచ్చి విడిపోయాం. మామయ్య మనయిద్దరి అశక్తతనూ గ్రహించాడు గ్రహించి యింకా దూరం చెయ్యాలని యీ నాటకం ఆడాడు."

చంద్రం కొంచం ఆలోచిస్తూ "ఇలా చేసినందువల్ల ఆయనకు ప్రయోజనమేమిటంటావు?" అని ప్రశ్నించాడు.

"అది తెలుసుకునేటంతటి తెలివితేటలుకూడా మనకు లేవు. వాళ్ళు పెద్దవాళ్లు మన విరోధాలమధ్య వాళ్ల అవసరాలు ఎన్నో సాధించుకుంటారు. అంతే" అన్నాడు శంకరం.

"అంతే అయివుంటుంది"

"దీనికి ఒకటేమందు"

"ఏమిటి?"

"మనం యిన్నాళ్లనుంచి ఎంత పొరపాటు చేశామో అర్థమయిందా?" అన్నాడు శంకరం గాద్గదికంగా.

"ఊఁ" అని మూలిగాడు చంద్రం.

"అంతే. ఇవాళ్టినుంచీ యీ తడికకు స్వస్తి"

"మామయ్య ఎంత మోసం చేయబోయాడు? ఈ తడిక నిప్పుడే పీకి వేద్దాం" అన్నాడు చంద్రం

లోపలనుంచి వస్తూ యీ చివరి రెండు మాటలూ విన్న రాజమ్మ అప్రయత్నంగా కళ్లు తుడుచుకుంది. ★

విచిత్ర వ్యక్తి

మూలం:

మార్క్ ట్వేన్

అనువాదం:

నండూరి రామమోహనరావు

వెల రూ. 1-8-0

పోస్టుఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు-1.

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని త్రిప్పిపంపగోరే వారు బుక్‌పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ, ఫొటోలతోనే చేర్చిపంపాలి

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాయితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిపంపాలి

ఫొటోలు కనీసం కార్డు సైజులో వుండాలి నెగటివ్‌లు స్వీకరించబడవు

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి రంగుల చిత్రాలు స్వీకరించబడవు.

ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం

నిరాకరించబడిన రచనలను త్రిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం ఫొటోలు, చిత్రాల విషయంలో యింకా ఎక్కువ వ్యవధి కావలసివుంటుంది

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

మాకు పంపిన రచనలను, ఫొటోలను, చిత్రాలను గురించి మా కార్యాలయం నుంచి ఎటువంటి సమాచారమూ అందనిదే, వాటి ప్రతులను యితర పత్రికలకు పంపవద్దని ప్రార్థన

రచయితలూ, చిత్రకారులూ, సహృదయంతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.

శాంతి, న్యాయం, హక్కు

ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క అభిమాన విషయ ముంటుంది రాజకీయాలు ఒకరికి సాహిత్యము యింకొకరికి, సినిమాలు మరొకరికి, ఆవకాయ ఇంకొకరికి, యిల్లా ఎవరి అభిరుచులకు తగ్గ అభిమాన విషయము వారికుంటుంది వారి ఆ విషయాలను గురించి కదిలించి వదలిపెట్టామంటే చాలు, యింక ఆగకుండా గంటలతరబడి మనము వింటున్నదీ లేనిదీ గుర్తించకుండా, వారి అమూల్యాభిప్రాయాలని వెలువరుస్తా వుంటారు

సుబ్రమణ్యానికి అభిమాన విషయము విశ్వశాంతి! అతను విధిగా ప్రతిరోజూ పత్రిక చదువుతాడు ప్రపంచ శాంతికి సంబంధించిన విషయాలు మరింత శ్రద్ధతో చదువుతాడు ప్రపంచములో పెరిగిపోతున్న ఉద్రిక్త వాతావరణం చూసి వుద్రేక పడ్తాడు మానవుడు యుగయుగాలుగా నిర్మించుకున్న నాగరకత, అగ్రరాజ్యాల అహంకారానికి ఆహుతి అయిపోతోందే అని బరువుగా నిట్టూరుస్తాడు

సుబ్రమణ్యాన్ని ఎవరయినా యీ విషయము గురించి కదిలిస్తే చాలు కొరియాలో తొలుదొల్త వుత్తరకొరియన్ల దురాక్రమణ మొదలుకొని, మొన్న మొన్నటి గ్వాటిమాలాలో అమెరికను తిరుగుబాటుదార్ల దురాగతమువరకు ఏ ఏ అగ్రరాజ్యము, విశ్వశాంతికి ద్రోహాకరముగా ప్రవర్తించినదో గంటల తరబడి విసుగు లేకుండా వివరిస్తాడు చివరకి "నెహ్రూ పండితుని విదేశాంగ విధానము, విజయలక్ష్మీ పండిట్, కృష్ణమీనను— వచ్చి ఏ లోకాన్న వున్నాడో, మహానుభావుడు బి యన్ రావుల కార్య నిపుణత్వమువల్ల కాని లేకపోతే యీ పాటికి అమెరికా రష్యాలు కాట్లకుక్కల్లా పోట్లాడుకొని ప్రపంచ విలయము తెచ్చేవి కాదండీ" అంటూ వుంటాడు ఆంధ్రదేశములో కృష్ణమీనన్, బి యన్ రావుగార్ల ఫొటోలు ఒక్క సుబ్రమణ్యము యింట్లో గోడలకే తగిలించివుంటాయనడము అతిశయోక్తి కాదు.

అతనికి 'శాంతి' అభిమాన విషయము. భగవంతుడి దయవలన అతనికో కూతురు పుడితే, ఆమెకు 'శాంతి' అని పేరు పెట్టాడు

ఆనాడు జిల్లా శాంతిమహాసభలలో సామాన్య శాంతికాముకుడుగా పాల్గొని రాష్ట్ర శాంతిమహాసభ నాయకులు చెప్పినది శ్రద్ధగా విని యింటికి బయలుదేరాడు "యీ శాంతి వుద్యమము ప్రపంచములో మారుమూలలా, వాడవాడలా ప్రాకి బలము సంపాదించుకుంటే, అమెరికా వారు హైడ్రోజను బాంబులతో రష్యా వారు నైట్రోజను బాంబులతో బెదరించినా, ప్రపంచ శాంతికి భయముండదు యీ ఉద్యమము బలపడుతోంది యుద్ధప్రమాదము తప్పుతోందన్న భయముతో అప్పుడే కొన్ని 'వర్గాలు' యీ మహోద్యమము ఏదో దేశపు కనుసన్నలమీద నడుస్తున్నదన్న అభాండము వేస్తున్నాయి కాని మహాప్రవాహాన్ని అడ్డుకోవడానికి ఓ పూచికపుల్లకి తరమా! " యీ విధముగా అతని వూహాలు సాగుతున్నాయి

కంచి వాసుదేవరావు

ఇంట్లో అడుగు పెట్టగానే జానికమ్మ ప్లీడరుగారి దగరనుంచీ వచ్చిన వుత్తరము యిచ్చింది ఏదో కోరుఫీజు కట్టాలని, దావా వాయిదా విషయము ఏదో వ్రాసి అన్ని ఖర్చుల నిమిత్తము నూటఏభయి రూపాయిలు పంపించవలసిందని వ్రాశాడు

"ఏం వ్రాశారు ప్లీడరుగారు" జానికమ్మ అడిగింది

"ఏముంది! వెంటనే నూటఏభయి రూపాయిలు పంపాలిట "

"ఎల్లా! ఇక అప్పు పుట్టేటు లేదు ఇపుడు అంత డబ్బు ఎక్కడినుంచి తేవడము ' అన్నాడు సుబ్రమణ్యము

"ఎంతెంత ఖర్చు పెట్టేస్తున్నారండీ! యీ కోర్టులకి "అంది జానికమ్మ

"ఏం చేస్తాము! ఒకసారి రంగంలో దిగినతర్వాత సగములో వదిలేస్తామా! కొనదాకా పోవాలి యిప్పుడూరుకుంటే యింతవరకు పెట్టిన ఖర్చు గంగపాలేగా "

"ఒక్కమాట అడుగుతాను కోపము రాదుకదా!" అంటూ ఆమె మెళ్లో గొలుసు వంక చూస్తూ అడిగాడు

"ఏమిటి!" అంది ఆమె భయముగా

"మాకు! అవుసరమువస్తే దేన్నయినా వదులుకోవాలి! మళ్ళీ రోజులు బాగున్నప్పుడు, అన్నీ సవ్యముగా వుంటాయి అప్పుడు తిరిగి అన్నీ వస్తాయి "

"అంటే" అంది ఆమె బెరకుగా

"ఏం లేదు! అసలు అడగకూడదనుకో! కాని తప్పని సరయినప్పుడు ఏం చేస్తాను! తప్పదు "

"అర్ధమవలా! నీ గొలుసు! "

"అంతేనా! సరిపోతుందా! ప్రాణాలు అక్కర్లా! మీ కోర్టు ఖర్చులకీ యీ నా గొలుసే కావల్సివచ్చిందా" అంది ఆమె కసముగా!

"అంత నిష్ఠురముగా మాట్లాడితే ఎల్లా!"

"అవును! యింతకంటే ఏం చేస్తారని అనుకుంటా లెండి "

"అదీకాదే "

"అదికాదు, యిదికాదు అంటే కుదరదు ఇది మా అన్నయ్య నా పుట్టినరోజుకి చేయించిన గొలుసు ప్రాణము పోయినా యీ గొలుసు యివ్వను" అంది ఆమె ఖండితముగా

"అదీ! ఆడవాళ్లతో వచ్చిన చిక్కు! మగవాడి అవుసరము "

"నా కనవసరము "

ఆమె పెంకితనానికి అతనికి కోపము వచ్చింది "అది తేనంటావా!" అన్నాడు

"ముమ్మాటికి అంతే!"

"బాగా ఆలోచించుకుని అంటున్నావా "

"ఆలోచించుకో! నీకా గొలుసే కావాలో నేనే కావాలో " అంటూ చివాలున బయటికి వెళ్ళిపోయాడు

* * *

తండ్రిపోయి నెలరోజులు కాకముందే సుబ్రమణ్యము, అతని అన్న ఆస్తి పంచు

పిస్తారు. వారిరువురి తాటాల మధ్యవున్న నాలుగు గజాల ఖాళీస్థలము ఎవరికి చెందాలన్న విషయము వారిరువురూ తేల్చుకోలేకపోయారు. వారిరువురికీ కావల్సినవారు తీర్చలేకపోయారు. తగాదా తీర్చవలసినదని కోర్టుల నాశ్రయించారు. క్రిందికోర్టులు యిచ్చిన తీర్పుల్లో అన్యాయము జరిగినదని సుబ్రమణ్యము భావించి హైకోర్టు కప్పీలు చేశాడు. క్రింది కోర్టులలో తను వోడిపోవడానికి కారణము తను పెట్టుకున్న ప్లీడర్ల లోపమని విశ్వసించి అతను పేరుపడ్డ హైకోర్టు ప్లీడరుని నియమించాడు. వాయిదాలమీద వాయిదాలు పడుతున్నాయి. యిప్పటికి నాలుగయిదు వేలు అప్పుచేశాడు.

"వెధవ నాలుగు గజాల స్థలము కోసము ఎందుకయ్యా! యీ పట్టింపులు? ఆ మాత్రము అనుభవించడానికి నీ అన్నయ్య తగడటయ్యా! అని ఎవరయినా ప్రశ్నిస్తే సుబ్రమణ్యము వారి వరకు సూర్తులక్రింద జమకట్టాడు. "న్యాయముకోసము ధర్మముకోసము నేను కృషిచేస్తున్నాను. అది న్యాయముగా నాకు రావల్సిన భాగము. నా హక్కు కాదని తన హక్కు అంటాడేమిటి! కావాలంటే 'తమ్ముడూ పిల్లలుగలవాడినిరా!' ఆ భాగము నా కివ్వరా అని ప్రాధేయపడమను యిష్టముంటే యిస్తాను. లేకపోతే, లేదంటాను! అంతే కానీ నా స్వీయ హక్కుకి భంగము కలిగిస్తే సహిస్తాననుకున్నావా" అంటాడు.

నిజానికి న్యాయానికి ధర్మనిర్వహణకి స్వీయహక్కు సంరక్షణకి సుబ్రమణ్యము వంశము ప్రఖ్యాతి వహించినది. అతని తండ్రీ పెత్తండ్రీ స్వీయహక్కు సంరక్షణకి కోర్టుల కెక్కి ఎంత డబ్బు ఖర్చు పెట్టినదీ పౌరులు యిప్పటికీ విడ్డూరముగా చెప్పుకుంటారు.

మామిడిచెట్టు మొదలు పెత్తండ్రి తాటాలో వుంది. కొమ్మలు యితని తండ్రి తాటాలో వాలాయి. ఆ పళ్ళు అనుభవించే హక్కు ఎవరిదీ అన్న విషయము తేల్చుకోడానికి వారిరువురు కోర్టుల కెక్కారు. చివరికి సుబ్రమణ్యము పెత్తండ్రి విసుగెత్తి ఆ చెట్టుని నరికించి వేయించాడు.


అటువంటి వంశములో పుట్టాడు సుబ్రమణ్యము! ఆ తండ్రి కొడుకు! రాజీ బేరాలకి దిగి తండ్రికి అగౌరవము తెస్తాడా!

స్వీయహక్కు సంరక్షణకోసము అవసరమయితే సుప్రీంకోర్టుకి కూడా వెళ్తాడు!

నాలుగు గజాల స్థలమే కదా అంటే అసలచ్చు నాలుగు గజాల స్థలమయినా నాలుగువేల గజాల స్థలమయినా ప్రశ్న అది కాదు! తన హక్కు గుర్తించడములేదు. తన హక్కు గుర్తించ

మేత కోసం

ఫొటో: పేకేటి శివరాం, మద్రాసు



★ శాంతి, న్యాయం, హక్కు ★

బతేవరకు తనుకృషి చేయవలసిందే! ఎన్ని కష్టాలనయినా ఎదుర్కొవలసిందే!

ఒకసారి స్వీయహక్కు సంరక్షణకే, సుబ్రమణ్యము వాళ్ళన్న ...నడిరోడ్డున కలియబడ్డారు. ఆ ఖాళీస్థలములో సుబ్రమణ్యము అన్న.. ఏదో పాదు పెట్టాడుట 'నా స్థలములో పాదు పెట్టడానికి నువ్వెవడివిరా' అంటూ.. సుబ్రమణ్యము . ఆ మొక్కని పీకి . ఆ బోది చదును చేసి వచ్చాడు . 'పెట్టిన మొక్కని పీకేస్తావుట్రా' అని.. వాళ్లన్న లేచాడు. మాట మాట అనుకున్నారు తిట్టుకున్నారు . తిట్టుకుని ఉద్రేకము తెచ్చుకున్నారు పంచెలు పైకెగ కట్టారు చొక్కా చేతులు పైకి మడిచారు తొడలు చరుచుకున్నారు

ఆ సమయానికి యిరుగుపొరుగువారొచ్చి యిద్దర్నీ విడదీసి శాంతపరచకపోతే, సుందోపసుందుల యుద్ధము మళ్ళీ చూసి వుండేవారే ఆ వీధివాళ్లు..

వాళ్లన్న చేసిన అక్రమచర్య, దౌర్జన్యము గూర్చి కోర్టులో . దావా పడవేశాడు సుబ్రమణ్యము

'ఏదో మొక్క పాతినంత మాత్రాన్న .. ఏం వచ్చింది? యీమాత్రానికి యింత రభస చెయ్యాలా?' అని పొరబాటున ఎవరో అడిగారు. "నా హద్దులోకివచ్చి దౌర్జన్యము చేస్తే వూరుకుంటానా మన యిండియా శాంతి కాంక్షించే దేశమే! ... అయినప్పటికీ ఏ విదేశీయుడయినా దురాక్రమణ జరిపితే దురాక్రమణ అరికట్టకుండా వుంటుందా ! . దౌర్జన్యాన్ని . యిక గత్యంతరము లేకపోతే. దౌర్జన్యముతోనే అంత మొందించాలి..." అంటాడు సుబ్రమణ్యము

*   *   *

అప్పు ఎక్కడ దొరుకుతుంది.. యిచ్చే వాళ్లందరి దగ్గరా అప్పుడే అప్పుచేశాడు అయినా అడిగాడు ప్రాణస్నేహితులు అనుకున్న వాళ్లని తన అవుసరం గురించి విచారించాడు 'ఒక్క సలహా చెపుతాము విను! ఎందుకయ్యా నాలుగు గజాలస్థలానికి నాలుగు వేలు ఖర్చు చేస్తావు. పోనీ హైకోర్టులో గెలిచావే అనుకో . యీ అప్పు ఎల్లాతీరుస్తావు? . నీ రాబడియెంత? నీ జీతమెంత? . క్షేమముగా రాజీపడు . ఎందుకు ఒక తల్లి కడుపున పుట్టిన మీకీ మనస్పర్థలు" అని సుబ్రమణ్యము స్నేహితులు హితబోధ చేశారు

"అధర్మంతో రాజీ అంటావేమిటయ్యా ...నాలుగు వేలు ఖర్చు పెట్టినా, నాలుగు లక్షలు ఖర్చు పెట్టవలసివచ్చినా, ధర్మానికి ఖర్చు పెట్టున్నా. ఆత్మగౌరవము నిలుపుకోవడానికి ఖర్చు పెట్టున్నా.. ఇందులో బికారినయినా విచారించను

"అరే! బాబా. ధర్మము నీ పక్షాన్న లేదని. క్రిందికోర్టులవారు తీర్పు ఇచ్చారు కదయ్యా!"

"జడ్జీలు, ప్లీడర్ల వాదపటిమనుబట్టి తీర్పు యిస్తారు కాని.. న్యాయాన్యాయ విచారణ చేతనయి కాదుగా"

"జడ్జీల తీర్పుమీద నమ్మకము లేనివాడివి .. ఆ కోర్టులవెంట తిరగడము దేనికి?"

"తప్పదు . అంతకంటె గత్యంతరము లేక! యునైటెడు నేషన్సు కొన్ని విషయాలలో.. ధర్మనిర్వహణ చేయడము లేదని, ఒక అగ్రరాజ్యం పలుకుబడికి లోబడి పనిచేస్తోందని తెలుసు. అయినా దాన్నే మనము ఆశ్రయించడము లేదా" అంటాడు సుబ్రమణ్యము

కొందరు వున్నారు. వాళ్లు పూర్తిగా అజ్ఞానులు కారు. జ్ఞానులు కారు. వాళ్ళ మిడిమిడి జ్ఞానాన్ని. తమ పనులు సమర్థించుకోవడానికి ఉపయోగిస్తారు.. . ఏదో మహత్తర ఆదర్శాన్ని నెలకొల్పడానికి తమ జీవితాన్ని ధారపోస్తున్నామని అంటారు వక్రించిన తమ బుద్ధిని గుర్తించలేరు.. ఎవరయినా చెపుతే, వారు తమని అర్థము చేసుకోలేని మూర్ఖులనుకుంటారు... ఇటువంటివాళ్ళని భగవంతుడు కూడ రక్షించలేడు.

విశ్వశాంతి నభిమానించే తను . తన యింట్లోనే శాంతి నెలకొల్పడానికి అశక్తుడని, సామరస్యము ద్వారా తన అన్నతోనే తగాదాలు పరిష్కారము చేసికోలేని వాడినని గుర్తించివుంటే దేశాలు తమ తగాయిదాలు సంప్రదించుకోవాలని వాదించే హక్కు తనకు లేదని గుర్తించేవాడు

ఇప్పుడు అప్పు ఎల్లా పుడుతుంది? బయట దొరకలేదు జానికమ్మ గొలుసు యివ్వనని కసిస్తోంది. ఏమిటో యీ ఆడవాళ్ళకి నగలమీద యింత వ్యామోహము.. రాజ్యాలని త్యాగముచేసినవారున్నారు. సత్యవాక్య పరిపాలనకు అష్టకష్టాలపాలయినవారున్నారు . మొన్న స్వతంత్రోద్యమములో .. సర్వస్వమూ ధారపోసినవారున్నారు కాని తన భార్య తన కోసము తన పరువుప్రతిష్ఠలకోసము .. ఒక్క గొలుసు వదలుకోలేకపోయింది. . ఛీ! ఛీ!...అసలు వాళ్ల వంశమే అంత! . త్యాగబుద్ధి అన్నది ఏ కోశాన్న లేదు. ఆ సమయములో అతనికి జానికమ్మమీద చెప్పలేనంత అసహ్యము పుట్టింది. జానికమ్మను తన మెడకి అంటగట్టిన తండ్రి మీద కూడ విసుక్కున్నాడు

ఆశాభంగముతో చిరాకుపడి వచ్చిన సుబ్రమణ్యానికి యింట్లో అడుగు పెట్టగానే, చిత్రించిన దృశ్యము ఒకటి కనపడింది. అతని ఏడేళ్ల కుర్రవెధవ తన పార్కరు పెన్నుతో బరబరా గీకేస్తున్నాడు.

నలభయి రూపాయిల పెన్నుని వాడు తగలేస్తుంటే వంట్లో రక్తము సలసలా

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు అపన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది ఈజబ్బు లక్షణములో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది దీనికి పత్యం లేదు ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం 587, కలకత్తా (A P.W)

కాగింది ఇల్లాంటి అమాయిత్యపు పనులు చేయకుండా గట్టిగా బుద్ధిచెప్పాలి

"వెధవా! ఆ పెన్నుతో వ్రాస్తావా?" అంటూ వీపుమీద వాలుగు చరిచాడు వాడు యిల్లు దద్దరిల్లేట్టు ఏడ్పు మొదలెట్టాడు "వస్తూనే యీ రభ ఏమిటండీ!" అంటూ జానికమ్మ వాడ్ని ఎత్తుకుంది

"అల్లాగే కనిపిస్తుంది! ఎప్పుడూ. ఆ వంటింట్లో పడి చావకపోతే కుర్రవెధవ ఏం తగలేస్తున్నాడో అన్న బుద్ధి నీకులేదు చూడు నలభయి రూపాయిల పెన్ను తగలేస్తున్నాడు"

"వంటింట్లో నాకోసము నేను తగలెయ్యడము లేదు అయినా వాడి కందేట్టు ఎందుకు పెట్టాలి?"

"ఏదో మర్చిపోయి పెడ్తే వాడ్ని వ్రాయమన్నారు!"

"ఏదో కుర్రతనానికి తెలియక వ్రాసాడు. మంచిమాటలాడితే యిస్తాడుగా!"

"ఆ యిస్తాడు వాడు నీ కొడుకు కాడూ!. యిప్పుడిచ్చినా రేపు మళ్లా తీస్తాడు వెధవా! యీమాటు ఆ పెన్ను తీసిచూడు పేగులు ఏరేస్తా!" అన్నాడు సుబ్రమణ్యము కొడుకుమీద కళ్లెర్రచేసి

"రా బాబు! పాపిష్టి పెన్ను యింకెప్పుడూ ముట్టుకోకు మీ నాన్న పెట్టేవి యివే" అని ఆవిడ వంటింట్లోకి వెళ్ళిపోయింది

సుబ్రమణ్యమునకు కోపము బాగా వచ్చింది కాని నిగ్రహించుకున్నాడు వాడ్ని కొట్టాలనన్న మాటేకాని వాడు పెన్ను తగలేస్తున్నాడన్న జ్ఞానము దానికిలేకపోయింది తను రెండు దెబ్బలు వేస్తే అంత బాధపడింది తెల్లవారిలేస్తే అది ఎన్నిసార్లు వాడిని కొడ్తోంది అకారణముగా! ఛీ! ఛీ! వెధవమనుష్యులు వెధవ ప్రపంచము! యీ యింట్లో ప్రశాంతముగా జీవించడానికి నోచుకోలేదు!" అనుకున్నాడు సుబ్రమణ్యము

* * *

"కూర యింత మాడిందేం" అన్నాడు సుబ్రమణ్యము భోజనానికి కూర్చుని

"పొయ్యిలో మంట ఎక్కువయింది!" అంది యిభావముగా

"బజారులో వాడితో ఘర్షణపడిలేతగా నవనవలాడే వంకాయలు ఏరిఏరి తెస్తే. కూర యిల్లా తగలేశావు"

జానికమ్మ వస్తున్న ఆవేశాన్ని బలవంతాన అణగద్రొక్కుకుంది

అది సుబ్రమణ్యము గమనించలేదు. అది అతని కెప్పుడూ అలవాటులేదు. రెచ్చిపోయినవాళ్ళతో తనూ సమానముగా రెచ్చిపోయి నానారభస చేస్తాడు కాని తాను తగ్గి అప్పటి కా ఉద్రిక్తత తగ్గించుకోడు

"ఎప్పుడూ యింతే! మనసు పడి వంకాయ కేవలము ఎప్పుడూ వుప్పు ఎక్కువ వేయడమో, మాడగొట్టడమో!" అన్నాడు సుబ్రమణ్యము ఎదుటి మనిషి మనస్సు గ్రహించకుండా!

"నా చేతనయినట్లు నేను వండాను కావాలంటే నచ్చినట్టు వండే వంటమనిషిని పెట్టుకోండి! మీరు పెట్టే ఖర్చులో వంటమనిషి ఖర్చు ఎన్నో వంతు?" యీమాటలు చాలా వ్యంగ్యముగా జానికమ్మ అంది

ఆ వ్యంగ్యము అతనికిబాగా తగిలింది కాని ఓర్చుకున్నాడు "వంటమనిషి వుంటే నువ్వు దేనికి? నిప్పులు పోయడానికా!" అన్నాడు

"అయితే తరిమివేయండి" అంది ఆమె కోపముగా!

"మాటకి మాట నేర్చావు!? అన్నాడు పళ్లు కొరుకుతూ! "వంకాయకూర పాడు చేశావంటే యింత రభస యిన్నిమాటలు నేర్పిన మీ అమ్మ వంకాయకూర చేయడము నేర్పలా? అమ్మా అన్నా గారము చేసి, పెంకితనము నేర్పారు "అన్నాడు సుబ్రమణ్యము దూకుడుగా!

ఎవరికయినా తనని తిట్టిన దానికన్న. తనవాళ్ళని తన వూరిని అంటే ఎక్కడలేని కోపము వస్తుంది అది అత్యంత సహజము. అందులో ఆమె హృదయము పొద్దున్న నుంచీ గాయపడివుంది అందుకని యీ ఎత్తిపొడుపు ఆమె సహించలేకపోయింది

"మా అమ్మ నేర్పనివి చాలా వున్నాయి మా అమ్మ, అన్నతమ్ములమధ్య ఘర్షణ మీ అమ్మగారిలా నేర్పలేదు" అంది

ఈ నిశిత వ్యంగ్యము అతనికి దుర్భరమయింది సూటిగా హృదయానికి గుచ్చుకుంది! "మా అమ్మని అంటానికి నువ్వెవతెవే! ఆవిడ అంతర మెంత? నీ అంతర మెంత? కారుకూతలు కూస్తావ్!" అంటూ అంటచేత్తోనే లెంపమీద రెండు పెట్టి కంచాన్నొక తన్నుతన్ని చెయ్యయినా సరిగ్గా కడుక్కోకుండా, చొక్కా అయినా సరిగ్గా తొడుక్కోకుండా. ఒక్క అంగలో వీధిని పడ్డాడు శాంతి కాముకుడు సుబ్రమణ్యము ★

మీకు
శక్తివున్నంత
వరకు మీరు
జాతీయ ప్రణాళిక ఋణానికి
చందా వేసినారా!

లేనిచో వెంటనే వేయండి.

జ్ఞాపక ముంచుకొనండి

ఈ ఋణము
1954 సెప్టెంబరు 16 వ తేదితో ముగుస్తుంది.

జాతీయ ప్రణాళిక ఋణానికి
విరివిగా చందా లివ్వండి
ఇండియా భవిష్యత్తుకై పెట్టుబడి పెట్టండి.

AC583

స్వర్గానికి దారి

[రైలుస్టేషను ప్లాటుఫారం. అప్పుడప్పుడు కేకలూ, కూలీల అరుపులూ, ప్యాసింజర్ల ఆందోళనలూ గగ్గోలుగా వినబడుతూంటాయి.]

సుందరం: ఓకేయ్. ఈ హోల్డాలు యిలా అందుకో. నిన్నే బాబూ ..ఆ ముసలాయన తల జాగ్రత్త పెట్టెకొస తగిలించేవు. కూలీలిమూట. విడతాడు ఓకేయ్.. టిక్కట్లు నీ జేబులోనే వున్నాయా?.. కూలీ యివ్వడానికి చిల్లరలేదు ఇందు అర్ధరూపాయి (గొణుగు యిాల) అదిగో. కొస్త లోపలికి రానియ్యవయ్యా గరిటా నువ్వేను కోవిడి బద్దలాగ పట్టుకున్నావు. కొంచెం జరుగు .. అమ్మయ్య ఏం ప్రయాణాలు యేం ప్రయాణాలు! రద్దీలేని రోజేలేదు తొటాకు మడదొక్కినట్టే ఆ సెట్టిగారు ముగ్గురు పట్టే చోటు ఆక్రమించుకున్నాడు జరగమనడానికి మనకి దమ్ములున్నాయా? జరగమంటే ఆయన జరుగుతాడా? అబ్బ, నల్లులు కుడుతున్నాయి జుమ్మమంటూ దోమలు సంగీతం పాడుతున్నాయి (బిచ్చగాడు ప్రవేశించి "వీరగురుని వాక్యం, నమ్మితి వినుడు కాలజ్ఞానం, నమ్మినవారలకే మోక్షం, నమ్మకున్న నరకం" అంటూ కాలజ్ఞాన తత్వాలు పాడుతూంటాడు, తంబురా శ్రుతితో గొంతుక కలిపి)

సుం: చక్కగా పాడుతున్నాడు .. అబ్బబ్బ, గాలికే దక్కడా ఊపిరాడ్డం లేదు ఏదో దుర్వాసన. . నరకంరా బాబూ, నరకం నరకమే యింతకన్న నయమేమో చూడు ఏయ్ నిన్నే, నిద్రపోయావా? నీయిల్లు బంగారంగానూ. కూర్చున్నావో లేదో! అసలు నుంచుని నిద్రపోయే ఘటానికి నేనూ ఓ కునుకు తీస్తా.

* * *

సుం: అయ్యా నరకానికి యిదేనా త్రోవ? ఏమండోయ్... మిమ్మల్నే బాబూ అలా చూస్తారేం? పిలిస్తే పలకరేమయ్యా? నా మాటలు వినబడవా? నా భాష తెలియదా? ఈ దారి యింత డొంక తిరుగుడుగా వుందేం? ఎవరది? దెయ్యాలూ, భూతాలూ దెబ్బలాడుకుంటున్నట్టున్నాయి. దెయ్యాలంటే నాకు భయం. ఇంకా భయమేమిటి నరకానికి వెడుతున్నవాడికి?......అరె! ఇంతసేపటినుంచీ యీ గోడలు చూడనేలేదు! ఈగోడలకి దరీ అంతూ లేనట్టుందే! నల్లగా జీమూతంలా భయం వేస్తూ యీ గోడలూ, వికారమయిన యీ తలుపూ.. బహుశా ఇదే నరకం అయివుంటుంది తలుపు కొట్టిచూస్తే సరి!.... ఏమండోయ్ తలుపు తలుపు

(లోపలినుండి): ఎవరు?

సుం: తలుపు తియ్యండి

(లోపలినుండి) వస్తున్నా.

సుం: అయ్యా, తాతగారూ. నరకం యిదేనాండి?

చిత్రగుప్తుడు: ఆఁ ఇదే.

సుం: మీ రెవరు?

చిత్ర: నన్ను చిత్రగుప్తుడంటారు. అయితే నువ్వెందుకిక్కడికి వచ్చావు?

వేదుల మీనాక్షిదేవి

సుం: ఇది రూఢిగా నరకమేనా?

చిత్ర: ఆఁ. ఇది నరకమే రూఢిగా.

సుం: అందుకే వచ్చా నిక్కడికి వెతుక్కుంటూ. నా పాపానికి ప్రాయశ్చిత్తం కోసం

చిత్ర: నీ పేరు?

సుం: సుందరం.

చిత్ర: అయితే సుందరం నువ్వు చేసిన పాపమేమిటి?

సుం: మీకు తెలియదని అడుగుతున్నారే!

చిత్ర: ఈరోజు హాజరు కావలసిన జాబితాలో నువ్వు లేవు ఈ రోజునే కాదు ఈ వారం రోజుల జాబితాలో నీ పేరు లేదు

సుం: మీరు అన్నీ చూశారే?

చిత్ర: చూడాలిటోయ్ పిచ్చివాడా? ఈ చిత్రగుప్తుడికి ఎంత అనుభవమో తెలుసా? ఆమాత్రం గుర్తులేకపోతే ఇంతకాలంనుంచీ యిలా నెగ్గుకొస్తున్నానంటావ్!. అదిసరే నీ మొహంచూస్తే దారితప్పి వచ్చినట్లు కనబడుతున్నావు నువ్వు చేసిన పాపమేమిటో చెప్పు

సుం: ఆత్మహత్య ఆత్మహత్య మహాపాపం

చిత్ర: పాపమేమిటి? ఏపరిస్థితులలో ఆత్మహత్య చేసుకోవలసి వచ్చిందో.

సుం: ఏపరిస్థితులలోనన్నా సరే! దేముడిచ్చిన ప్రాణాన్ని స్వంత చేతులతో తీసేసుకున్నాను చూడుతాతా. ఇవతల భార్య జబ్బుతో మూలుగుతోంది మందు లేకపోతే నా మనోరమ నాకు దక్కదు. ఇంట్లో కానీ లేకపోవడం, ఆఫీసులోకి వెళ్ళి కూర్చుంటే వందలకొలది రూపాయలు లెక్కపెట్టడం! చూశావా! ఇంట్లో ఆకలమోత, బైట పల్లకీమోత చేశాను దొంగతనం చేశాను మనుకి మందిప్పించాలని

చిత్ర: బ్యాంకిలో డబ్బు దొంగతనం చేశావా? దొంగతనంపాపమేఅయినా నీ పరిస్థితినిబట్టి పాపంకాదు.

సుం: పోనీ డబ్బు యింటికి తెచ్చినా బాగావుండేది దొంగతనంగాపారిపోయినా బాగావుండేది అలా చెయ్యలేక పోయాను. అలవాటు లేదుగా! జేబులో వందరూపాయలు—రూపాయినోట్లకట్లతో యజమానికి పట్టుబడ్డాను ఆయన మంచివాడు కనక నామీద కేసు బనాయించకుండా ఉద్యోగంలోంచిమాత్రం బర్తరఫ్ చేశాడు(నిట్టూర్పు)

చిత్ర: అదిసరే ఆత్మహత్య యెలా చేసుకున్నావ్?

సుం: అదేమన్నా కష్టమా? విషం తాగితే సరి మనోరమ అంటూండేది 'యీ దరిద్రం పడలేము విషం తేండి తాగుదాం' అని మను చచ్చిపోయినా ఆమాటలు నా గుండెల్లో నిలిచాయి విషం కొనడానికి డబ్బు లేకపోతే మళ్ళీ దొంగతనం చేశాను చూశావా! నేను దొంగను ఖూనీకోరును నన్ను నమ్ముకున్న ఒక అమాయక ప్రాణిని బలి పుచ్చుకున్నాను

చిత్ర: దొంగవెలా అవుతావు? అది నువ్వు ఎవరి సొత్తు దొంగిలించావో వారిని బట్టి వుంటుంది ఏ దీనుడి జేబూ కొట్టలేదు కదా?

సుం: దీనుడి జేబు కాదు. దేవుడి జేబే (నవ్వుతూ) చూశావా! దేవుడిసొమ్ము దొంగిలించాను పూజారి శఠగోపం కింద

టున్నాడు దణ్ణం పెడుతున్నట్టువంగాను పళ్లెంమీదికి. ఆరణాలు దొరికాయి. నవ్వు తావేం? దైవద్రోహిని

చిత్ర మంచి పని చేశావు అందరూ దేవుని బిడ్డలే ఆయన సొమ్ము వాడుకునేందుకు అందరికీ హక్కు వుంది ఆనాడు నువ్వు తీసుకున్నావు లేకపోతే పూజారే వాడుకుంటాడు గాని దేవుడు ఎలాగా ఆ డబ్బు తీసుకోడు

సుం నా తరఫున వకాల్తా తరవాత పుచ్చుకుందువుగాని, ముందు నా పాపానికి ప్రాయశ్చిత్తం ఏమిటో చెప్పు

చిత్ర పెద్దపాపాలేం చేశావయ్యా? ఇంతకంటె పెద్ద పాపాలు చేసినవాళ్లున్నారు అసలు పాపులెవరో తెలుసా? ముసలికాలంలో నిస్సహాయులైన తలిదండ్రులకి అన్నోదకా లివ్వకుండా బాధపెట్టేవారున్నారు ఉత్తమా యిల్లాళ్ల నుసురుపెట్టే వేట మగలున్నారు పిల్లికి బిచ్చం పెట్టక, కాకికి చెయ్యి్యనా విదపని కొసుదాసులున్నారు గురుద్రోహు లున్నారు ఆత్మభూషణా, పరదూషణాగ్రేసరు లున్నారు పరహింసే పరమలక్ష్యంగా కలవారున్నారు. నమ్మి వస్తువులు కొనుక్కునే అమాయక ప్రజల పళ్లసందున రాళ్లు, కళ్లల్లో దుమ్ముకొట్టే వ్యాపారులున్నారు ఎక్కువ సొమ్ము కంట్రాక్టు పుచ్చుకుని పేకమేడలు కట్టే ఇంజనీర్లున్నారు స్వామిద్రోహులు, మిత్రద్రోహులు, పరదార పరధనాపహారణ దురితులు, నరాల సత్తువ, కరాల బిగువు ధనికస్వాముల పరంచేసిన కూలిజనాల కడుపులు మాడ్చే కిరాతులు ఒకరా? యిద్దరా? ఎంతమంది! రకరకాల జనం యీ పుస్తకంలో పుటపుటకీ వున్నారు రాసిరాసి నా చేతు లరిగిపోతున్నాయి నువ్వు అలాంటివాడివి కావు మంచికో, చెడ్డకో గుడిలోకికూడా వెళ్లావు ఇక పాపాలెక్కడివినీకు?

సుం ఉండు అదేమిటి నీచేతిలో? తుపాకీయా?

చిత్ర: (నవ్వుతూ) తుపాకికాదు. ఇది యీలోకంలోని సైతస్కొపు అబ్బా చావంటే యెంతభయంనీకు? ఇలాంటి వాడివి ఆత్మహత్య యెలా చేసుకున్నావయ్యా?

సుం ఆత్మహత్య అంటే నాకుభయమే కాని, నా పరిస్థితులు నా వాతావరణం

చిత్ర ఇటు తిరుగు ఏదీ నీగుండె? ఆఁ గుండె వడిగా కొట్టుకుంటోంది చేసిన పాపాలు తక్కువే అయినా నీకు పశ్చాత్తాపం యెక్కువగా వుందన్నమాట నీకు విశ్రాంతి అవసరం ఒక్కమాటు కులాసాగా యీ నరకం అంతా షికారుగా తిరిగిరా. నిమ్మళిస్తుంది. మరి వెడతాను కనుంది

సుందరం ఆవేదనతో దహించుకు పోతూంటే కులాసాట కులాసా

(నేపథ్యంలో దాహం, దాహం, కొట్టు కొట్టు, ఒకటి, ఇంకొక్కటి, మంటచెయిలో అయ్యో, బాధ అని కేకలు)

సుం అబ్బబ్బ ఏమిటి ఆక్రందనాలు? ఎవరో పాపం ఏడుస్తున్నారు

ఒక జీవుడు సుందరం, సుందరం ఇలా రా త్వరగా ఆ కర్రతీసుకుని యీ చేతిమీద రెండు కొట్టు

సుం ఎవరు నువ్వు? నీకు నాపేరెలా తెలుసు? నిన్ను యెందుకు కొట్టడం? నువ్వేం పాపం చేశావు?

జీవుడు సుందరం, నువ్వు నన్నెరగవు నిన్ను నే నెరుగుదును స్వయంగా నా చేతుల్తో నాలుగైదుసార్లు నీజేబు కత్తిరించాను అయితే యెప్పుడూ రెండుమూడు రూపాయిలుమించి నీదగ్గిర దొరకలేదు

సుం: నువ్వా మహానుభావా! ఈ లోకంలోనైనా చూడగలిగాను నిన్ను!

జీవుడు నేను చేసిన పాపాలకి ప్రాయశ్చిత్తం లేదు లేకపోతే బ్రాహ్మణుడేమిటి? దొంగలముఠా లేమిటి? తిన్న యింటి వాసాలు లెక్కపెట్టడం యేమిటి?

సుం: నీదేదో చాలా గాథ వున్నట్టుందే!

జీ వినాలనుందా? చెబుతాను విను అడిగేవారెవరూ లేకపోయారు యీనాటి వరకూ దిక్కులేని నన్ను ఒక పుణ్యదంపతులు చేరదీసి తిండి, బట్ట యిచ్చి పెద్దవాణ్ణి చేశారు పాఠశాలలో వేశారు చదువుకి దుష్టసహవాసాలవల్ల నాకు చదువుమీద ధోరణి లేకపోయింది సిగరెట్లు, సినీమాలు అలవాటయాయి నా స్నేహితులవల్ల 'పాడైపోతావు తల్లిదండ్రులు లేనివాడవు నీ బ్రతుకుతెరువు నీకు యేర్పాటుచేద్దా మనుకుంటున్నాను' అని మందలించారు ఆయన మాటలు వింటే నాకు కోపం వచ్చేసింది వెంటనే నా స్నేహితుల దగ్గిరకి వెళ్ళిపోయాను కొన్నాళ్లు స్నేహితులతోపాటే తింటూ తిరుగుతూ వున్నాను చేతిలో దమ్మిడీ అయినాలేని నాదగ్గిర యెప్పుడూ డబ్బులు గలగలలాడుతూండేవి నా స్నేహితులు రోజుకో వస్తువు తెచ్చి అమ్మి డబ్బు సంపాదిస్తూండేవారు దానితో మేం కాలక్షేపం చేస్తూండేవాళ్లం కొన్నాళ్ళయేటప్పటికి నాకూ అలవాటయింది జేబులు సవరించడం సినీమాలవద్ద, రైలుస్టేషన్లదగ్గిర, బజార్లలోనూ, పోస్టాఫీసుప్రాంతంలోను నిలబడి జేబుదొంగతనాలు ప్రారంభించాను ఆఖరికి నగలు కత్తిరించడందాకా వచ్చింది నా ప్రావీణ్యం. నన్ను పోషించిన ఆ ధర్మదేవత యింట్లోకి ఒకనాడు చీకటివేళ దూరి, చాటున నక్కి అమ్మగారినగలు, అయ్యగారి రొఖ్ఖం పట్టుకు పారిపోయాను స్వామిద్రోహం చేశాను

సుం ఎవ్వరూ పట్టుకోలేదా? ఆయన రిపోర్టు చెయ్యలేదా?

జీవుడు నేనని ఆయనకేం తెలుసు? దొంగలుపడ్డారు అనుకున్నారు 'పోక్క లొచ్చి పోయాయి మన సొమ్మైతే వుండును' అని వూరుకున్నారు కన్న తల్లిదండ్రులకంటె యెక్కువైన ఆ మహారాజుకి, ఆ తల్లికి చేసిన ద్రోహమే నన్ను కట్టి కుడుపుతోంది ఆ పాపం చేసిన చేతులకు యిదే శిక్ష. త్వరగా కొట్టు లాఠీ యిక్కడే వుంది

సుం అబ్బ దెబ్బలతో వాచిపోయి, కమిలి, రక్తం చిమ్ముతున్న యీ చేతుల మీద యెలా కొట్టడం?

జీవుడు కొట్టవయ్యా నీ కెందుకా గొడవ?

సుం ఎండనున్న వాడికి గాని నీడ సుఖం తెలియదు ఈ చేతిమీద దెబ్బలతో యిదే బాగుంది నీకు దెబ్బలు లేకుండా రెండు రోజు లుండు మళ్ళీ దెబ్బ పడగలవేమో చూస్తా, ఇదిగో యీ లాఠీ విరిచి పారేస్తున్నా

జీ (ఆత్రుతగా) విరవకు సుందరం విరిచేశావా? అయ్యో, అయ్యో (పడిపోతాడు)

సుం ఇదేమిట లాఠీ విరిచిపారేయడం ముప్పొచ్చిందే! ఈ వ్యక్తి మరణించాడు. నా కాళ్లు ఒణుకుతున్నాయి

(దాహం, దాహం అని కేకలు వినబడతాయి)

సుం ఇక్కడికి రావడం, వీడిని చంపడం అయింది ఎవరో దాహం అంటున్నారు వెళ్ళి కాసిన నీళ్లు గొంతుకలోపోసి దప్పి తీరుస్తాను

మరొక జీవుడు దాహమేస్తోంది ఎవరూ పలకరేమయ్యా? ముసలాడెక్కడ చచ్చాడు?

సుం దాహమా నాయనా?

జీ తరవాత పరామర్శిద్దువుగాని ముందు కాసిని వుప్పునీళ్లు గొంతుకలో పొయ్యి

సుం ఉప్పునీ ళ్లెందుకు తాగుతావు? నువ్వే పాపంవల్ల యిక్కడ వున్నావో చెబుతావా?

జీ చెప్పకేమయ్యా అడిగినవా డున్నప్పుడు? నేనొక బీదబ్రాహ్మణ్ణి చదువు సున్న భుక్తికోసమని పెళ్లిళ్లలో నీళ్లు మొయ్యడం, విస్తళ్లు తియ్యటంవంటి పనులుచేసేవాడిని కుళాయిలు యింట్లో లేని గృహస్థు

★ స్వర్గానికి దారి ★

ఖుళ్లలో మంచినీళ్లు పోసేవాడిని. పాఠశాలలలో విద్యార్థులకు నీళ్ళుపోసేవాడిని వీధికుళాయిలు ఖాళీగా వుండేవికావు మా వూరంతకీ నాలుగైదు చెరువులున్నాయి ఎక్కడికీ చెరువుదగ్గరగా వుంటే ఆ చెరువులో నీళ్ళు తెచ్చిపోసేవాణ్ణి నలకలుంటే అనుమానపడతారని నేను పైనవేసుకునే అంగవస్త్రంతో వడపోసేవాణ్ణి అందరికీ ఆ నీళ్లేగాని ఒక్కవాడూ కుళాయిదగ్గర నిలబడి బిందెడు నీళ్ళు పోసిన పాపాన పోలేదు

సుందరం ఏదో కుళాయిలున్నాయి కనక అనుకుంటున్నాంగాని పల్లెటూళ్లలో చెరువులు, కాలవలు, నూతులువుంటే ఆ నీరే వుపయోగిస్తారు జనం అదొక పాపమేమిటి

జీ. ఊళ్లో యెవ్వరూ ఆ చెరువులలో నీళ్లు తాగరు ఓ పక్కని చాకళ్లు బట్టలుతుకుతూంటారు పశువులను కడుగుతూంటారు ఓమూలనుంచి కుక్కలు తాగుతూంటాయి రోగిష్టివాళ్లైన ముష్టివాళ్లు ఆ చెరువుదగ్గిరే మకాం అందులో నీళ్లోసుకోడం, తిన్నగిన్నెలు కడగడం చేస్తూంటారు పరిశుభ్రమైన నీళ్లు త్రాగేవారిని మోసపుచ్చి అశుద్ధమైన నీళ్లు తాగించాను. (నిట్టూర్పు)

సుం పోనీ నువ్విచ్చావనుకో వాళ్లకి కుళాయినీళ్లకీ వీటికీ భేదం తెలియలేదా? అనుమానమైనా లేకపోయిందా?

జీ నాయనా అనుకోవడంలోవుంటుంది కుళాయినీళ్లే అనుకుంటే బాగానే వుంటాయి కాదు అనుకుంటే కాని భేదం వున్నట్లు తోచదు అక్కడికీ ఒక్కొక్కప్పుడు నీళ్లు వాసనగా వుంటున్నాయోయ్ అంటే మందులేవో కలిపినట్లున్నారు అనేవాడిని ఆ ఖర్మంవల్ల యిక్కడ నిత్యం దాహం అడిగినప్పుడల్లా ఉప్పునీళ్లు పోస్తూంటారు

సుం ఉప్పునీళ్ళతో నీకు దాహం యెల్లా తీరుతుంది? మంచినీళ్లు పోస్తాను

జీ వద్దు వద్దు ఉప్పునీళ్ళే కావాలి

సుం దాహం తీరదు నాయనా నా చేతులతో నేను ఉప్పునీళ్లు పొయ్యలేను. చల్లని నీళ్లివిగో తాగు

జీ వద్దు వద్దు ఉప్పునీళ్లే కావాలి

సుం సరే ఉప్పునీళ్లే తాగు. (గొంతుకలో పోస్తాడు)

జీ ఉప్పునీళ్లని చెప్పి మంచినీళ్లు పోశావా! గొంతుక కాలిపోతోంది, దుర్మార్గుడా!.. (పడిపోతాడు).

సుం అయ్యో అయ్యో, మంచినీళ్లే పంతులూ! అలా విరుచుకుపడ్డావేం? చచ్చిపోయాడు! ఇంకేం మాట్లాడుతాడు! హుఁ ఎక్కడికి వెళ్ళినా హంతకుణ్ణి అవుతున్నాను అత్త నడిగినట్లు ఉప్పునీళ్లే పోస్తే తీరిపోను నాకు పాపం లేకాపోను దుష్టగ్రహపీడ యీ లోకంలోనూ నన్ను వెంటాడుతూనే వుంది లేకపోతే యేమిటీ హత్యలు! ఆ లోకంలో ఒకటి! ఈ లోకంలో రెండు! మొత్తం మూడా! యింకా ఎన్నో!

[నేపథ్యంలో ఒక్కటి ఇంకొక్కటి అని వినబడుతుంది]

సుం ఏంకావాలి మీకు? మీమీద నిలువెత్తున యీ యిటుకలు పేర్చివున్నాయేం? ఎలా మాట్లాడగలుగుతున్నారు యీ బరువుతో?

ఇం. జీ నా బరువుగోడవ నీకెందుకు? పేర్చు అన్నప్పుడల్లా ఒకటి, రెండు చొప్పున యిటికలు పేరుస్తూవుండు అదే నాకు కావాలి

సుం: నీ కోర్కె దారుణంగా వుంది

జీ కోర్కె కాదు అదే అలవాటయిపోయింది యిక్కడ

సుం ఏ కారణంచేత యిలా వున్నావో చెబుతావా?

జీ అయితే చెబుతా విను నేనొక వైశ్య కుటుంబంలో పుట్టాను తాతముత్తాతల పద్ధతిలో నేనూ మా కిరాణా కొట్లో వ్యాపారం ప్రారంభించాను అంతలో రెండవ ప్రపంచయుద్ధం వచ్చింది ధరలు పెరిగాయి సరుకులు తగ్గాయి తగ్గిన సరుకులను, రేషన్ వస్తువులను బ్లాక్‌మార్కెట్టులో అమ్మి లక్షలార్జించాను కొట్లు పట్టాను తిణఖాలు పట్టాను పట్టానంటే అవి మనకి భుక్తం అయాయన్నమాటే! మళ్ళీ వాళ్ళ స్వాధీనం కాకుండా ములగనిచ్చేవాడిని 'తొందర లేదు. మరోబాకీ తీర్చుకోండి' అని చిలర దొరకనిరోజులలో బస్తాలతో చిల్లరకట్టి అటకమీద జాగ్రత్త పెట్టాను రూపాయికి రెండణాలు మారకం పుచ్చుకునేవాడిని రేషన్‌బియ్యంలో రాళ్లు, ఒడ్లు కలిపి అమ్మేవాణ్ణి మంచివస్తువు చూపించి నాసివస్తువు యిచ్చేవాణ్ణి ఎక్కడేసరుకు లేకపోయినా నాదగ్గరకు రావలసిందే ఒక బట్టలకొట్టు మామూలు నేతబట్టలతో పెట్టి రాత్రికి కంట్రోల్ బట్టలు చీకటబజారులో రెట్టింపు ధరలైతే మూడురెట్లు ధరకు అమ్మేవాణ్ణి. కుళ్లినూనె, కంపుసెయ్యి కాని ఒక్కనాడు ఘుమఘుమలాడేవి యివ్వలేదు తప్పకూ కాలు

ప్రమాద రక్షణకు ప్రశస్తమైనది భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాలలో

అగ్ని * మోటార్‌కార్ * కార్మిక నష్టపరిహారం

నౌక * ఫయిడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు

—మాతో సంప్రదించండి:—

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,

'యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు'

ఎస్ప్లనేడ్ - మద్రాసు

Telephone : 4241 Telegrams : "UNIGEN"

బ్రాంచీలు

బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు విజయవాడ - ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు

చూచాను. ఎంతమందినో ఆశ్రయంలేకుండా వాళ్లయిళ్లు స్వాధీనం చేసుకున్నాను. ఎందరికో ముష్టికి చెంబుకూడా లేకుండా సామానంతా దఖలుపరుచుకున్నాను.

సుం: కంట్రోలు వస్తువులు అమ్మావు కదా? పోలీసులు పట్టుకోలేదా?

జీ: గొడవరాకుండా వాళ్ల చేతులు తడిచేసి వాళ్లని స్వాధీనం చేసుకున్నాను. దానికేంగాని, ప్రజలసొమ్ము స్వాధీనం చేసుకోవడంలో ఒకమారు జరిగిన సంగతి వింటే నువ్వు తిట్టక మానవు!

సుం: ఏం జరిగిం దేమిటి?

జీ: ఒకనాడు డెబ్బైయేళ్ల ముసలి ముత్తైదువ వచ్చింది.

* * *

ముసిల్ది: బాబయ్యా?

సెట్టి: ఎవరికోసం?

ముసి: తమకోసమే. మాట్లాడే పనుంది బాబూ.

సె: నీపేరెవరు? ఏ కులం?

ముసి: నా పేరు మాలచ్చిమండి. కాపులం. యవసాయం చేసుకు బతుకుతున్నాం.

సె: నువ్వు వచ్చిన పనేమిటి?

ముసి: అదే చెబుతున్నానండి, మా గాహాచారపు రోజులుచేత ఓ యెద్దు సచ్చిపోయిందండి. మరో యెద్దుని కొంటేకాని పని జరగదండి. పంటలేకపోతే మలమల మాడి సవ్వాలండి, సామీ. తమరు ఒక నూరురూపాయలు సర్దుబాటు చేయిస్తే యీలయినంత పెందలకాడే తీర్చేస్తా బాబూ.

సె: ఏం చూసుకుని యిమ్మంటావ్ వంద రూపాయలు? ఏదైనా బంగారం వస్తువు తాకట్టు పెడితే కాని యివ్వను.

ము: పిట్టనికొట్ట పొయ్యిలో పెట్ట, రెక్కాడితే కాని డొక్కాడదు...మాకు వగలెక్కడివి? నా మెళ్లో శతమానాలు నాలుగు కాసులవి వున్నాయి. అవి మీకాడ యెడతాను. మెళ్లో పసుపుకొమ్ము కట్టుకుంటాను. అవసరమొస్తుందని పసుపుకొమ్ము కట్టిన బొందుకూడా తెచ్చుకున్నానండి. అవసరం వచ్చినప్పు డేంచేత్తాం మరి.

సె: ఏవీ ఇలా తే......ఇవి బంగారంవేనా?

ము: అదేంటి మాబాబులు అలా సెలవిత్తారు? నా పెళ్లికి రాణీకాలుసు కొని చేయించినవి. ఆనాటికీ యీనాటికీ అరగలేదు. మెరుపు తగ్గలేదండి.

సె: అయితే సరేలే ఇదిగో వందరూపాయలు. పట్టికెళ్లు. తీర్చడానికేమంత హడావిడి లేదులే.

ము: చిత్తం. తమవంటి ఖామందు లుండబట్టే మాలాంటి పేదోళ్లం బతగ్గలుగుతున్నాం. వెళ్లొస్తాను బాబూ.

* * *

జీ: అంటూ ముసిల్ది వెళ్ళిపోయింది.

సుం: పాపం. మంగళసూత్రాలు కూడాను, ఆ అవ్వ తాకట్టు విడిపించుకుందా?

జీ: సొమ్ము పట్టికెళ్ళిన ఆరునెల్లకల్లా వచ్చింది. నేను గల్లాపెట్టిదగ్గిర కూర్చుని పద్దులు చూసుకుంటున్నాను.

* * *

ముసి: బాబయ్యా, దణ్ణాలు.

సె: ఏం యిలా వచ్చావు?

ముసి: మీ దయవల్ల యెద్దు కొనుక్కున్నాం. పంటతాలూకు సొమ్మందింది. ఇదిగో మీరిచ్చిన నూరురూపాయలు, నా శతమానా లిప్పించండి.

సె: (అదిరిపడి) ఏమిటే! శతమానాలా! నూరురూపాయ లిచ్చానా! ఎవరి నడుగుతున్నావ్! ఎవరి యిల్లనుకుని వచ్చావో! పెద్దతనం!

ముసి: పరాశికంమాట లేంటి బాబూ! మీబోటి ఖామందులుండబట్టే మాలాంటి బీదోళ్లం యిబ్బందివత్తే ముందూ వెనకా సర్దుకుంటున్నాం. దయచేయించండి నా శతమానాలు. ఎంత పెద్దదాన్నయినా మీ లోగిలి నాకు గుర్తే.

సె: నిజంగా చెబుతున్నాను. నాకేమీ యీ గొడవే తెలియదు.

ముసి: ఓలమ్మోయ్. ఏదో వూరికే అంటున్నారనుకున్నాను బాబోయ్. ఆ మాయదారి యెద్దుచావమట్టి యిన్నితిప్పలొచ్చాయి. నాయం మాశారా అమ్మల్లారా! అయ్యల్లారా! నాలుగు కాసుల సొమ్ము యేసుకుందామని చూస్తున్నాడు! తాకట్టెట్టిన నా శతమానాలు యెరగనంటున్నాడు!


సె: ఏమిటే పాడుగొడవ? నీదిక్కున్నచోట చెప్పుకో (ఢడీమని తలుపువేసుకుపోతాడు)

ముసి: పాడుగొడవ నాదికాదు. నీదే పాడుగొడవ. నీయిల్లు పాడుయిల్లు. నీవ్యాపారం పాడువ్యాపారం. అయ్యో నా శతమానాలో (గుండె బాదుకుని యేడుస్తుంది)

* * *

జీ: ఏడుస్తూ వెళ్ళిపోయింది.

సుం: పోనీ అంత యేడ్చినప్పుడైనా



జాలి లేకపోయిందా నీకు? పాపభీతైనా లేకపోయిందా?

జీ: నా రాతిగుండెలు కరగలేదు. పాపభీతి యేనాడూ లేదు. ముసిలిదాని శాపం తగిలింది. ఆరునెలలు తిరక్కుండా ఒక్కగా నొక్క కూతురు మహాలక్ష్మిలాంటి కూతురు మూలపడింది. ముసిలిదాని శేతమూ నా లిచ్చెయ్యమని నా భార్య బ్రతిమాలింది. నే నొప్పుకోలేదు. మరో రెండునెల్లకల్లా షికారు వెళ్ళివస్తూ కారుకిందపడి చనిపోయాను. నా భార్య అమాయకురాలు. ఎలా బ్రతుకుతుందో! నా భార్యమెళ్ళో, నా బిడ్డ మెళ్ళో మంగళసూత్రాలు దేవు డెత్తుకు పోయాడు. ముసిలిదాని శాపం తగిలింది. దాని పెనిమిటి నిక్షేపంలాగ వున్నా డిప్పుడుకూడా! ఇది ఒక్క సంఘటన సుమా! ఇంకా యిలాంటివి యెన్నో!!!

సుం: ఎంత ఘోరమైన పని చేశావు! నువ్వు మనిషివి కావు. మానవరక్తాన్ని పీల్చే రాక్షసివి. (పటపట పళ్లు కొరుకుతాడు)

జీ: నేను చెప్పలేదూ వింటే నువ్వు నన్ను తిడతావని? ఆ సంగతి సరే. సాటి మానవుణ్ణి గౌరవించడం మానేశాను. ముఖమెత్తి మాట్లాడకుండా చీదరించుకుంటూ డబ్బుపుచ్చుకుని కావలసిన వస్తువులిచ్చే వాడిని. వాళ్ళ డబ్బువల్లనే నింతవాణ్ణయానన్న సంగతే మరిచిపోయాను. ఎన్నడూ కాణీ యెంగిలిచెయ్యి విదపలేదు. ఒక్క యెర్రని యేగానీ దానం చెయ్యలేదు. గుప్పెడు బియ్యం ముష్టి వెయ్యలేదు. లాభాలమీద లాభాలు పొందాను. మేడలమీద మేడలు కట్టాను. అక్కడ నవ్వుతూ చేసిన దానిఫలితం యిదిగో యిక్కడ అనుభవిస్తున్నాను యేడుస్తూ.

సుం: అయ్యయ్యో, యెంతెంత అన్యాయాలు చేశావు! లాభాలు పుచ్చుకోవడంలోనూ వున్నవాళ్ళు లేనివాళ్ళు అని లేడా లేదా? కుడీ, యెడమ వుండొద్దా? ఆకలితో అటమటించిపోతూ వాళ్లు నిలవ నీడలేక అల్లాడిపోతుంటే హాయిగా మేడమీదకూర్చుని భోగాలనుభవిస్తూ మూటలు కట్టావా! నీ ప్రాణం యెలా ఒప్పింది!

జీ: నాచరిత్ర తెలుసుకుని నిన్ను అభిప్రాయం చెప్పమనలేదు. నాలుగుయిటికలు పేర్చు. అక్కడ లాభాలమీద లాభాలు, ఇక్కడ ఇటికలమీద ఇటికలు. త్వరగా పేర్చు.

సుం: నువ్వేలే యెలాంటిపనైనా చెయ్యకలవుగాని నేను చెయ్యలేను. అసలే బరువుతో కృంగిపోతున్న నీమీద యింకా బరువు పెట్టలేను. నాలుగు యిటికలుతీస్తే కాస్త బరువు తగ్గవచ్చు (తీస్తాడు)

జీ: వద్దువద్దు. తియ్యవద్దు. అదిగో వద్దంటూంటే తీసేశావా? అయ్యో, అయ్యో, (పడిపోతాడు)

సుం: ఈ జీవుడూ చచ్చిపోయాడు. నాకు మతిపోతోంది హత్యలమీద హత్యలు...(బాంబ్, మంటలు వెయ్యండి అని కేకలు) అదిగో కోలాహలం. భూలోకమంతా యిక్కడే వున్నట్టుంది. ప్రతీవాడి దగ్గరకీ వెడతాను. ప్రతీవాణ్ణీ చంపుతాను. ఇవ్వాళ నరకంలోవున్న జీవుల యాతనలకి ఆఖరి రోజు. రేపటినుండి నరకం నిర్జనం. యమధర్మరాజుని, చిత్రగుప్తుణ్ణి యేలుకోమనీ యెవడారి. (మళ్ళీ అరుపులు వినబడతాయి) వస్తున్నా. మీకోసమే వస్తున్నా (వెళ్లిబోవును.)

అపరిచిత వ్యక్తి: ఎక్కడికి? ఆగు. (గంభీరమైన కంఠస్వరంతో)

సుం: ఎవరది! తాతా యిక్కడే వున్నావా! ఈయ నెవరు?

చిత్రగుప్తుడు: (నవ్వుతూ) ధర్మపీఠం మీద కూర్చుని జీవులుచేసే పాపపుణ్యాలను విచారించి న్యాయమైన తీర్పుల నిచ్చే ధర్మదేవత. యమధర్మరాజంటా రీయన్ని.

సుం: యమధర్మరాజా పేరు చెబితే నే భయంవేసేటట్లు నల్లగా అంజన పర్వతంలా కోరమీసాలతో, భయంకరమైన ముఖంతో, చింతనిప్పులవంటి కళ్ళతో, రక్తపు రంగు గల పెదిమలు, నాలికగలిగి కర్కశమైన కంఠస్వరంతో వుంటాడని యీయన రూపు వర్ణిస్తారు కదా! ఈ మహాపురుషుడు ఎంత ప్రసన్నంగా వున్నాడో! ధర్మదేవతా నమస్కారం.

య: దీర్ఘాయుష్మాన్ భవ. నువ్వు విన్న వర్ణన నిజమే. భయంకరరూపం పాపులకు కనబడుతుంది. అసలు నారూపు పుణ్యాత్ములకుగాని కనబడదు. నువ్వు పుణ్యాత్ముడివి కనుక నా ప్రసన్నమైన రూపాన్ని చూడగలిగావు.

చిత్ర: నేను చెప్పలేదూ నువ్వు పాపివి కావని? నామాట యిప్పుడైనా నమ్ముతావా? నీ పరిస్థితులనుబట్టి ఆత్మహత్య పాపం కాకపోయినా క్రూరకర్మ చేశావు కనుక యీలోకంలో కొంతకాలం వుండడం, నరకయాతనలు చూడడం జరిగింది. నాటివల్ల నీమనస్సు క్షోభపడింది ఇదే నీకుశిక్ష. నీశిక్ష అనుభవించేశావు ఇక నువ్వీలోకంలో వుండక్కర్లేదు. తిన్నగా యీదిక్కుగా వెళ్లు, ఆ యెదర కనబడేదే స్వర్గం. హాయిగా స్వర్గసౌఖ్యాలనుభవించు.

సుం: ఆఁ? ఆఁ? నాకేం అయిపోయిందా? ఏడీ ధర్మువు!

చిత్ర: ఆయన నీకు దర్శనమివ్వడానికి వచ్చాడు. అదృశ్యుడైపోయాడు.

సుం: తాతా, నమస్కారం. వెడుతున్నాను. సెలవు.

చిత్ర: మంచిది.

సుం: స్వర్గానికి దారేది బాబూ?...... ......బాబూ యిలా గేనా?............. ....పుణ్యాత్ములకి పుష్పకవిమానం వస్తుందంటారు! రాదేం నాకు! .... పాయనా, యిదేనా దారి స్వర్గానికి?

* * *

ప్రయాణీకుడు: అదేమిటల్లా పలవరిస్తారు? ఎక్కడ దిగుతారుసార్ ?


సుం: స్వర్గంలో.

ప్రయా: ఏమండోయ్. మిమ్మల్నే. ఎక్కడ దిగుతారు?

సుం: ఆఁ! నేనా! ఆఁ! ఆఁ!... బెజవాడలో.

ప్రయా: బెజవాడదాటి గంటయిందయ్యా! బలే నిద్రే!

సుం: అయ్యో, అయ్యో, దాటిపోయిందా? దాటిపోయిందా? ★



లల్లూరాం అండ్ కో

స్థాపితము 1928.

ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కుబీరువాలు

* క్యాషు బాక్సులు

లల్లూరాం అండ్ కో

వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.

"కొత్త షోరూమ్ - మారుతి సినిమా కెదురుగా."

వనితాలోకం

ఆత్మవిశ్వాసలోపం

కొమ్మూరి ఉషారాణి

"రాధా! అలా బయటికి వెళదాం వస్తావా? పొద్దస్తమానం యింట్లో కూర్చుంటే నాకు పిచ్చెక్కినట్లుంది. ఏమీ తోచటంలేదు"

"ఎలా రాను? నీకయితే యింట్లో చేసే వాళ్ళున్నారు హాయిగా తిరగగలవు నాకు తెల్లారితే యింట్లో పనులతో, వెట్టి చాకిరీతో సరిపోతుంది నే వచ్చేస్తే యింటి పనులు ఎవరు చూచుకుంటారు చెప్పు! అయినా 'నా ముచ్చటలన్నీ ఎప్పుడో తీరిపోయాయిలే"

ఆమాట వెళ్ళిపోతుంది ఆఅమ్మాయి నిజంగా ఆపిల్ల బ్రతుకు ఎంత హాయిగా వుందో? ఈ పెళ్లి తన స్వతంత్రాన్నీ సౌఖ్యాన్నీ కూల్చేసింది. తన బ్రతుకు తల్చుకుంటే ఆ జన్మాంతమూ అవివాహితురాలిగానైనా వుండవచ్చుగానీ సంసారంలో మటుకు అడుగు పెట్టకూడదని తోస్తుంది. వూరికే అన్నారా పెద్దవాళ్లు, ఆడదై పుట్టటంకంటె, అడవిలో మ్రానై పుట్టటం మేలని, అనుకుంటుంది ఆ యిల్లాలు.

జీవితమంటే ఒక రకమైన దృక్పథం అలవరచుకుని. స్వానుభవాన్ని బట్టి కొన్ని నిర్ణయాలు చేసుకున్న ఆమెకి గృహానిర్వహణం ఒక శ్రమగానూ, తన జీవితం ఒక బానిస జీవితంగానూ తయారవుతాయి. సంసారంపట్ల తన బాధ్యతలని ఎవరో నిర్బంధిస్తున్నట్లుంటుంది, బ్రతుకు తన బానిస బ్రతుకుతో సమానమనుకుంటుంది. భర్త సర్వస్వతంత్రుడనే ఈర్ష్య కలుగుతుంది. ఇక సామాన్య కుటుంబములో అయితే ఆమె వూపిరి తీసుకోవటానికి గూడా వీలులేకుండా యింటి పనులలో మునిగిపోవలసి వస్తుంది. సాంఘిక జీవితంలో పాల్గొనటానికి ఆట్టే అవకాశం వుండదు. ఆ సదుపాయాలు భర్తకి విరివిగా లభిస్తున్నాయనీ, అందువల్ల అతను ఎక్కువ సుఖపడుతున్నాడనీ అనుకుంటుంది అతని ఆనందంలో స్వేచ్ఛలో తను పాలుపంచుకోవటం లేదని బాధపడుతుంది. ఆ బాధే భర్తమీద అసూయగా మారుతుంది.

"వైవాహిక జీవితం పురుషుడికి కొన్ని బాధ్యతలని కల్పిస్తుందనీ, "స్వేచ్ఛ"ని అతనూ కొంచెం వదలుకోవలసి వస్తుందనీ సామాన్యంగా ఆ యిల్లాలు తెలుసుకోలేదు. అతని సంపాదనతో యిల్లు చక్కదిద్దుకోవటమ్ములోనూ, గృహానిర్వహణములోనూ ఆనందం చూడలేక కృశించిపోతుంది. ఒకొకప్పుడు పిల్లల పోషణగూడా ఒక భారంకింద తయారవుతుంది. ప్రాపంచిక విషయాలు తెలుసుకోవటానికి అవకాశాలు లేక, యింటిపనులలో మునిగే ఆమె మనసు యిరుగు పొరుగు వారిమీదికి పోతుంది. తన స్థితిగతులని వారితో పోల్చుకుని అసంతృప్తితో బాధపడుతుంది. దానికి కారణం భర్తమీద అసూయా, లోకంపట్ల జీవితంపట్ల ఆమె వైఖరి తన అసంతృప్తికీ దాని వల కలిగే అసౌఖ్యానికీ కారణం తెలుసుకోలేక, దాంపత్య జీవితంలో శాంతికి దూరమైపోతుంది.

* * *

"ఏం! ఇవాళ అలా వున్నావు! ముఖం అదోలా పెట్టావు?"

"ఎలా వుందేమిటి ముఖం? అందంగా లేదా? పొద్దుటినుంచీ పొయ్యిదగ్గిర పడి చస్తుంటే ఎలావుంటాను? కాస్సేపు నడుం వాలుద్దామంటే పిల్లలు ఏదో కొత్త పని కల్పిస్తూ వస్తారు. మీకేం హాయిగా పొద్దున్నపోయి సాయింత్రం వస్తారు" అని

★ ఆత్మవిశ్వాసలోపం ★

దండకం చదువుతుంది ఆ సంభాషణే కాస్త పట్టుతప్పితే చిన్న అంతర్యుద్ధం ప్రారంభమవుతుంది

ఆఫీసునుంచి యింటికి రాగానే భార్య విసుగూ, యిరుగుపొరుగువారితో పోల్చుకుంటూ అసంతృప్తి ప్రకటించే చేసే విధమూ, అసూయా ఆ భర్తని అయోమయంలో ముంచుతాయి ఆమె ప్రవర్తనకి కారణం ఆమెలో సహజంగా వుండే దుష్టస్వభావమేనని చటుక్కున నిర్ణయించుకుంటాడు ఆమెకు ద్వేషమూ కాఠిన్యమూ పుట్టుకతో అబ్బినవి కావనీ ఆమె పెరిగిన పరిస్థితుల ప్రభావంవల్లనే ఆమె అలామారిపోయిందనీ గ్రహించడు ఆమెను సరిగ్గా అర్థం చేసుకుని తన సామాజిక జీవితంలోని అనుభవంలో పాలు పంచుకుండా తప్పించుకు తిరుగుతాడు. భర్త అలా తప్పించుకు తిరగటానికి కారణం తనమీద అనురాగం తగ్గిపోవటంవల్లనే అనుకుంటుంది భార్య భర్త జీవితంలో సరిగ్గా పాలుపంచుకోలేకుండా వున్నాననుకునే భార్యకీ, భార్యని తప్పించుకు తిరిగే భర్తకీ మధ్య అగాధం ఏర్పడుతుంది క్రమంగా వారి మనస్తత్వాలకీ, భావాలకి మధ్య గోడలు ఏర్పడి, కష్టసుఖాలని సమంగా పంచుకునే అవకాశం నశిస్తుంది

సామాన్యంగా తనలోగల ఆకర్షణకు కారణం తన మానసిక ప్రవృత్తేనని తెలుసుకోలేని ఆమెకి భర్తమీద అనుమానం, అసూయ ఎక్కువవుతాయి కేవలం రూపంచేతనే అతన్ని ఆకర్షించగలననీ, అది సన్నగిల్లిన కారణంగానే భర్తఅనురాగం తగ్గుతోందనే అపోహ కలగటానికి, చిన్నతనంలో పెద్దలు ఆమె రూపురేఖలమీద చూపే శ్రద్ధే అనుకోవటంలో తప్పులేదు' మానవులు తప్పించుకోలేని కొన్ని జీవిత సమస్యలనీ, తత్ఫలితంగా కలిగే యిబ్బందులనీ, అసౌఖ్యాన్నీ ధైర్యంతో ఎదుర్కొని, జీవితంలో ఆనందం చవిచూడగలిగే స్త్రీయే పురుషుని ఆకర్షిస్తుంది ఆమెకి ఆనందంగా వుండగలిగే శక్తి లేనట్లయితే ఎంతటి సౌందర్యమూ, లావణ్యమూ అయినా సరే భర్తని ఆకర్షించలేవు అవి వ్యర్థం.

ఈ విధమైన కొన్ని అపోహలు కలగటానికీ, జీవిత సమస్యలని గురించి పురుషునికిమల్లే ఆలోచించగలిగే శక్తి లేకపోవటానికీ, ధైర్యాన్ని కోల్పోయి పిరికిగా జీవిస్తూ, తాను ఒక బానిసననీ అస్వతంత్రురాలననీ అనుమానించటానికీ కారణం ఆ స్త్రీకి సమాజంలో జరుగుతున్న అన్యాయమేనని చెప్పవలసి వుంటుంది

*   *   *

"ఏమమ్మా! మీ అమ్మాయికి యింకా, పెళ్ళి చెయ్యదలచుకున్నట్లు లేదే! ఇంకా చదివించదలచుకున్నారా?"

"లేదండీ! పెళ్లిచెయ్యాలనే వుంది అంతవరకూ యింట్లో పూరికే కూర్చోవట మెందుకు, పోనీ ఈ సరదా గూడా తీరినట్లు వుంటుంది చదివిద్దామన్నారు ఆయన ఉన్నట్లుండి అమ్మాయి పెళ్లివిషయం అడిగారు, మీ పక్క ఏవైనా సంబంధాలు వున్నాయా?"

"లేకేం రెండుమూడువున్నాయి బాగా చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నవారే కానీ పిల్ల చక్కనిదై ఉండాలిట కట్నం గూడా కాస్తో కూస్తో అడుగుతా రనుకుంటాను"

"ఆ! మా రాధకేం! కాస్త పొట్టిగా వుంటుంది అది చక్కనిదని మావాళ్లంతా అంటారు సుమండీ! ఇంటిపనులన్నీ బాగా చేస్తుంది"

పైరకం సంభాషణలు వింటూ, తన వివాహ సమస్యని గురించి యింట్లో కీచులాటలూ, కనపడినవాళ్లందరినీ తల్లి సంబంధాలకోసం వాకబు చేయటం, వెనక్కి తగ్గిన పెళ్లికొడుకులను గురించి జరిగే చర్చలూ, వినే ఆ పిల్లకి యింట్లో తాను ఒక భారమయాననే బెంగా, తల్లిదండ్రులమీద జాలీ సహజంగా కలుగుతాయి అంతస్థు హోద్దాలమాట అటుంచి, కట్నం భాగవతం గూడా వుంటుంది యిక ఆ పిల్ల మనోవేదన ఎలా వుండగలదో ఊహించటం సులభం ఆదర్శ గృహిణి కావాలనే ఆమె ఊహాసౌధాలన్నీ క్రమంగా కూలిపోతాయి తనకంటె తక్కువ అవకాశాలున్నవారికి ముందు వివాహమైతే, తనమీద తనకే నమ్మకం పోయి, ఎటువంటి పురుషుడైనా వివాహమాడటానికి సిద్ధపడుతుంది తన పెళ్ళి జరగటానికి పెద్దలు చేసే హడావుడీ, పోట్లాటలూ, డబ్బు చిక్కులూ చూస్తే ఎంతైనా పురుషుడు తనకంటె స్వతంత్రుడనీ, సుఖపడగలడనీ అనుకుంటుంది తన పరిస్థితిని చూస్తే అసహ్యము వేయటమే గాకుండా, చుట్టూవున్న వారిమీద జుగుప్స ఏర్పడుతుంది అలాటి వైపరీత్యాన్ని ఆ వాతావరణం కలిగిస్తుంది

ప్రస్తుతం మన సమాజంలో ఆడపిల్లల పెళ్ళి విషయంలో జరుగుతున్న కొన్ని అన్యాయాలూ, తల్లిదండ్రులు చేస్తున్న పొరబాట్లూ వారి పరిస్థితిని నానాటి హీనపరుస్తున్నాయి భావి జీవితానికి సంబంధించిన సమస్యలని ధైర్యంతో ఎదుర్కొనటానికీ, సరైన మార్గాన్న వాటిని పరిష్కరించుకోవటానికీ స్త్రీకి అవకాశం లేకుండా పోతోంది ఆమె ఆ క్లిష్ట పరిస్థితులనుంచి ముక్తి పొందలేకుండా వుంది. తల్లిదండ్రులు కూతురుకి ఆదర్శ జీవితభాగస్వామిని వెతకటానికి తీసుకునే శ్రమతో, వారి ఉద్దేశాలతో తత్ఫలి



తెనుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
బెజవాడ. సికింద్రాబాదు


తంగా కలిగే కాలయాపనతో నిమిత్తం లేకుండా ఆ స్త్రీ కొన్ని యిబ్బందులను తప్పించుకోలేకుండా వుంది.

ఇంతే గాకుండా పెళ్ళి యింటర్వ్యూలలో పెద్దలు ఆమె రూపురేఖలమీద చూపే శ్రద్ధ, కేవలం రూపలావణ్యంతోనే తనకి కాబోయే భర్తని రంజింపజేయగలనని భావం కలిగిస్తాయి. ఆ స్త్రీకి. కొంచెం సంస్కారమున్న కుటుంబాలలోని చదువుకున్న యువతులే ఈరోజుల్లో ఆ కష్టాలు తప్పించుకోలేకుండావున్నారు. గుణగణాలతో నిమిత్తం లేకుండా, మానసికవికాసము, ఇతరులతో సంబంధబాంధవ్యాలలో సహృదయత, చాకచక్యము, సభ్యత, తన నిత్యకర్తవ్యాలలో దక్షత మొదలైనవి అలవరుచుకో నక్కరలేకుండానే చక్కదనమొక్కటే తగిన వరుణ్ణి తెచ్చుకోవటానికి ఉపయోగపడుతుందనే అపోహపడుతుంది. దానితో ఆమె వాస్తవిక విలువలు తారుమారవుతాయి చేస్తుంది. పెద్దలు వివాహ విషయంలో స్త్రీ సౌందర్యానికి ప్రాధాన్యం ఎక్కువగా యివ్వటం మాని వేసి, స్త్రీ పురుషుల అన్యోన్య ఆకర్షణని వారికే వదిలివేయటం మంచిది. ఆ "యోగ్యత" ఏదో ఒక్క స్త్రీ నెత్తినే రుదటము మూలాన ఆమె భావిజీవితంలో ఎన్నో రకాలైన బాధలకి గురి అవుతుంది.

ఆడవాళ్లకి ధైర్యసాహసాలూ మేధాశక్తీ తక్కువనే వాదన ఒకటి వుంది. ఏ పుస్తకం తిరగవేసినా, ఏ సినిమా చూసినా, ఆమె పిరికితనాన్నీ, బేలతనాన్నీ చాటుతూ కొంత ఔదార్యంతోనే ఆమెని విమర్శిస్తున్నారు. కొందరికి అదీ ఒక ముచ్చటగానే వుంటుంది! ఈ ఆరోపణలలోని సత్యాసత్యాల మాట ఎలావున్నా, స్త్రీ పురుషుడి కన్నా అధిక్యత చూపే సందర్భాలు కొన్ని వుంటాయి.

పురుషుణ్ణి ఆఫీసులో ఎవరైనా కోప్పడితే యింటికివచ్చి పెళ్ళాంమీదా పిల్లలమీదా ఆ విసుగు తీర్చుకుంటాడు. బైట ఎవరితోనైనా మాటకిమాట పెరిగి మనస్పర్థలు కలిగి దిగులుతో యింటికివస్తే, తల్లియైనా, భార్యయైనా ఉపశమనం కలుగజేస్తారు. చదువు పూర్తయినతరువాత పురుషుడికి నిరుద్యోగసమస్య ఎదురై యింట్లో వుండవలసి వస్తుందనుకోండి! ఇటు తండ్రి గానీ అటు ఉద్యోగం చేస్తున్న అన్నగారు గానీ విసుక్కుంటే, వేరే వెళ్ళిపోతానంటాడు. వెళ్ళిపోగలడు. అలా వెళ్ళినా స్వతంత్రంగా బ్రతగ్గలడు. అతని ధైర్యసాహసాలని స్నేహితులు పొగుడుతారు సమాజం మెచ్చుకుంటుంది. అనునయ వాక్యాలతో శాంతపరచటానికి ఎందరో ముందుకు వస్తారు. కాని స్త్రీకుటుంబ బాహ్యకరంగా వుండే కొన్ని పరిస్థితులలో నుంచీ, అంతకంతకూ దుర్భరమయ్యే వాతావరణంనుంచీ తప్పించుకోవటానికి వీలు వుండటము లేదు. ఆమెతనకి అనుకూలంగా వుండే పరిస్థితులని కల్పించుకోవటానికి గానీ, ఉన్న పరిస్థితిని బాగుచేసుకోవటానికి గానీ అవకాశం లేకుండాపోతోంది. అటువంటి పరిస్థితులనుండి తప్పించుకోవటానికి ప్రయత్నిస్తే యింటా బయటా గూడా సానుభూతి కనబరచేవారుండరు.

వివాహానికి పూర్వం ఆమె అనుభవించే క్షోభ జీవితంపట్ల ఆమె దృక్పథాన్ని మార్చివేస్తుంది. భావిజీవితంలో తనకి కలగబోయే సౌఖ్యాలలో నమ్మకం నశిస్తుంది. ఆ అపనమ్మకమే ఆమెలో ఒక వింతమనస్తత్వాన్ని కలుగజేస్తుంది. సాంఘికజీవితంలో పాల్గొనటానికీ, జీవితంపట్ల సరైన దృక్పథం అలవరచుకోవటానికి కావలసిన శిక్షణ, విద్య దూరమైపోతున్నాయి. అవి లభించనంతకాలం ఆమె తన హీనపరిస్థితిని బాగు చేసుకోలేదు. కేవలం ప్రణాళికలూ చట్టాలద్వారా సమాన హక్కులని సాధించటమే గాకుండా, విశిష్ట వ్యక్తిత్వం పొందటానికి సమాజంలో తన పరిస్థితిని మార్చుకోవాలి. ఆనాటికిగానీ మనిషికి కావలసిన కొన్ని కనీస సదుపాయాలనీ సౌఖ్యాలనీ పొందలేదు. ఆమె పరిస్థితిలో మార్పువచ్చి, సంఘంలో ఆమెకి తన నిజస్థానం లభిస్తేగానీ, 'బానిసత్వం'నుంచి ఎన్నటికీ విముక్తి పొందలేదు. ★



శుద్ధత కేవలము ప్రకృతి వరప్రసాదము మాత్రము కాదు. అది మానవ యత్నముతో కూడ లభించ గలదు. పకావ్ ప్రభుత్వ నిర్ణీతములకు తగినట్లు మొదటినుండి చివరివరకు చేతి స్పర్శ లేకుండా తయారయి సీలు చేయబడిన డబ్బాలలో మీకు దొరకును. దాని వలన లాభములు మీరు ఆలోచించుకోండి.

★ బజారు నూనెలు. వేతులుతో దానిని కల్తీ చేయుటకు, అపరిశుద్ధము చేయుటకు వీలుకాదు

★ దాని వలన కుటుంబ అరోగ్యము పూర్ణ సురక్షితము — డాక్టరు ఖర్చులు లేవన్నమాట

★ అది అదాయకరము కూడ. ఎందువలనంటె చవక మిశ్రమములతో మీరు మోసపోరు

పూర్ణ పరిశుద్ధమైన వంటకు వాడే సాధనము

పకావ్

ఎ, డి విటమినులు కలిగినది

A TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో.
ఇండియా నిర్వహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది.

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ -



TP 153

కాంతమ్మగారి పేరంటం (నాటిక)

పాత్రలు :

మునిమాణిక్యంవారి కాంతం
కాంతమ్మగారి భర్త వెంకట్రావు.
కాంతమ్మగారి కుమార్తె రుక్కు
చింతాదీక్షితులుగారి వటీరావు
గుడిపాటివారి పద్మావతి
నండూరివారి యెంకి
భారతంలో సత్యభామాదేవి

1 వ రంగము

[సమయము సాయంత్రము అయిదు. గంటలు.

వటీరావు సన్నగా పొడుగ్గా ఉంటుంది. కత్తిరించిన తలవెంట్రుకలను క్లిప్పులతో బంధించి గిరజాలవలె భుజాలమీద విడచి పెట్టుతుంది. అందమైన ముఖము. కనబడీ కనబడకుండా ముఖాన బొట్టు పెట్టుకుంటుంది. లేత మబ్బుచీర కట్టుకొని - చీర నలగకుండా డ్రాయింగు రూములో ఒక సోఫామీద కూర్చుని పత్రిక చదువుకుంటూ ఉంటుంది.

కాంతము కోయంబత్తూరు జరీచీర కట్టుకొని పెద్దబొట్టు పెట్టుకుంటుంది. కాళ్ళకు పసుపు తలలో మందారలు, కంటెనిండా కాటుక, మెడలో చంద్రహారము, కాళ్లకు కడియాలు గొలుసులు, కాలివేళ్లకు మట్టెలు ధరించి 'ఆంధ్రుల యింటి ఆడబిడ్డను - ఆంధ్రుల యింటి కోడలిని' అన్నట్లు నడుస్తూ - కుంకుమబరిణ చేత బట్టుకొని పేరంటము పిలవటానికి వటీరావుగారింటికి వస్తుంది.

రుక్కు పదేళ్లపిల్ల. తల్లిలా అందంగానే ఉంటుంది. పట్టు పరికిణా - పట్టు జాకెట్టుతో, తలలో నాగరము జడకుప్పెలు ధరించి, గంతులు వేస్తూ నడుస్తుంది. కళ్ళకు కాటుక, ముఖాన చాదుముక్క, కళకళలాడుతూ ఉంటుంది. తల్లి వెంబడివస్తుంది.]

కాంతం : (వటీరావుకు ఎదురుగా నిలబడి) రేపు మా అబ్బాయి పుట్టిన రోజు పండగ. మీరు పేరంటానికి రావాలి. బొట్టు పెట్టించుకోండి. (భరిణలోనుంచి కుంకుమ తీసి వటీరావుకు పెట్టబోతుంది.)

వటీరావు: (తటాలున లేచి నిలబడి) ఉండండి—ఉ ం డ ం డి! నేను... నేను పెట్టుకుంటాను. ఇటివ్వండి. (కాంతము చేతిలోనుంచి భరిణ అందుకొని వేళ్ళతో కుంకుమ తీసుకుంటుంది.)

కాం: కుంకుమ తీసుకొని ముఖానికి పెట్టుకోవాలి గాని - అట్లా వేళ్లతో నలిపి పారేస్తారేం? చక్కగా అంత పెద్ద ముఖము ఉండగా-నలుగురికీ కనబడేలా బొట్టు పెట్టుకుంటే ఎంత అందంగా ఉంటుంది?... సరే ఇంకా ఎవరైనా యింట్లో ఉన్నారా-బొట్టు పెట్టటానికి అడుగుతున్నానులెండి.

వటీ: (ముఖము చిట్లించి) ఇంకెవరూ లేరు.

రుక్కు : అమ్మా! వీళ్ళ యింట్లో పిల్లలు లేరుటే?

ఇల్లిందల సరస్వతీదేవి

కాం: అప్పుడే మొదలు పెట్టావ్రా? పిల్లల మాట నేనింకా ఎత్తలేదనే అనుకుంటున్నాను. (వటీరావుతో) ఏమండీ! మీ యింట్లో పిల్లల సందడి వినబడటము లేదు. మీకు పిల్లలు......(మాట సగములో ఆపి ముఖము చూస్తుంది)

వటీ: లేకేం - ఉన్నారు.

కాం: సందడి లేకపోతేను అడిగాను. ఇంట్లోనే ఉన్నారా?

వటీ: మా పిల్లలు హాస్టల్లో ఉన్నారు.

కాం: మరి చదువు?

వటీ: అక్కడే ఉండి చదువుకుంటున్నారు. సెలవులలో వచ్చి చూసిపోతూ ఉంటారు.

కాం: అంత పెద్దవాళ్లా, ఏం?

వటీ: కాదండీ! చిన్నవాళ్ళే.

కాం: అయితే మిమ్మల్ని వదలి ఉండగలరా?

వటీ: ఆ - ఉంటారు. అట్లా చిన్నప్పటినుంచీ నేర్పాము.

రు: అమ్మా! కాసిని మంచినీళ్ళే.

కాం: అప్పుడే మొదలు పెట్టావుకదా! ఎక్కడికి వచ్చినా ఇదే సంత - మాయ సంత. కాసేపు ఆగు - ఇంటికి వెళ్ళుతున్నాంగా.

వటీ: ఈ అమ్మాయి మీ అమ్మాయేనా?

కాం: ఆ - ఈ అమ్మాయి మా సుపుత్రికే. మా కోతిమూకను చూడండి. కాసేపు అవతలికి పొమ్మంటే పోరు. ఈ పాటికి ఇల్లంతా పీకిపందిరి వేసి ఉంటాడు మా రాధాయి.

రు: అమ్మా! కాసిని మంచినీళ్ళే.

కాం: ఈ అమ్మాయికి కాసిని మంచి నీళ్ళివ్వండమ్మా.

వటీ: (లేచి లోపలికివెళ్ళి గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి రుక్కు చేతికిస్తూ కాంతముతో) మీకు పిల్లలు చాలామంది ఉన్నారా?

కాం: అబ్బే! చాలామంది ఎక్కడున్నారు? ఐదుగురున్నారు నలుసుల్లా.

వటీ: అమ్మో! అయిదుగురు పిల్లలే! ఎట్లా పెంచుతున్నారండీ! నేను ఇద్దరు పిల్లల్నే నాలుగు రోజులపాటు భరించలేకుండా ఉన్నాను.

కాం: వాళ్లను మనం భరించేదేమిటి? ఇంట్లో వాళ్ళే ఉంటారు. అయినా మేము పిల్లల్ని అట్లా లెక్క పెట్టుకోము సుమా! నిజానికి పిల్లలుంటేనే ఇల్లు కలకలలాడుతూ ఉంటుంది.

వటీ: ఛీఛీ! అసహ్యము! నాకు పిల్లలంటేనే అసహ్యము! వాళ్ళ అల్లరిచూస్తే మా చెడ్డచిరాకు! పెద్దవాళ్లు స్వేచ్ఛగా ఉండకుండా ఈ పిల్లలేమిటంట-న్యూసెన్సు!

కాం: అయ్యో అయ్యో !! ఎక్కడైనా పిల్లలను గురించి అట్లా అనుకుంటారా? అష్టైశ్వర్యాలలో సంతానమొకటి కాదండీ!


కాంచనద్వీపం
వెల:రు. 1/8- లు.
తపాలా ఖర్చు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.

పాడీ పంటా - ఇంటినిండా సంతానము! సిరీ - సంపద అన్నారు పెద్దలు. అదేగా మన భాగ్యము! మన ఆడవాళ్ళకు అంత కంటె కోరుకోతగ్గ దేమున్నదండీ!

నటి: అదంతా పాతపురాణము! అవన్నీ ముసలివాళ్ల మాటలు! నాయనమ్మల కోరికలు!

కాం: అయ్యో అయ్యో!! ఎంతమాటన్నారు! పోనీయండిగాని...రేపు పేరంటానికి వస్తారు కదూ?

నటి: నాకు రావటానికి వీలు ఉండదండీ.



ఇండియాలో తయారుచేయబడినది
L. 245-X52 TL

కాంతమ్మగారి పేరంటం

కాం: అదేమిటండోయ్! పేరంటానికి రావటానికి వీలు లేకపోవటమేమిటి? పసుపు కుంకానికి పది ఆమడ వెళ్లమన్నారు మన వాళ్లు.

వటీ: ఆఁ...ఈ రోజుల్లో పసుపు కుంకుమ ఎవరిక్కావాలండీ! నాకు రేపు క్లబ్బులో ఫ్యాన్సీడ్రెస్సు పెరేడు ఉన్నది. నేనే అక్కడ ఏర్పాట్లన్నీ చూడాలి.

కాం: అంటే?

వటీ: అంటే క్లబ్బులో సమావేశము జరుపుకుంటామన్న మాట.

కాం: అంటే - ఏదయినా సంతర్పణ లాంటిదా ఏమిటి?

వటీ: ఆఁ ఆఁ! సరిగా అలాంటిదే అనుకోండి.

కాం: అయితే అక్కడికి చాలామంది వస్తారా ఏమిటి?

వటీ: ఓ! చాలామంది వస్తారు.

కాం: వాళ్ళంతా ఇలాంటివాళ్లేనా?

వటీ: ఎలాంటివాళ్ళంటారు?

కాం: అంటే - అంటే—దొరసానుల పద్ధతిలో ఉన్న మనవాళ్ళా అని అడుగుతున్నా.

వటీ: ఆ ..అంతా బాగా చదువుకున్న వాళ్ళు. కల్చర్డ్ లేడీస్ అన్నమాట.

కాం: అంటే - ఏమిటండీ! లేడీస్ అంటేనూ ఫిమేల్సంటేనూ ఒకటే అర్థమా?

వటీ: అబ్బే! దానికీ దీనికీ చాలా తేడా ఉంది. లేడీస్ అంటే బాగా చదువుకున్నవాళ్ళూ - కల్చర్ కలవాళ్ళూ ననుకోండి. ఫిమేల్సంటే - ఆడవాళ్లు - అంటే మామూలుగా ఉన్న ఆడవాళ్ళన్నమాట.

కాం: (ఆశ్చర్యముతో) అదా భేదము!! సరే—నేనేదో తెలియక వెర్రివెర్రి ప్రశ్నలడుగుతున్నాను. కాని మీరు మనసులో పెట్టుకోకండేం? నన్నా - నా తెలివినీ చూడండి! పేరంటము పిలవటానికని వచ్చి కబుర్లలో పడ్డాను. మీరు ఏమీ అనుకోకండేం? వెళ్ళివస్తాను.

వటీ: ఇందులో అనుకోవటమేమున్నది లెండి.

(కాంతము రుక్కు వెళ్ళిపోతారు. వటీ రావు లోపలికి వెళ్లిపోతుంది)

2 వ రంగము

[సమయము సాయంకాలము 6, 7 గంటల మధ్య.

[కాంతంగారింటి ముందు హాలులో చాపలూ జంపఖానాలు పరచిఉంటాయి. కాంతము పట్టుచీర కట్టుకొని కూర్చుని ఉంటుంది. రొంకి పసుపురంగు చీరెకట్టుకొని - తలలో బంతిపూలు పెట్టుకొని గోడ కానుకొని కూర్చుంటుంది. చామనచాయ - అందంగా కనబడుతుంది. జరీబుటల చీర కట్టుకొని - ఒంటినిండా నగలు పెట్టుకొని - తలలో పారిజాతాలు అమర్చుకొని - చెలికత్తె వెంటరాగా సత్యభామాదేవి లోపలికి వస్తుంది.]

కాం: రండి రండి సత్యాదేవిగారూ! ఇంత పొద్దుపోయి వచ్చారేమండీ! ముత్తైదువలంతా వచ్చి వెళ్ళిపోయారు. ఇంక - మీరు రారేమో ననుకుంటున్నాను సుమా! నామీద మీకు బాగా దయఉన్నదన్న మాటే అయితే. చాలా సంతోషము.

సత్యా: నేను అసలు నాలుగుగంటలకే రావాలనుకున్నానండీ. సరిగ్గా ఆ సమయానికి ఏమయిందంటే - అదేమిటో - ఏదో ఆలోచనలో పడిపోయాను. మరి కాసేపటికి ఒళ్ళంతా చెమటలుపోశాయి - తల గిర్రున తిరిగిపోయింది - అంతలో మా మాలతివచ్చి పట్టుకోకపోయినట్లయితే - తల పగిలిపోయేదే.

కాం: అయ్యో! అయ్యో! ఏమిటది? ఏదయినా జబ్బా ఏమిటి? మూర్ఛ అంటారు చూడండీ - అది కాదు గద?

స: ఏమిటో అప్పుడప్పుడు నా కలా వస్తుందిలెండి ఏరీ మీ పిల్లలు? ఇవాళ పుట్టినరోజు ఎవరిది? అబ్బాయిని పిలవండి.

కాం: (నవ్వుతూ) వాడికి ఒకచోట కాలు నిలవదు. రాధాయ్! రాధాయ్! మామ్మగారు పిలుస్తున్నారురా! (గట్టిగా పిలుస్తుంది.) అప్పటినుంచీ ఇక్కడే ఉన్నాడు-పసుపూ కుంకుమా పారబోస్తూ మహా అల్లరి చేస్తాడు. మావారికి వాడంటే అమిత ముద్దు. అందుకే వాడలా తయారు అవుతున్నాడు.

(సన్నగా పొడుగ్గా దంతపు బొమ్మలా ఉన్న పద్మావతి ప్రవేశిస్తుంది. మనిషి చాలా నాజూకుగా ఉంటుంది)

పద్మ: ఏమండీ కాంతమ్మగారూ! అందరూ వచ్చి వెళ్లిపోయారు కాబోలు! నేను రావటమే ఆలస్యమయింది.

కాం: ఏం ఫర్వాలేదు రండి. అసలు రావటము ముఖ్యము గాని కాస్త ఆలస్యమయితే ఏం? (సత్యాదేవితో) ఈవిడ గుడిపాటి వారి పద్మావతమ్మగారు. (పద్మావతితో) ఈవిడ జగత్ప్రఖ్యాతి గాంచిన సత్యభామాదేవి గారు.

పద్మ: అల్లాగా! నమస్కారమండీ. ఇవాళ కాంతమ్మగారింట్లో పేరంటము కనుక అందరము కలిశాము. చాలా సంతోషము.

స: నలుగురినీ చూడవచ్చుననే నేనూ వచ్చాను. అయితే కాంతమ్మగారూ! ఆ మాట సొంతంగా చెప్పారుకారు. మీవారు పిల్లవాడిని ఎత్తుకొంటూ ఎప్పుడూ ఇంట్లో ఉంటారా?

కాం: వాడినీ నన్నూ చూస్తూ అస్తమానమూ ఇంట్లో కూర్చుంటే భుక్తి గడిచేది ఎట్లా? ఏదో - ఇంట్లో ఎదురుగా ఉన్నంత సేపూ ముచ్చట—అంతే మరి!

స: అంతేనా?

కాం: అంతగాక- అస్తమానమూ నాతో సరసాలాడుతూ-అబ్బాయితో ఆడుకుంటూ ఉంటే ఉదరపోషణ జరగవద్దూ? ఒకరా ఇద్దరా మరి? గంపెడు సంసారమాయెను!

సత్యా: అయితే పాపము - పొద్దుటినుంచీ సాయంత్రమువరకూ మీరు ఒంటరిగా ఉండవలసిందేనా? మీకు కాలక్షేపము ఎట్లా?

కాం: 'పొద్దు ఎట్లా గడపడము' అన్న సమస్య మాకు లేదు. లేచినదగ్గర్నుంచీ ఇంటెడు చాకిరీ చేసుకోవాలాయెను!

సత్యా: అయితే ఒక మాట అడుగుతాను. మీవారు అట్లా తిరుగుతుంటే మీకు నమ్మకమేనా? మీ మనసెట్లా ఒప్పుకుంటుందండీ?

కాం: (పకాలున నవ్వి) ఓహోహో! అదా? మీ మాట నాకు చప్పున అర్థం కాలేదు సుమా! నా కింతవరకూ అట్లాంటి అపనమ్మకాలు కలగలేదండోయ్ సత్యాదేవి గారూ!

స: ఎంత అదృష్టము! ఎంత అదృష్టము! ఏం పుణ్యము చేసుకొని పుట్టావమ్మా!

కాం: హుఁ ... ఏమంత చెప్పుకోతగ్గది కాదు లెండి.

స: అయినా మీదగ్గర ఏవో ఉపాయాలు ఉన్నట్లున్నాయి.

కాం: దేనికి ఉపాయాలు?

స: అదే - అదే! వారి మనసును ఎల్లప్పుడూ మీవశంలో ఉంచుకునే ఉపాయాలు!

కాం: అబ్బే! నాదగ్గరేమున్నాయి? నాకసలు ఏమీ తెలియదంటే నమ్మండి. వాటిని గురించి ఆలోచించటానికయినా తీరుబడిలేదంటే నమ్మండి.

స: ఆఁ...మీరు మాటదాస్తున్నారు. మీ ముఖము చూస్తే ఎప్పుడూ కలకలలాడుతూ ఉంటుంది. మీ మనసు నిర్మలంగా - నిశ్చిం

తగా ఉంటే నేగాని - మీ ముఖము ఇలా నవ్వుతూ ఉండేదు. అసలు - మీ దగ్గరేదో చిట్కా ఉన్నట్లున్నది - లేకపోతే ఇంత మంది పిల్లలుగల తల్లికి ఆయనమాట వినగానే చెంపలు జారుతున్నాయంటే అర్థమేమిటి?

కాం: (సిగ్గుతో) అబ్బే! అటువంటిదేమీ లేదండీ అయినా నా సంగతి నా చేతనే చెప్పించుదామనుకొన్నారా? మీ గడుసుతనము నాకు తెలియలేదు.

స: ఎవరిసంగతి వాళ్లనుగాక ఇతరులను అడిగితే తెలుస్తుందా? అదృష్టమంటే కాంతమ్మగారిదే ననిపిస్తోంది సుమా నాకు! దంపతుల మధ్య ప్రేమ ఉండటానికి ఎంతో పెట్టిపుట్టాలి.

పద్మ: ఈ విషయములో నేను మీతో ఏకీభవించనండీ! ఇన్నేళ్లనుంచీ కాపురము చేస్తూ, వంటయింట్లోను, పడకటింట్లోను - వీధిలోను ఎక్కడబడితే అక్కడ అంత సులభంగా లభ్యమైన భార్యమీద భర్తకు ఎంతో ప్రేమ ఉన్నదంటే నేను నమ్మను. ఆవిడకయినా చెంపలు ఎరుపెక్క అంత అనురాగము ఉన్నదంటే అది వట్టి భ్రమ అనుకోవలసిందే! భార్యలు - ఏమీ చేతగాని భార్యలు - ఆరోగ్యాన్ని కోల్పోయి, కళ్ళు, చెంపలు గుంటలుపడి ఈడురో మంటున్న భార్యలు - 'ఎందుకొచ్చిందిరా ఈ జీవితమని' కాపురాలు చేస్తున్న భార్యలమీద భర్తలకు అనురాగాలు ఉంటాయా? నమ్మతగిన మాటలేనా? ఏమిటో అట్లా అనుకుంటూ తృప్తిపడతారు మరి!

స: అదేమిటీ - నా కర్థమయేట్లు చెప్పండి.

పద్మ: అంటే పెళ్లిచేసుకొన్న భార్యమీద భర్తకు చెప్పకోతగినంత ప్రేమ, అనురాగము ఉన్నాయంటే నమ్మజాలని విషయమని నా అభిప్రాయము. అందులో 24 గంటలూ సర్వకాల సర్వావస్థలయందూ కంటికి కనిపించే భార్యమీద భర్తకు ప్రేమ ఉన్నదని చెప్పకోవటము ప్రగల్భమవుతుంది కాంతమ్మగారూ! నాకు తాంబూలమివ్వరూ? సాయంకాలము కాగానే, అట్లా చల్లగాలికి పార్కులోకి పోకపోతే నాకేమో పిచ్చెక్కినట్లుంటుంది.

కాం: మీరు మా యింటికి వచ్చినందుకే ఎంతో సంతోషంగా ఉన్నది. మీకు మామూలుగా అందరిలాగే అరటిపళ్ళు తాంబూలము ఇస్తే ఏమనుకోరుకదా!

(అరటిపళ్లు, తాంబూలము చేతిలో పెట్టుంది)

పద్మ: (నవ్వుతూ) అబ్బే! అటువంటిదేమీ లేదే! మీరు అట్లా అనుకున్నారేం నన్నుగురించి? కాంతమ్మగారూ! మరి నాకు సెలవిప్పించండి. వెళ్లి వస్తాను.

కాంతం, సత్యా: మంచిదమ్మా.

(పద్మావతి వెళ్లిపోతుంది)

స: అదేమిటండీ కాంతమ్మగారూ! ఆవిడ అట్లా అంటుందేమిటి?

కాం: స్త్రీజాతిని ఉద్ధరించటానికి గుడిపాటివారు కొన్ని సూత్రాలు కనిపెట్టారు. ఆమె ఆ గూటిపలుకులు ఇక్కడ వల్లించింది.

స: విన్నంతసేపూ నిజమే ననిపించింది సుమండీ!

కాం: ఆయన నమ్మకమది. ఆయన స్త్రీలకు వివాహాలు వద్దంటాడు. అప్పుడుగాని స్త్రీల విలువ పురుషులకు తెలియదంటాడు.

స: అట్లాగా!

యెంకి: (కిలకిల నవ్వుతుంది).

కాం: నీతోబాటు నీ తలలో పూలు కూడా నవ్వుతున్నాయి యెంకీ!

యెం: (కిలకిల నవ్వుతుంది.)

కాం: నీ నవ్వే వజ్రాల నవ్వు - నవ్వితే నవరత్నాలు ఒలికిపోతాయి! (పకాలున నవ్వుతుంది).

స: (మెల్లిగా) కాంతమ్మగారూ! ఈవిడ ఎవరు?

కాం: ఈవిడపేరు యెంకి - నాయుడుగారి సిలక. మీరు ఎరగరూ? అయ్యో! మతిలేనిదాన్ని! అప్పటినుంచీ పరిచయమైనా చేశానుగాను.

స: (యెంకితో) ఇట్లావచ్చి దగ్గరగా కూర్చోమ్మా! నీ పేరేమిటి?

యెం: (వినపడకుండా) యెంకి.

స: అంత గట్టిగా నవ్వేవుకదా! ఇప్పుడు ఇంత మెల్లగా మాట్లాడుతున్నావేం?

యెం: (కిలకిల నవ్వుతుంది.)

స: మీ యిల్లెక్కడకి పల్లా జెల్లా ఉన్నారా యింట్లో?

యెం: (సన్నగా మాట్లాడుతుంది) ఊరి బయట పొలాలనడుమ - ఓ గుడిసె వేసుకున్నాము.

స: అంతదూరమునుంచి వచ్చావా?

యెం: ఈ అమ్మగారు పిలిస్తే అంత దూరమునుంచే కాదు - ఇంకెంతదూరమునుంచైనా వస్తాను. ఈ అమ్మగారూ నేనూ ముఖాలు చూసుకున్న వేళ అటువంటిది. ఇప్పుడే వస్తా ఉండండి. వాకిట్లో మా బావ మాట వినపడినట్లయింది. (బయటికి వెళ్లుతుంది)

స: అదేమిటండీ కాంతమ్మగారూ! బావ అంటుంది. ఆయన ఎవరు?

కాం: ఎవరని చెప్పను? యెంకిగారి నాయుడుబావ!

స: పెనిమిటా?


కాం: కాదు. ఇంకా పెళ్ళి జరగలేదు. ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్ళిచేసుకోవాలని అనుకుంటున్నారు. వాళ్లవాళ్లకు అంతగా యిష్టము లేనట్లుంది. పిళ్ళిముందర - భార్యాభర్తలు ఎందుకు?

స: అంటే?


కాం: అంటే మరో ఉద్దేశముతో కాదుసుమా నేనన్నది! అనురాగానికి చెప్పుతున్నాను. నాయుడు భాస్కరుడు - ఎంకి పద్మము! అతడు వెన్నెలరేడు - ఆమె కలువ! వాళ్లిద్దరికీ పరుసలూ - పందేలూ ప్రతిదాంట్లో! పొద్దున్నే లేచి ఆ యిల్లాలి ముఖము చూస్తే ఎటువంటి పాపాలయినా హరించిపోతాయి.


స: (ఆశ్చర్యముతో) ఆఁ! (మెల్లగా) యెంకి ఎంత బాగున్నది! చామనఛాయలో

వసంత్ సబ్బుతో



నిత్యం వసంత ఋతువే.
నాణ్యమైన సబ్బు సరసమైనధర.
వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
విజయవాడ.





ఎంత మెరుపున్నది! ముఖములో ఎంత ఆనందమున్నది! దేహములో ఉత్సాహము తొణికిసలాడుతున్నది.

యెం (తిరిగివచ్చి) కాంతమ్మగారూ! మా బావ వచ్చారు - నన్ను తొందరగా పంపరూ?

స ఇంతమంది ఇక్కడ మాట్లాడుతూ ఉంటే - వాకిట్లో మీ బావమాట ఎట్లా వినబడ్డది?

కాం ఎందుకు వినబడదూ? యెంకి ధ్యాస ఎప్పుడూ బావమీదేగా!

యెం (నవ్వుతూ) నాకు వినబడకపోవాల్సిందే! గాలిలోనుంచి రివ్వు రివ్వున ఆ ధ్వనివచ్చి నా చెవిలో మారుమోగుతూ ఉంటే - ఎందుకు వినబడదు? కాంతమ్మగారూ! నన్ను పంపరూ?

కాం తొందరపడకు మరి! ఇవ్వాళ ఒక్కరోజేగా నేను పిలవటమూ - నీవు రావటమూనూ! మీ రిద్దరూ మళ్ళీ కలుస్తారా ఏమన్నానా? ఈ సత్యభామాదేవి గారు ఎంతదూరమునుంచి వచ్చారో తెలుసు కదూ? ఆమెకు ఇలా వాకిలీ చూపించాలి మరి నీవుకూడా రా

స నాకూ వేళయిందండోయ్ కాంతమ్మగారూ!

కాం లోపలికి రండి వెళ్లుదురుగాని (అందరూ లేచి ఇల్లంతా చూస్తారు)

యెం (నవ్వుతూ) గదిగదికీ అద్దాలు! గదిగదికి పటాలు!

కాం పటము లేకపోతే పోనీగాని- అద్దము లేకపోతే ఎట్లా? ముఖము చూసుకోడానికయినా కావాలా? అది లేనిది ఒక్క క్షణము గడవదు

స అయ్యో! అది లేకపోతే ముఖాన బొట్టుకూడా పెట్టుకోవటము కుదరదు

యెం (నవ్వుతుంది)

స అన్నిటికీ అట్లా నవ్వుతావేమిటమ్మా!

కాం నవ్వదూ మరి! తనకేమో అద్దమే అక్కర్లేదాయెను!

స ఏమీ తనకెందు కక్కర్లేదూ?

కాం (యెంకివంక చూస్తూ) చెప్పనా యెంకీ? నీరహస్యము చెప్పనా?

యెం (నవ్వుకుంది)

కాం సత్యభామాదేవిగారూ! వీళ్ళిద్దరికీ అద్దము ఎందుకండీ! అతడి కంటిపాపలో చూసుకుని ఆమె దిద్దుకుంటుంది ఆమెకంటి వెలుగులో అతడు నీడ చూసుకుంటాడు!

(నవ్వుకుంది)

యెం అదిగో! మా బావపిలుపు! పోతానండీ! దండము అమ్మగారూ! పోయివస్తా చిన్నబాబయ్యకు ముద్దులు నాకు మళ్ళీ కనబడలేదు

స ఉండవమ్మా పోదువుగాని! అయితే యెంకీ! ఎంత అదృష్టవంతురాలవు! నీదగ్గర నేర్చుకోవలసినది ఎంతో ఉన్నట్టుంది ఆ కిటుకు నాకు చెప్పవూ?

యెం (నవ్వుతూ) నా దగ్గరేముంది? నాకేం తెలుస్తుంది? నాకు తెలిసిందల్లా రెండే సంగతులు మనసు అద్దములా ఉంచుకుంటాను మా బావను గట్టిగా నమ్ముతాను నమ్మకము లేకపోతే సుఖము లేదు మరిపోయిరానా?

స వెళ్ళమ్మా వెళ్లు నీ బావతో చిరకాలం వర్ధిల్లు

కాం తాంబూలము పళ్ళు యిచ్చాను కదూ? నాయుడు చాలాసేపటినుంచీ నిలబడినట్టున్నాడు వెళ్ళమ్మా ఎప్పుడూ ఇలాగే వస్తూఉండు

యెం అట్లాగే దండమమ్మా పోయి వస్తా (వెళ్లుతుంది)

కాం పిలిచినవాళ్లంతా వస్తే ఎంతో బాగుంటుంది

స ఏం? ఇంకా ఎవరైనా రావలసి ఉందా?

కాం ఆ వటిరావమ్మగారు లేదూ - ఆవిడే రాలేదు ఆవిడకు పసుపూ కుంకుమంటే మోటు కాబోలు!

స మరి నేను పోయిరానా?

కాం (పళ్లు తాంబూలము యిచ్చి) మంచిదండీ! ఎప్పుడూ యిట్లాగే వస్తూ ఉండండి

స ఇవేళ మీ యింటికివచ్చి అనేక సంగతులు తెలుసుకున్నాను ముఖ్యంగా ఆ యెంకిని చూశాను నా మనసు చాలా ఆనందంతో నిండిపోయింది మిమ్మల్ని చూస్తే భూదేవిని చూసినట్టుగా ఉంది

కాం మీకు నాయందు అట్లాంటి భావము కలిగిందిగాని మరేం విశేషంలేదు ఏమిటో - లేచిన దగ్గర్నుంచీ - ఈ సంసారములో ఈదటమే గాని - మరోపని లేదాయెను!

స ఇంకోకటి ఎందుకండీ! ఇదే భూతల స్వర్గంలా ఉంటే! నేను వెళ్ళివస్తాను

కాం మంచిదండీ!

(సత్యభామాదేవి వెళ్లిపోతుంది. కాంతను లోపలికి వెళ్లుతుంది)


3 వ రంగము

[రాత్రి పదిగంటల తరువాత వెంకట్రావు గోరంచుధోవతీ మల్లుపరూ వేసికొని గదిలో మంచంమీద పడుకుని పొర్లుతూ ఉంటాడు]

వెంక కాంతం! కాంతం!

కాం ఆఁ వస్తున్నా చేతిలో ఉన్న పని వదలిపెట్టిరానా? (వంటయింట్లో ఉండే గట్టిగా మాట్లాడుతుంది)

వెంక రాత్రి పదిగంటలు దాటిపోయింది, నేను ఒక నిద్రపోయి లేచాను,




కాని ఎస్ట్రెలా బ్యాటరీల మీద మీ కుతూహలము లాభదాయకము అవి తక్కువ ధరగలవని, నమ్మకముగా పని చేయునని మీరు గ్రహించగలరు

ఎస్ట్రెలా బ్యాటరీలు

ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్.

బొంబాయి—మద్రాస్—ఢిల్లీ—నాగపూరు—కాన్పూరు—కలకత్తా



ఇంకా నీవు ఏ వంటయింట్లోనో మగ్గాడితే ఎలాగ?

కాం (నవ్వుతూ వస్తుంది) అయిపోయిందండీ! పొద్దున్న చేసిన జిలేబీకి చీమలు పట్టకుండా జాగ్రత్త చేస్తున్నాను మీరు మంచముమీద పడుకుని నిద్రపోతున్నారుగా!

వెం ఇంకా నీ పేరంటము కాలేదా? ముత్తైదువలు ఇంకా వస్తారా?

కాం అబ్బా! ఏమిహాస్యాయి చేస్తారండీ! అంతా వచ్చారు - వెనారు మీ స్నేహితుడి భార్య అవటిరావమ్మగారే రాలేదు

వెం అనేమిటి? ఆమె పేరును మళ్ళీ అమ్మను తగిలిస్తావేం?

కాం నాకేం తెలుసు? ఆ పేరంతా ఆవిడదేననుకున్నాను ఏమిటో మరి ఆమె పేరయినా నాకు తెలియదు ఆవిడమాత్రము రాలేదు అందరూ వచ్చారు సత్యాదేవి గారు, వెంకీకూడా వచ్చారు

వెం సత్యభామాదేవికూడా వచ్చిందా? ఏమిటి విశేషాలు అయినా?

కాం కొత్తసంగతు లేముంటాయి గాని- ఆవిడ ఆశ్చర్యపోయిందండీ?

వెం దేనికి దేనికి!!

కాం (నవ్వుతూ) ఏమిటంటే - పిల్లల తల్లి అయిన కాంతమ్మగారు వంకట్రావు గారిని ఎట్లా అగుపు ఆజ్ఞలో పెట్టుకో గలిగిందా అని!

వెం ఆ ప్రశ్న నిన్ను కాదే కాంతం అడగాల్సింది, నన్ను! అదుపూ ఆజ్ఞ ఏమిటే? వలపన్ని ఉచ్చు బిగిస్తేనూ!

కాం ఇంకా నయము! ఈమాట ఆవిడతో అన్నారు కాదు పద్మావతమ్మగారన్నదికదా 'ఇంకా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారని అనుకోవటము భ్రమ - ప్రగల్భమూను' అన్నది

వెం (ఆశ్చర్యముతో) ఏమిటే మరిద్దరిని సరించె అన్నదా? (నిట్టూర్పు విడిచి) అబ్బ! ఆమాట వింటే నే గుండెనొప్పి వస్తున్నదే!

కాం అబ్బ! అవన్నీ తలచుకోకూడదు అనారోగ్యకరమైన విషయాలను ఈ సందర్భంలో తలచుకోకండి పొద్దున్న సరిగా తిన్నారో లేదో - ఈ కాస్త జిలేబీ తిని - ఈ గ్లాసెడు పాలు వేడి వేడిగా తాగండి

వెం ఇంత రాత్రివేళ ఎందుకే కాంతం! పొద్దున్న నాకే నైవేద్యము పెట్టవుగా!

కాం అబ్బ! అది నైవేద్యము - ఇది ఫలహారము!

వెం ఇట్లా మేపి అదుపు దాటకుండా చేసుకోవాలనా? సత్యభామాదేవి గారిచేత బాగా మెప్పుపొందాలనా?

కాం నీకంటె బాగా నే మెచ్చుకున్నదిలెండి

వెం అహా!

★

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

రెండు భాగములు
ఒక్కొక్క భాగం
వెల రూ 3-8-0
పోస్టుఖర్చు ప్రత్యేకం
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.

డాన్ క్విక్ సెట్

వెల రెండురూపాయలు
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు


సంపూర్ణ శరత్ సాహిత్యం

*40 పుస్తకాలలోనూ
14 సంపుటములుగానూ...
వెలువడినాయి! వివరాలకు ....
దేశికవితామండలి, విజయవాడ 2

మీ డబ్బుకు అన్ని రేడియో బ్యాటరీలకన్న శ్రేష్ఠమైనవాటినే కొనండి!

శక్తి ఇమిడియున్నది
కొనుటకు చవుక అయినదీ
నమ్మకము గలిగినదీ
దీర్ఘకాలము పనిచేయునదీ

దీర్ఘకాలము పనిచేయుటలోనూ అనుకూలముగా పనిచేయుటలోనూ "ఎవరెడి" "మిని మాక్సు" రేడియో బ్యాటరీ వద్ద నున్నపరి పేరులేదు. ఎందువలననగా ఈ బ్యాటరీలో ప్రతి పరిమాణములోనూ మిగత బ్యాటరీలకంటే పనిచేయువటువంటి శక్తి పదార్థము ఎక్కువగా ఇముడ్చబడియున్నది. ఎదురైన పెట్టె అమర్చబడినందున వీటి పరిమాణము ఎక్కువగా మింగును. అదిగాక ఇది అత్యధికమైన శక్తి ఇవ్వగలిగినది. ఈ అద్భుతమైన బ్యాటరీని ఈ రోజేకొని మీ రేడియో పెట్టెకి వాడండి.



EVEREADY
TRADE-MARKS
MINI-MAX
ఎవరెడి మిని-మాక్సు రేడియో బ్యాటరీలు
నేషనల్ కార్బన్ తయారు

మీ డబ్బుకి ఎక్కువ విలువ
మీరిచ్చు డబ్బు శక్తి
గాని ప్యాకింగు కాదు
ఎవరెడి మిని మాక్సు రేడియో
బ్యాటరీ ఎందుకు అద్భుతమైనదో మీ
రేడియో వర్తకుని అడగండి.

NCM 3904

వనితాలోకం సీరియల్



16

ఏ అపరాధాని కయితే విచారణకర్త తనని శిక్షించాలని యెదురుచూస్తున్నాడో ఆ అపరాధాన్నే ఎంతో తెలివిగా అతడిమీదనే మోపి, మళ్ళీ అతన్నే— "మీరే చెప్పండి అపరాధం ఎవరిదంటారు? అన్యాయానికి అసలింతకీ మూలకారణం ఏమిటంటారు?" అని ప్రశ్నించింది చండి

ఈ సందర్భంలో దోషియొక్క సాహసాన్ని, చూస్తుంటే విచారణకర్త ధైర్యం సడలాల్సిందసలు కాని కోడలివల్ల ఇంత అఘాతాన్ని తిన్నా కోపిష్ఠియైన మామగారి క్రోధపుబాంబు ప్రేలలేదు కళ్ళు రెండూ ఎర్రచేసి అతడు తర్జనితో బెదిరించనూ లేదు పైగా అదివర కాకా అతడి ముఖంలో వ్యక్తమవుతున్న భావం ఆశ్చర్యంగా మారిపోయింది ఏ వ్యక్తిలో పైకి కన్పడుతున్న సాహసాన్ని శక్తినీ చూసి, తన యింటికి కోడల్నిగా తెచ్చుకున్నాడో — ఆ వ్యక్తి ఇతరుల విషయంలో ఎంత ఉద్ధతంగా ప్రవర్తించినా, తన యెదుట మాత్రం తలవంచుకునే నిలబడాల్సింది వీపుమీద కొరడా దెబ్బపడినా కళ్ళెత్తి చూడటానికి వీల్లేదు కాని ఆ వ్యక్తి తన విషయంలో కొంచెం దురుసుగా వ్యవహరించినా, తెలివైన [illegible] తన మనస్సులో గాయపడ్డ స్థానాన్ని గుర్తించి, ఇలా చేస్తుందని అత[illegible] అనుకోలేదు అంచేత అతడి ముఖంలో కోపమంతా పోయి, ఆశ్చర్యమూ, గాంభీర్యమూ వ్యక్తం కాసాగాయి

మామగారూ, కోడలూ ఇద్దరూ కొంచెంసేపు మెదలకుండా ఊరుకున్నారు ఎవరూ మాట్లాడలేదు చివరికి మామగారే ఈ నిశ్శబ్దతకు భంగం కలిగిస్తూ - గంభీరంగా అన్నాడు - "భేష్! ఆఁ నీ మాటల ధోరణిలో పడి నేనెంతవరకు మాట్లాడానో మరిచపోయాను అయినా నిన్ను మాత్రం మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను"

ఈ మాట లతడు నిజానికి నెమ్మదిగానే అన్నాడు కాని చండికి మాత్రం అవి వెటకారంతో అంటున్నట్లే వినపడ్డాయి ఆమె కళ్ళు ఎత్తి మామగారి ముఖంకేసి తీక్ష్ణంగా చూసింది

ఆమె అలా చూడగానే అతడు మరింత మెత్తగా "ఒక కథ చెపుతా విను అప్పుడుకాని నువ్వు నన్ను అర్థంచేసుకోలేవు ఓ గొప్పయోధుడున్నాడు కత్తియుద్ధంలో అతడికి సాటి అయినవాడెంటూ లేడు మరొక యోధుడెవరో వచ్చి తన అన్నగారిని నరికేసినట్లు ఒకరోజున హఠాత్తుగా వార్త వచ్చింది అతడిలో రక్తం ఉడుకెత్తింది వెంటనే కత్తి తీసుకుని ఆ భ్రాతృహంతకుడైన శత్రువును వెతుక్కుంటూ బయలుదేరాడు కొంతదూరం వెళ్ళేసరికి సోదరుడి దేహం కంటపడింది అతడు కొయ్యబారిపోయాడు ఆ దుష్టుడు ఒక్కదెబ్బతోనే సోదరుడితల నరికేసి, నడుమువరకు నిలువుగా చీల్చాడు ఆదృశ్యం చూసేసరికి అతడికోపమంతా ఏమైపోయిందో - 'ఎంత సాహసం చేశావురా దుష్టుడా!' అంటూ అతడి సాహసానికి మనస్సులో జోహార్ చేశాడు ఇప్పుడు నీ విషయంలో కూడా నా మనస్సు సరిగ్గా అలాగే ఉంది తెలిసిందా?"

కోడలు మామగారి అభిప్రాయాన్ని విని, వెంటనే జవాబిచ్చింది "కాని ఇది తాత్కాలికమైన వ్యామోహంతప్ప మరేమీ కాదనిపిస్తోంది నామనస్సుకు తర్వాత కొంచెంసేపటికల్లా ఆ యోధుడు తప్పకుండా ఆ భ్రాతృహంతకుణ్ణి శిక్షించి ఉంటాడు కాని ఇక్కడ నానోటినుంచివచ్చిన రెండు మాటలతో వ్యవహారం తేలిపోలేదు దీని తీర్పురావాలింకా"

"కాని వ్యవహారాన్ని నువ్వే అడ్డం త్రిప్పావు నీమీద ఉన్న ఫిర్యాదునే నువ్వు నామీద మోపుతున్నావాయె!'

"ఎన్నో తగవులను పరిష్కరించ[illegible] వారు తమరు ఏ ఫిర్యాదుల్లో ఎం[illegible] ఉన్నదీ, ఏ ఫిర్యాదులు తుదిపరి[illegible] మరేమవరకూ నిలబడలేవో మీరు ముం[illegible] తెలుస్తాయి తవ్వినకొద్దీ దాక్కున్న పాములు బయటపడ్డాయి అన్నట్లు - ఇలాంటి ఫిర్యాదులుకూడా మీరెన్నో వినే ఉంటారు"

"అదేమిటి?"

"ఓ ఖూనీకేసు విచారణ సాగుతోంది సాక్షుల ప్రమాణాన్ని బట్టి ఆ వ్యక్తి ఖూనీ చేసినట్లు రుజువయింది జడ్జికికూడా అదే విశ్వాసం కలిగింది, ఇంకేముంది? ఉరిశిక్ష పడి తీరుతుంది! కాని ఇంతలో ఎవరైతే ఖూనీ చేయబడ్డాడో ఆవ్యక్తే సాక్షాత్తూ కోర్టులోకివచ్చి హాజరైనాడు అందరూ తెల్లబోయారు ఒక్కనిమిషంలో కేసంతా అడ్డంగా తిరిగింది"

చండిమాటలు శ్రద్ధగా వింటున్న మామగారు కొంచెం వ్యంగ్యంగా - "ఏకేసు విచారించటానికి ఆజడ్జి కూర్చున్నాడో - ఆకేసును ఆ ఆసామీ ఎదురుతిప్ప ఆజడ్జీ మీదనే మోపలేదుగా?" అని ప్రశ్నించాడు

అత డెందుకిలా శ్లేషగా ప్రశ్నించాడో

మూలం. మణిలాల్ వంద్యోపాధ్యాయ   అనువాదం మద్దిపట్ల సూరి

అది చండి గ్రహింగకపోలేదు ఒకసారి మామగారిముఖంకేసి చూసి, "జడ్జిదోష మేమీ లేదు అసలు జరుగుతున్న వ్యవహారంతో జడ్జికి సంబంధ మేమీ లేకపోతే అతడిమీద ఎవరుమాత్రం యెందుకు ఫిర్యాదు చేస్తారు? ఎదురు తిరిగిన కేసు - అసలీకేసునంతా క్షుణ్ణంగా పరిశీలనచేసి, నిష్పాక్షికంగా విచారణచేస్తున్న వ్యక్తిమీదికే వచ్చింది - వినుంటారు? నేనిది ఒక యింగ్లీషు పుస్తకంలో చదివాను" అన్నది

యజమాని విస్తుపోతూ "ఏమిటిది?" అని ప్రశ్నించాడు.

చండి మామగారిముఖంకేసి నింగుగా చూస్తూ చెప్పసాగింది. "ఆదేశంలో ఒక శ్రీమంతుల యింటిబిడ్డ మారుపేరు చెప్పి మోసగించి తన కాలేజీలో అమ్మాయి శీలాన్ని నష్టపరిచి, ఆమెతో ఓ యేడాది కాపురంకూడా చేసి, తర్వాత చల్లగా జారుకున్నాడు గురదృష్టవశాత్తూ - ఆమె ఆ పాపమార్గానే పడిపోయింది ఇరవై సంవత్సరాలతర్వాత ఆ స్త్రీయే ఒక ఖూనీ కేసులో ముద్దాయిని అయి బోనులోకి వచ్చి నిలబడింది జడ్జి ఆమె ముఖాన్ని చూసి, ఆమె చక్కగా చదువుకున్న స్త్రీ అని గ్రహించి 'ఈపని ఎందుకు చేశావునువ్వు?' అని ప్రశ్నించాడు. అప్పుడామె తన పూర్వగాథంతా బయటపెట్టి 'నా యీఅధఃపతనానికి మూలకారకుడు ఆ వంచకుడు మీరు న్యాయాధిపతులు నన్ను విచారించి శిక్షించటానికి కూర్చున్నారు కాని నేను యెవరిమీద అభియోగం తెస్తున్నానో అతడెక్కడ దాక్కొనిఉన్నా సరే - అతణ్ణికూడాపట్టి తీసుకొచ్చి విచారించటం తమ కర్తవ్యంకాదా?' అని అడిగింది"

యజమాని కుతూహలంతో - "నిజమే ఆమె ధలేయువతి అయితే అప్పుడు జడ్జి ఏంచేశాడు మరి?" అని అడిగాడు

"ఆ వంచకుడి పేరేదో చెప్పమన్నాడు. ఆమె అతడి అసలుపేరు చెప్పింది దొంగపేరూ చెప్పింది అప్పుడు జడ్జి ఆ స్త్రీకేసి ఆదుర్దాగా చూస్తూ 'అప్పుడు నీ పేరు యిదేనా?' అని అడిగాడు. ఆ సంఘటన జరిగాక ఆమెకూడా పేరు మార్చుకుంది. అతడలా అడగగానే ఆమె తన నిజమైన పేరు చెప్పింది. వెంటనే జడ్జిచేతిలోని కలం కొస్తా జారిపోయింది.

వెంటనే అతడు కుర్చీలోంచి లేచి, 'నేనే ఆ వంచకుణ్ణి. అయినా ఇంకా నేనే ఈ కేసు విచారించాలనేట్లయితే ఈ న్యాయాధిపతి ఆసనం కళంకిత మవుతుంది' అన్నాడు:

"అలాగా? ఆతరువాత వాళ్ళేమయినారు?" అని ఆవేగంతో ప్రశ్నించాడతడు.

"ఆ స్త్రీకి ఉరిశిక్షయితే పడలేదు కాని జైలుమాత్రం తప్పలేదు జడ్జి మాత్రం తన సర్వస్వాన్నీ ధర్మంచేసి, పాప ప్రాయశ్చిత్తంచేసుకోటానికి ఫాదిరీలలో చేరాడు"

మామగారు కోడలి ముఖంలోకి చూస్తూ "నువ్వు చాలా చదివినట్లున్నావే అమ్మాయీ!" అన్నాడు

చండి తలవంచుకుంది సమాధాన మేమీ చెప్పలేదు

"అయితే నీకు ఇంగ్లీషు కూడా వచ్చునన్నమాట?"

"మా తాతగారికి చాలా భాషలు తెలుసు ఆయన ఇంగ్లీషులో కూడా విద్వాంసుడే నాకు అబ్బిన విద్య ఏ కాస్తయినా ఉన్నదంటే - అదంతా ఆయనగారి శిక్షణే"

మామగారు దీర్ఘంగా నిటూర్చి, 'ఇంగ్లీషులో కూడా నీకింత ప్రతిభ ఉన్నదని తెలియదు నాకు" అన్నాడు.

మామగారి మాటలు చండి చెవులకు కటువుగానే విన్పించాయి కాని ఇంక ఈ విషయమై సంభాషణ పెంచకుండా, ఈ ప్రసంగాన్ని మార్చాలనే ఉద్దేశంతో "అయితే ఇంక యేమిటి తమ ఆజ్ఞ మామగారూ?" అని అడిగింది

చండి లోపల్లోప లేదో క్షోభపడుతున్నట్లు ఆమె ముఖం చూసి, మామగారు హరినారాయణబాబు గ్రహించి చటుక్కున కంఠస్వరం మార్చి ఇలా అన్నారు:

"అసలు వ్యవహారం ఇంతవర కేమీ కాలేదు మధ్యలో కొంత అనవసరప్రసక్తి వచ్చి కాలం వృధాగా గడిచిపోయింది ఈ 'పాయింట్స్' అన్నీ చూపితే నీ మీద ఉన్న అభియోగం అడుగున పడుతుం దనుకున్నావేమో! నీ మాటల ధోరణిలో పడిపోయి నేనేమీ మరిచిపోలేదు నువ్వు చెప్పే మాటలకు చెవి ఒగ్గానని విచారణ చెయ్యవలసిన నా కర్తవ్యాన్ని నేను మరిచిపోయి ఉంటానని నువ్వు భావిస్తే అది నీ పొరపాటు"

మామగారి మాటలు చండి కెంతో కష్టం కలిగించినట్లు ముఖం చూస్తేనే తెలుస్తోంది. అయినా మెరుపుతీగెలాంటి చిరునవ్వొకటినవ్వి, "ఇంతసేపయినాక నా విషయంలో మీకు కలిగిన స్థిరాభిప్రాయం ఇదేనా మామగారూ?" అని అడిగింది

"ఆఁ. అదే అయితే - అది అన్యాయమని అంటావా నువ్వు?"

"ఇలా మీతో నేను వాదోపవాదాలకు దిగటం అన్యాయమని నా ఉద్దేశ్యం. నామీద మీరెగుబ తీసుకురాబడిన అభియోగాన్ని అంగీకరిస్తున్నాను నేను. మీరు నన్ను శిక్షించవచ్చు"

"మరి నువ్వు నాయెదుటే నామీద తీసుకొచ్చినఅభియోగంమాట? అదేమవుతుంది?"

"నేను దాన్ని ఉపసంహరించుకుంటున్నాను"

"అలా వీల్లేదు నాకు విరుద్ధంగా నువ్వు అన్న మాటలను నువ్వు రుజువు చెయ్యాల్సిందే అలా చెయ్యలేనినాడు ఇంటిల్లిపాది అందరియెదుటా నిలబడి లెంపలు వాయించుకుని, నువ్వు అన్యాయం చేసినట్లు, అబద్ధమాడినట్లు అంగీకరించి తీరాలి"

"అలాచేస్తే ఒకవిధంగా నేను అబద్ధమాడినట్లే అవుతుంది కాని మీరు ఈపని మాత్రం నామీద పెట్టవద్దు. నేను చెప్పిన వాటిల్లో అబద్ధాలేవి లేవన్న సంగతి నాకూ తెలుసు - మీకూ తెలుసు"

"నాకు తెలుసా?"

"ఆఁ తెలుసు తమకు - తమరు అనవసరంగా ఉత్తేజితు లవుతున్నారు కాని పెక్కటి సంగతులన్నీ పూర్తిగా మరిచిపోయారా? రెండేళ్ళబిడ్డను మీ చేతుల్లో అప్పగించారు అత్తగారు - ఆమె ఫొటో ఇప్పటికీ ఈ ఇంట్లో ప్రకాశమానంగానే ఉంది - ఆమె స్వర్గస్థురాలైంది..."

"ఆఁ. నువ్వన్న మాటలు ఒప్పుకుంటాను. ఈ సంగతి ఈ యెస్టేట్ యెస్టేటంతటికీ తెలుసు దానివల్ల వచ్చిందేముంది?"

"ఆమె పోయేటప్పుడు - తన బిడ్డకు ఏలోపం రాకుండా ఎప్పుడూ మీరు కనిపెట్టి ఉండాలని, తల్లిలేనిబిడ్డ అని అనాదరణ చెయ్యవద్దని - మీతో విన్నవించారు. అందుకు మీరు సరేనన్నారు"

"అయిఉండొచ్చు కాని ఈ సంగతులన్నీ ఇవాళ పైకి తీసుకురావటంలో అర్థమేమిటి? అసలు నీకీసంగతులన్నీ ఎలా తెలిశాయి?"

"కులవధువు మర్యాద నిచ్చి నన్ను ఈ యింటికి తీసుకువచ్చారు గనుక — నేను ఇక్కడి విషయాలన్నీ తెలుసుకోవాల్సిన అవసరం ఏర్పడింది మామగారూ! అవన్నీ తెలుసుకున్నాను కనుకనే ఇవాళ మీ ముందు ముఖమెత్తి మాట్లాడటానికి సాహసించగలిగాను మా అత్తగారి మరణశయ్య మీద కూర్చుని మీరు చేసిన మూడు వాగ్దానాల్లో ఒక్కటీ చెల్లించలేదు"

హరినారాయణబాబు కోడలికేసి తీక్షంగా చూస్తూ - వెటకారంగా—

★ స్వయంసిద్ధ ★

"మాతృవిహీనుడైన ఆ రెండేళ్ళ శిశువే ఇప్పుడు యౌవనదశకు వచ్చి ఉన్నాడు వాడి చెయ్యి పట్టుకునే ఈ యింటికి కులవధువుగా రాగలిగిన అధికారం నీకు దక్కింది" అన్నాడు

మామగారి వెటకారానికి చండి ఏమాత్రం వెనుదీయకుండా దృఢకంఠంతో "మీరు ఆ బిడ్డని పెంచి పెద్దవాణ్ణి చేశారు అంతవరకు ఆ గౌరవం మీకు దక్కుతుంది లెండి" అని మళ్ళీ యేమనుకుందో క్షణంలో కంఠస్వరాన్ని కోమలంగా మార్చుకుని "పోషణ అదీ యేమీ చెయ్యకపోయినా తోటలో పెరిగే వృక్షాలతోపాటు పెరిగే చెట్లు కూడా ఒకటి రెండు ఉండవచ్చు. కాని వాటిని అలా పెరగనీయటం ఏమి శ్రేయస్కరం? వాటివల్ల ప్రయోజనం ఏముంటుంది?" అని అడిగింది

వృద్ధుడీసారి ఇంకేం మాట్లాడలేకపోయాడు మాటమీద మాట కదిలి ఎక్కడెక్కడి సంగతులు బయటికి వచ్చాయి! అతను ఆశ్చర్యంతో కొయ్యబారిపోయినట్లయి, ఆమె ముఖంకేసి చూస్తూ ఊరుకున్నాడు ఈ మాటకు సమాధానం ఏం చెప్పాలో అతడికి వెంటనే స్ఫురించలేదు

మామగారు మాట్లాడకపోవటం చూసి, [illegible] మళ్ళీ అన్నది "వయస్సుకు అనుగుణంగా ఆ బిడ్డని పెరగనిచ్చారు. పెరగనీయకుండా అణచిపెట్టి ఉంచటానికి వీల్లేదు కనుక కాని మిగతా అన్ని విషయాల్లోనూ అతణ్ణి అణచిపెట్టే ఉంచారు. ఇంత పెద్ద జమీందారీ [illegible]క్కడ ఏం జరిగినా అంతా మీ ముఖదర్పణంలో కన్పిస్తుంది, కాని ఇంట్లో ఉన్న ఈ శిశువు మీదికి దృష్టిని పోనీయటానికి మాత్రం అవకాశం చిక్కలేదు మీకు"

జమీందారు విచలితుడైపోయి, "నువ్వు ఈ మాటలన్నీ నన్నే అడగటానికి సాహసిస్తున్నావా?" అని గద్దించాడు

చండి తాను అనదలచుకున్న మాటల్ని నొక్కి నొక్కి గట్టిగానే అన్నది "యథార్థమైన సంగతులు చెప్పేటప్పుడు సాహసానికేం లోటులేదు మామగారూ! నేను చెప్తున్న సంగతులు మీకు రుచించకపోవచ్చు కాని అన్నీ యథార్థాలే. మాతృవిహీనుడైన శిశువు యేడుపు మీరు సహించలేకపోయారు నెలజీతాలకి కుదిర్చిన దాసీవాళ్ళ చేతుల్లో ఆ శిశువును అప్పగించారు మీరు. వాళ్ళు బస్తీలనుంచి వచ్చినవాళ్ళు పసిపిల్లల్ని ఏడవకుండా ఉంచేట్లు చేసే మందులు తెలుసు వాళ్ళకి శిశువు యేడుపు ఇంక మీ చెవిని పడలేదు మీరు సంతోషించారు కాని జాముజాముకీ ఆ శిశువుచేత విషాన్ని మింగింపచేసి నిద్రపుచ్చేవాళ్ళు ఆ విషయం మీ రెన్నడైనా విచారించి తెలుసుకున్నారా?"

"విషం మింగించి నిద్రపుచ్చారా?"

"పాలలో కొంచెం నల్లమందు కలిపి తాగిస్తే పిల్లలు సహజంగానే నిద్రపోతారు వాళ్ళనింక సముదాయించవలసిన పనిలేదు ఇలా ఒకొక్క యేడే దాసీవాళ్ళ ఆదరణలో ఉండటంవల్ల ఆ శిశువు బుద్ధి వికసించకుండా మొద్దుబారిపోయింది"

చండి అశ్రుతపూర్వమైన ఈ సంగతులు చెప్పటంతో – వెనక జరిగిన విషయాలన్నీ జమీందారు స్మృతిలో సాక్ష్యం చేశాయి మనస్సులో చెలరేగిన విక్షోభాన్ని అణచిపెట్టుకుని, "నువ్విప్పుడు చెప్పిన ఈ సంగతులన్నీ యెవరికీ తెలియవమ్మా! నామటుకు నాకు తెలియవు నీకెక్కడానికే " అంటూ ఏదో అడగబోయాడు

మనస్సు కలత చెందివుండటంమూలంగా అతడా ప్రశ్న పూర్తిచెయ్యలేకపోయాడు వధువే ఆ మాటను అందుకుని సమాధానం చెప్పింది "నేను ఒక్కతెనే కాదండీ ఆ పనిచేసినవాళ్ళలో వాళ్ళలో రాఖాలీ అనే దాసీ ఇక్కడినుంచి వెళ్ళిపోయింది క్షేమీ చచ్చిపోయింది నిస్తారిణి ఒక్కతె మాత్రమే బ్రతికుంది పక్షవాతంతో మూలపడి ఉంది దానికి రోజులు నిండుతున్నాయి దాన్ని పిలిచి అడిగితే అన్ని సంగతులూ తెలుస్తాయి

హరినారాయణబాబు చండి ముఖంకేసి ఆశ్చర్యంగా చూస్తూ "నువ్వు ఇక్కడికి వచ్చి అప్పుడే ఈ సంగతులన్నీ తెలుసుకున్నావు కాని ఇన్నేళ్ళనుంచి నేనెప్పుడూ ఈ సంగతులు ఎవరినోటా వినలేదు" అన్నాడు

చండి ఈసారి నవ్వుతూ "మీకీ సంగతులేవీ తెలియవు నిజమే అది. కాని దీనివల్ల మీకు వచ్చే అపవాదును మాత్రం త్రోసిరాజనలేరు, మీ జమీందారీలో ఉన్న వేలకొలది ప్రజల యిళ్ళలో ఏమేమి జరుగుతున్నదీ కనిపెట్టి ఉంటారు మీరు ఆ విషయంలో మీది చాలా తీవ్రదృష్టి అందుకని మిమ్మల్ని అందరూ మెచ్చుకుంటూ ఉంటారు కాని మీ యింట్లో జరిగిన ఈ అత్యాచారానికి సంబంధించిన సంగతిని మాత్రం తెలుసుకోలేకపోయారు! అందుకనే మీతో చెప్పటానికి సాహసించాను నేను మీ ప్రవర్తనవల్ల వారు వంచితులయినారు ఇంక మీరే చెప్పండి నేనివన్నీ చెప్పటం అన్యాయమంటారా?"

హరినారాయణబాబు చండి ఉజ్జ్వల ముఖంకేసి చాటుగా చూస్తూ ఈ సంగతులన్నీ విన్నాక తర్వాత చూపులు మరల్చుకుని నిశ్శబ్దంగా మనస్సులో ఏవేవో ఆలోచించుకున్నాడు ముఖంలో గాంభీర్యం ప్రస్ఫుటమవుతోంది దాంతోపాటు అతడి కంఠస్వరం విచిత్రంగా మారిపోయింది "న్యాయాన్యాయ విచారణ తర్వాత జరుగుతుందిలే కాని ముందు నీ తూణీరంలో ఉన్న బాణాలన్నిటినీ తీసి ప్రయోగించు నామీద!" అన్నాడు

మామగారి మాటలు ఆమెకి నిజంగా బాణాలలాగానే గుచ్చుకుని బాధించాయి కాని ముఖంలో ఆ క్లేశాన్ని మాత్రం కనపడనీయకుండా పైకి కొంచెం మామూలుగా నవ్వి "తమరు గురుతుల్యులు తమరు ఆదేశించారు కనుక నా తూణీరాన్ని ఖాళీ చేస్తాను కాని దానివల్ల ఇప్పుడొచ్చే ప్రయోజనం ఏముంది?" అన్నది

"తప్పకుండా ఉంటుంది ముందు విషయాన్ని పరిష్కరించాక మిగిలిన [illegible]తులన్నీ దీనినుంచి తప్పించుకుని [illegible] పడటమనేది నీకూ ఉండదు నా[illegible] ఉండదు"

చండి మామగారు అన్న చివరి మాటలకు ఊతం యిస్తూ "భగవంతుడి రాజ్యంలో చేసిన పనికి అందరూ సంజాయిషీ చెప్పుకోవాల్సిందే తప్పించుకోవటం ఏముందీ! అందనా తప్పు చేస్తే అంతా పేరుకుని ఎప్పుడో ఒకప్పుడు మనల్ని చుట్టుముట్టి బాధిస్తుంది అందుచేతనే ఎన్నో సంవత్సరాలనుంచి మూలబడి ఉన్న సంగతులన్నీ ఇప్పుడు బయటికొచ్చాయి వీటినుంచి సులభంగా తప్పించుకునేందుకు ఉపాయం లేదు కాని ఇదికారణంగా మనస్సుకు పెద్ద అఘాతం తగులుతుందేమో అని భయంగా ఉంది" అన్నది

ఆమె మాటలు నిజానికి హరినారాయణబాబు సహనాన్ని లుప్తపరిచాయి అయినా చివరివరకూ వినాలనే కుతూహలంమాత్రం అతణ్ణి తొందరపెట్టసాగింది. చండి చెప్పేది పూర్తికాగానే అతడు తన మనస్సులోని భావాన్ని వెటకారపు ధోరణిలో వెల్లడించాడు "నాకెక్కడి అఘాతం

తగిలిపోతుందో అన్న దిగులే నీకెప్పుడు ఎక్కువగా పట్టుకున్న దనుకుంటా ఇది పంజాబీ సభ్యతలక్షణ మనుకుంటాను ”

చండి తల పైకెత్తి రూక్షంగా “మీరీ మాట ఇప్పుడెందుకన్నట్లు మామగారూ?” అని ప్రశ్నించింది

తన మాటలు చండిని బాగా ఆఘాతపరిచాయని గ్రహించగానే హరినారాయణబాబు మరింత గంభీరుడై “వారు ఒక చేత్తో కంగం- ఒక చేత్తో కాఖ్నా పట్టుకుని, లోకులతో మర్యాదగా మాట్లాడతారని విన్నాలే” అన్నాడు

చండి వెంటనే దృఢస్వరంతో సమాధానమిచ్చింది “మీరు అన్నమాట ఇచ్చి పుచ్చుకునే వ్యాపార విషయాల్లో అయితే చెలుబాటు కావొచ్చు వడ్డీ వ్యాపారం చేసేవాళ్లని అలా అనవచ్చు కాని ఇచ్చి పుచ్చుకునే విషయాలమీద కాదు మన కిప్పుడొచ్చిన ప్రస్తావన అదీకాక నేను ఇచ్చిన దానవయితే మీయెదుట నిలబడి మాట్లాడే దాన్ని కాను”

జమీందారు ఈసారి చటుక్కున ఉత్తేజితుడై బిగ్గరగా - “నీమాటలలో నువ్వే పట్టుబడ్డావిప్పుడు ఇంతకుముందే అంచనాలనుగురించి నీ నోటిమీదుగా విన్నాను ఇచ్చి పుచ్చుకోవటాలనుగురించే ఈజంజాటమంతా కాని నువ్వు ఋణదాత్రివిలాగానే నాయెదుట నిలబడ్డావు రావలసినదాన్ని రాబట్టుకోటానికి” అన్నాడు

చండి ఏమాత్రం విచలితురాలు కాకుండా “సరే, అయితే మీమాట నే ఒప్పుకుంటాను కాని ఒక్క విషయం తెలుసుకోవాలనుకుంటున్నాను - కోప్పడవద్దు మీరు ఇంతవరకు ఋణపడి ఉన్నదాన్ని తీర్చగలరా అసలు?” అని అడిగింది

ఆమె అడిగిన ఈ ప్రశ్నకతడు స్తబ్ధుడై - కొన్ని క్షణాలపాటు ఉత్సాహదీప్తమైన ఆమెముఖం కేసి చూసిచూసి, చివరకు మెల్లిగా “ఏం కావాలని నీకోరిక?” అని అడిగాడు

“ఇందులో కోరటానికేముంది? అలాంటిదేమయినా ఉన్నట్లయితే - ముందుగానే - కోడల్ని అయిన అధికారంతోనే - అడిగి ఉండేదాన్ని కాని ఇప్పుడు కోరటం వృథా ఎందుకనంటే ఈ ఋణాన్ని తీర్చగల సామర్థ్యం లేదు మీకు” అన్నది చండి ఉద్దీప్తకంఠంతో.

“నాకు సామర్థ్యం లేదూ?” అని అడిగాడు మామగారు కర్కశకంఠంతో

“లేదు మామగారూ! లేదు” అన్నది చండి తాపీగా.

మామగారు కొంచెం తగ్గి వచ్చి “నా ఎదుటే నువ్వీమాట బాహాటంగా అనేస్తున్నావా?” అన్నాడు

మామగారి ఈమాటకు చండి విస్పష్టంగా చెప్పింది జవాబు - “నాచేతనే చెప్పించ తలచుకున్నారా మీరు? నా దోషమేముంది చెప్పండి? మీరు నిజంగా తీర్చగలరా? మీకు డబ్బు కేమీ లోటు లేదు రాజైశ్వర్యం మీద తమకున్న శక్తి- ప్రతిపత్తి గొప్పది అయినా మీ కుమారుడి కీ స్థితి ఎందుకు దాపురించింది? చదువు అంటలేదు సాహచర్యంవల్ల రాదగిన విజ్ఞానమయినా రాలేదు బాహ్య ప్రపంచంతో పరిచయాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశాన్నయినా కల్గించలేదు కుమారుడి సంగతంతా కప్పిపుచ్చి కేవలం మీ జమీందారీ పటాటోపంతో అమాయకుడైన మా నాన్న చేత అవునని ఒప్పందం చేయించుకున్నారు మా నాన్న తెలుసుకోలేకపోయినా నేను మాత్రం గ్రహించాను మీరు నన్ను ఎలా వంచించిందీ నాకు ఎంత ఋణపడి వున్నదీ మీ మనస్సుకు మీకూ తెలుసు నా యీ నష్టాన్ని మీ జమీందారీతో - మీరు కూడబెట్టుకున్న ధనంతో, మీకున్న శక్తిసామర్థ్యాలతో, పలుకుబడితో తీర్చగలరా?”

జమీందారు స్థైర్యాన్ని కోల్పోయి, “నువ్వు నీ నోటికి వచ్చినట్లు - నీ యిష్టం వచ్చినట్లు మాట్లాడేస్తున్నావమ్మాయీ ఆడదాని కింత ఓటినాలిక ఉండటం మంచిది కాదు” అన్నాడు

చండి ఉత్సాహం ఉద్వేలంగా ఉంది మామగారు అడ్డురావటాన్ని పట్టించుకోకుండానే తన ధోరణిలో తాను చెప్పుకుపోసాగింది “అయితే దయఉంచి మీరొకసారి ఈ గదిలోకి రండి అక్కడ మా అత్తగారి ఫొటో ఇప్పటికీ ప్రకాశవంతంగా గోడకి తగిల్చేవుంది మీరొక్కసారి ఆమె ఫొటోకేసి చూస్తే సరిగ్గా ఈ ప్రశ్న మీ మనస్సుకు తట్టుతుంది పిల్లవాని విషయంలో అశ్రద్ధ వహించి, మీరు ఆ సాధ్వి అంతిమవాంఛనుకూడా నిర్లక్ష్యం చేశారు - ఇహ నిప్పుడు దానికి ప్రతీకారం ఏమీ చెయ్యలేరు- ఈ సంగతి మీరు ఒప్పుకోక తప్పదు ”

స్వర్గస్థురాలైన సహధర్మచారిణి ప్రసక్తి రావటంతో చటుక్కున ఉలిక్కిపడ్డాడు హరినారాయణబాబు గడిచిన పాతసంగతులెన్నో అతడి స్మృతిపథంలోకి రాసాగాయి అతడి కళ్లు రెండూ చెమ్మగిలాయి దుఃఖంతో గొంతుకూడా పట్టుకుపోయింది.

మామగారిపరిస్థితి గ్రహించికూడా, చండి తాను విసరదలచిన బాణాలు విసరటం మానలేదు కొంచెంసేపుమాత్రం మాట్లాడకుండా ఊరుకుని మళ్ళీ - “మీ అబ్బాయికూడా ఈ విషయంలో ఏదైనా అభిమానపడి మీతో -”

కొడుకుమాటరాగానే నిశ్శబ్దంగా ఉన్న మేఘాలను చీల్చుకుని పిడుగు బయటికి వెడలినట్లయింది “మా అబ్బాయా? అంటే నీభర్త! వాడికికూడా అభిమానం అనేది ఒకటుందా అని అసలు? నా ఉద్దేశం ఏమిటంటే భగవంతుడు వాడిబుర్రనిండా మట్టిపెట్టి - వాడిని ఈ వంశంలో పుట్టేటు చేశాడు. ఆ అసారమైన పదార్థమంతా ఈలోపుగా నీ స్పర్శతో సారవంతమైపోయిందాయేం?” అన్నాడతడు .

తన భర్తవిషయంలో పూజనీయుడైన మామగారి అభిప్రాయాన్ని విన్నేసరికి చండికి మనస్సులో చెడ్డకోపం వచ్చింది అయినా ఆకోపాన్ని వెల్లడించకుండా అవిచలితధైర్యంతో - సహజమైన ధోరణిలో మాట్లాడింది -

“నిజంగా భగవంతుడు కోపించి, పనికిమాలినవారినిగా ఈలోకంలో సృష్టించిన వారిని యెవరుమాత్రం ఏం చెయ్యగలరు? గుడ్డివాళ్లుగా, కుంటివాళ్లుగా, మూగవాళ్లుగా పుట్టినవాళ్లని ఎవరూ మామూలు మనుషులుగా మార్చలేరు నేనూ సామాన్య మనిషినే నా శక్తి యెంత! అః అయినా ఈమాటమాత్రం ఒప్పుకోకుండా ఉండలేను వారిభ్రమనుమాత్రం పోగొట్టాను నేను అంచేత తన బుర్రలో భగవంతుడు మట్టిపెట్టలేదని ఇంట్లో ఉన్న బాధ్యతగల పెద్దలే పట్టిపెట్టారని వారు తెలుసుకోగలిగారు”

“అదెలా?”

“ ముందుగానే చెప్పానుగా మీకు - మొదట్లో పరిచారికలు జరిపిన అత్యాచారాలసంగతి ఆతర్వాత వయసువస్తున్నకొద్దీ స్వార్థపరుల అత్యాచారాలు ఆరంభమయినాయి”

“స్వార్థపరుల అత్యాచారాలా? ఎవర్ని ఉద్దేశించి నువ్వు ఈమాటలంటున్నావో చెప్పు”

“మీ రింకా మనస్సులో ఊహించుకోలేదా మామగారూ! ఆవిషయం నేనింకా స్పష్టపరచి చెప్పాలా?”

“అయితే నీ ఫిర్యాదు కేవలం పరిచారికలమీద మాత్రమే కాదు మరి కొంతమంది మీదకూడా ఉన్నదన్నమాట! అయితే ఇంతకీ కుర్రవాడు పెద్దవాడవుతున్నకొద్దీ, కుట్రపన్ని వాణ్ణి అప్రయోజకుణ్ణిగా

★ స్వయంసిద్ధ ★

తయారుచేశారనే, నీ అసత్యారోపణను నన్ను నమ్మమంటావు?"

"నమ్మండి, నమ్మకపోండి- మీ యిష్టం కాని మాట వచ్చినప్పుడు-అది యధార్థమని నాకు తెలిసినప్పుడు - దాన్ని నేను దాచటం ఎందుకు చెప్పండి"

"వాణ్ణి అప్రయోజకుణ్ణిగా జమ కట్టినందుకు పుట్టదారులకు వచ్చే లాభం?"

"ఈ ప్రశ్న అడగటం అనవసరం మామగారూ! కుమారుడు తెలివితక్కువవాడయితే, పెద్దవాడయినంత మాత్రాన సింహాసనం యెక్కలేడనీ - అతడు తమ్ముడి మోచేతికింది నీళ్లు తాగవలసినవాడేనని మీ జమీందారీలో ఉన్న మామూలు ప్రజలందరికీ కూడా తెలుసు"

కోడలింత నిర్భయంగా ఈ మాటలనటం విని, వృద్ధుడు ఆవేశంతో పడకకుర్చీ చేతిమీద గట్టిగా గుద్దుతూ "ఆఁ! ఆ! నువ్వు నా జమీందారీని భిన్నాభిన్నం చేయటానికి, గంగూలీ కుటుంబాన్ని గంగలో కలపటానికి వచ్చావా యేం!" అన్నాడు

కోడలు తొణక్కుండా "కాదు మామగారూ! నేను మీ భ్రమను పోగొట్టటానికని ఇన్ని తిప్పలు పడుతున్నాను"అన్నది

"నిజమే! కాని వాడి కాదు భ్రమ! వాడసలు జడుడిలాగానే జన్మించాడు వాడికి బుర్రలో తెలివితేటల నేవి లేనేలేవు వాడే నాటికీ గడితేరేవాడు కాదు ఎంతోమంది దిగ్గజాలవంటి పండితులు - వాడికి చదువు చెప్పే భారం వహించి చివరకు ఈ మాట చెప్పేసి వెళ్ళిపోయారు"

"ఏ కారణంవల్లనయినా కావొచ్చు వాళ్లు కూడా ఆయనవిషయంలో పొరపాటు పడ్డారనే చెప్పాలి"

"నేను తండ్రిని, నేను పొరబడ్డాను-సరే కాని యేమిటా దండిగా జీతాలు పుచ్చుకునేవాళ్లు వాడికి చదువు చెప్పటానికి అనేకవిధాల ప్రయత్నించినవాళ్లు-వాళ్ళూ పొరబడ్డారనే అంటావు అయితే మరి నిన్నగాక మొన్న వచ్చిన నువ్వెనా వాణ్ణి సరీగ్గా అర్థంచేసుకుంది?"

చండి మాట్లాడకుండా తలవాల్చుకుంది కాని ఆమె ముఖంలోమాత్రం స్థైర్య లక్షణాలు ఇంకా విశదంగా కన్పిస్తున్నాయి హరినారాయణబాబు కోరచూపుతో అది గమనించి, "అయితే కుర్రవాడి బుర్రలో లోపమేమీ లేదు—మేమే వాణ్ణి పనికిమాలిన వాణ్ణిగా భావిస్తూ వచ్చాం - అనేది నువ్వు నాకు గట్టిగా తెలియచెప్పాలనుకుంటున్నావనుకుంటూ అంతేనా?"

"నేను చెప్పేదేదో ముందుగానే చెప్పేశానండీ!" అన్నది చండి స్పష్టంగా

"నువ్వేవో చాలాచాలా చెప్పావమ్మాయీ! కాని ఒకమాటకీ - ఒకమాటకీ సంబంధం అతకనప్పుడు - ఏ మాటమీద ఆధారపడాలి? నువ్వు మొన్నలో - నేను నకిలీవస్తువును చూపి నిన్ను వంచించానన్నావు!"

"నకిలీసరుకని మీకు తెలిసే చలామణీ చేశారు. ఇప్పటికి మీకది నకిలీసరుకనే గట్టినమ్మకం"

"పోనీ నీమాటే ఒప్పుకుంటాను - కాని మళ్ళీ నీ నోటిమీదుగానే అది నకిలీదికాదు సిసలైన వస్తువే అనీ విన్నాను ఇంతకీ ఇప్పుడు నువ్వంటున్నదేదీ ఈ మాటల్లో?"

విచక్షణుడైన మామగారు - తన మాటలలోని లోపాన్ని పట్టుకునే - తనమీద బ్రహ్మాస్త్రం ప్రయోగించబోతున్నాడనీ - అది వ్యర్థమయేది కాదనీ చండి గ్రహించింది తాను ఎందుకైతే మామగారిని సమాధానపరిచేందుకు సాహసించిందో అది తన చివరిమాటలతోనే అఘాస్త్రమైపోతోంది కాని ఆమె అసాధారణమైన తెలివి ఉపయోగించి - ఆ రెండు మాటలనీ సమన్వయపరచ చూసింది. ఏమాత్రం ఉత్తేజితురాలు కాకుండా మామూలు ధోరణిలోనే - "మీరు బంగారం అని చెప్పి ఇత్తడిని చలామణీ చేశారన్న సంగతి పెళ్ళినాడే అందరూ గ్రహించారు మామగారూ! నేను వాళ్ళ భ్రాంతిని పోగొట్టాను లేకపోతే అక్కడే యేదో పెద్ద గందరగోళం జరిగేది"

"అలాగా!"

"మా తాతగారి ఆశీర్వాదబలిమివల్ల నేను పెళ్ళినాడే - మీరు నన్ను వంచించ ప్రయత్నించారు కాని, వంచించలేకపోయారు అది అసలైన మేలిమిబంగారమేనని రేపో మాపో అందరికీ తెలిసిపోతుంది అందులో ఇంకేం గొడవలేదు నేను ఫిర్యాదు చెయ్యవలసిన అవసరమూ లేదు మీరు నాకేమిచ్చారో మీకు తెలుసు ఏ మాలోచించుకుని ఇచ్చారో నేనది గ్రహించాను కాని నేను గాందినకేమిటి? అన్న ప్రశ్నమాత్రం మీరెన్నడూ అడగలేదు నన్ను"

అతడు కోడలి ముఖంకేసి కొంచెంసేపు చూసి, "ఆ బంగారు కొరడా నేను ఏ ఉద్దేశంతో ఇచ్చానంటావ్ నీకు?" అని అడిగాడు వెంటనే

"ఇక్కడే మీరు పొరపాటు పడ్డారండీ! అందుకనే ఈ ఇంటికి వచ్చినప్పట్నుంచీ ఆ స్వర్ణగార్దభం యెవరో గ్రహించటం పెద్ద సమస్య అయింది నాకు"

"అయితే ఆ నీసమస్యను నివారణుడు తీర్చేకాడన్నమాట! నువ్వు ఇక్కడే పెద్ద పొరపాటుపడ్డావు అమ్మాయీ నివారణుడు స్వర్ణగార్దభంకాదు స్వర్ణసింహం!"

చండి నవ్వుతూ "సింహపుదర్మం కప్పుకున్న ఒక గాడిద వనరాజ్యాన్ని కూడా కొన్నాళ్ళు ఏలింది మామగారూ! అయితే ఆమోసం యెన్నాళ్లో చలామణీకాలేదు ఈకథ మీరూ తప్పకుండా వినేఉంటారు" అన్నది

చటుక్కున కోపం వచ్చేసింది జమీందారుకి "అయితే మరి నీ యధార్థమైన సింహం యెక్కడ? గంటసేపటినుంచీ నాతో వాదనేసుకుని కూర్చున్నావ్. బయటదర్వాజాదగ్గిర నేను పహరా పెట్టి రాకపోయినట్లయితే ఇంగ్లీషువాళ్లంతా ఇక్కడికి పరుగెత్తుకువచ్చేవాళ్లే! కాని ఆ సింహం తాలూకు చడీ చప్పుడూ ఎక్కడా లేదు - తన గుహలో పడుకుని నిద్దరోతోందా? లేక తోక ముడుచుకునిపోయిందా? అది నివారణుడే అయినట్లయితే - "

మామగారిమాట పూర్తికానీయకుండానే చండి నిస్సంకోచంగా "నివారణునికీ - వారికీ ఉన్న భేదం ఇక్కడే" అనేసింది

కోపంతో రుసరుసలాడుతూ కోడలి ముఖంకేసి నిప్పులు కక్కుతూ చూశాడు మామగారు. అతడి ఈ భయంకరమైనదృష్టికి తట్టుకుని అతడి మాటలను ఖండించగల సాహసం సాధారణంగా ఎవరికీ ఉండదు కాని చండిమాత్రం జంకూ - గొంకూ లేకుండా మామగారి అరక్తముఖంకేసి చూస్తూ "ఇతర్ల చెప్పుడుమాటలు తన మనస్సులోని అనుమానం - ఈ రెంటినీ గట్టిగా నమ్మితే తర్వాత పస్తాయించాల్సి రాదంటారా మామగారూ?" అన్నది

మామగారు కనుబొమలు ముడివేచి "ఆమాటకి అర్థం ఏమిటి? అది ఎవరిని ఉద్దేశించి అన్నట్టు?" అని ప్రశ్నించాడు

(49-వ పేజీ చూడండి)

సత్య సంధుడు

ఏడిద గోపాలరావు

కట్టెలు కొట్టే ముసలా డొకడూ
చిట్టడవందున ఒక నది ఒడ్డున
పుట్టి పెరిగినా జువ్వి చెట్టునూ
గట్టిగ నొక పది దెబ్బలు కొట్టగ

చేతి గొడ్డలీ నదిలోపల పడి
ప్రవాహమందున కొట్టుకు పోయెను.
విచార మొందిన వృద్ధుడు దేవుని
గొడ్డలికోసం ప్రార్థించాడు.

భక్తుని బాధను విన్న దేవుడూ
పరుగున ముసలి దగ్గర కొచ్చి
మారు వేషమున ఎదురుగ నిలచీ
'ఏమి టేమి' టని ప్రశ్నించాడు.

"ఏమని చెప్పుదు ఓ దేవా!
ప్రాణసమానం, జీవాధారం
తాతలనాటిది పాతగొడ్డలీ
నదిలోపలపడి కొట్టుకు పోయెను"

మారు వేషమున వచ్చిన దేవుడు
వెంటనె నదిలో దూకాడు.
బంగరుగొడ్డలి చేత నందుకుని
ఇదిగో కొనుమని ఒడ్డుకు విసిరెను.

అసత్యమాడని ఆ ముసలియది
తనది కాదనీ చెప్పంగానే
దేవుడు మళ్లీ నీటిలో మునిగీ
వెండి గొడ్డలిని గట్టుకు విసిరెను.

నీతిని తప్పని వృద్ధుడు మళ్లీ
తనది కాదు ఆ వెండి గొడ్డలని
పొలికేకొక్కటి పెట్టగ మళ్లీ
దేవుడు నదిలో బుడుగున మునిగెను.

మొద్దుబారినా ఇనుప గొడ్డలిని
"నీదేనా" అని గట్టుకు విసరగ
"నాదే బాబూ..." అంటూ ముసలి
ఆనందం తో అరిచాడు.

గట్టు ఎక్కినా ఈశ్వరు డప్పుడు
"మెచ్చితినోయ్ నీ సత్య సంధతకు,
అన్నీ నీవే తీసికో" మ్మని
గొడ్డళ్లన్నీ ఇచ్చాడు.

సీరియల్:-



మూలం: ఆల్ఫాన్స్ డాడే

జరిగిన కథ

[మా నాన్నగారు—మష్యూ విసెట్టీ—లాన్‌గ్యుడాక్‌లో పెద్ద సిల్కు వ్యాపారి సొంత ఫ్యాక్టరీ అనీ వుండేవి నేను (చిన్నా) పుట్టినరోజు లగాయతూ మా కుటుంబాన్ని ఏదో ఒక అపద చుట్టు ముట్టేస్తూనే వుంది చివరికి దేశంలో వచ్చిన విప్లవం మూలంగా మా నాన్నగారిస్థితి పూర్తిగా చితికి పోయింది కొంతకాలానికి మా నాన్నగారు దివాళా తీసి మా ఫ్యాక్టరీని అమ్మేశారు మేము మా స్వస్థలం విడిచిపెట్టి లయన్స్ పట్టణానికి వెళ్ళిపోవలసి వచ్చింది ఆ తరువాత కొంతకాలానికే మా నాన్నగారు వ్యాపారంలో మళ్లా దెబ్బతిన్నారు మా సంసారం రెండోసారి చితికి పోయింది ఉన్న నలుగురం విడిపోవలసి వచ్చింది. మా అమ్మని పుట్టింటికి పంపేశాం జాక్ నిలయ్మన్స్‌లోనే ఒకకొట్లో గుమాస్తాగా చేర్చారు మా నాన్న తను సారా వుత్పత్తిదార్ల సంఘంతరఫున ఒక వుద్యోగం సంపాదించు కొన్నారు. నన్ను తనదగ్గరకు పంపితే దాక్షిణాత్య విశ్వవిద్యాలయంలో 'అషర్' వుద్యోగం యిప్పిస్తానని మా నాన్నగారి స్నేహితుడైన 'రెక్టర్' జాబు రాశాడు తక్షణం బయలుదేరి ఆవూరు వెళ్లాను ఆయన సిఫార్సు మూలంగా సర్లాన్‌డీ కాలేజీలో 'అషర్' గా చేరాను. మొదట్లో జూనియర్ తరగతిలో పని చేశాను తరువాత కొంతకాలానికి నన్ను ఇంటర్‌మీడియెట్ క్లాసుకి మార్చారు.

8. నీలోత్పలాక్షి

సెలవులిచ్చాక కాలేజిలో ఎక్కడా సందడి లేకుండా పోయింది జనసంచారం అసలే లేని కారణాన పట్టపగలు కూడా ఎలుకలు యథేచ్ఛగా తిరగడం మొదలుపెట్టాయి. చుట్టూవున్న చెట్లకొమ్మల మీద పిచ్చికలు వగైరా పక్షులు చేరి ప్రపంచ రాజకీయాలు చర్చిస్తున్నాయా అన్నట్లు అరనిమిషమైనా ఆపకుండా అహర్నిశలూ ఏదో కిచకిచలాడుతు నేవుండేవి.

కాలేజి ఆవరణలోనే ఎడంగావున్న ఒక కట్టడంలో అటకలాంటి ఒక గదిలో నేను కాపుర ముంటున్నాను. కాలేజీ అధికారులు నామీద దయతలచి సెలవుల్లో కూడా నన్ను అందులో వుండనిచ్చారు. వచ్చిన అవకాశాన్ని ఒక్క రవ్వ అయినా వృథా చెయ్యకుండా రాత్రిబవళ్లు కష్టపడి గ్రీకు వేదాంతుల బోధనాసారాన్ని బుర్రనిండా ఎక్కించేస్తున్నాను. గది ఎత్తు తక్కువ. లోపల విపరీతమైన వేడి. కిటికీలకి తగిన కాపుదల లేనందువల్ల పగలల్లా ఎండవచ్చి ఫెళ్లున మొఖాన పడుతుండేది పాతకొంపకావటాన అస్తమానం చూరులోనుంచి యిసుకా, సున్నపు బెళ్లలూ రాలిపడుతుండేవి. గదిలోనూ, బయటావున్న ఎండవేడికి తట్టుకోలేక ఎక్కడపడితే అక్కడ ఈగలు చచ్చినట్లు పడి నిద్రపోతుండేవి. నాకూ చచ్చేలా నిద్ర వస్తుండేది. అయినా బలవంతాన ఆపుకొని చదువుకొంటూండేవాణ్ణి. దీనిమూలంగా నా తల ఒక్కటే కొన్ని మణుగుల బరువు తూగుతున్నదా అన్నంత బరువుగావుండేది. కనుగుడ్లు ఒకటే పీకుడు.

అయినా తప్పదు ఇప్పుడు ఎంత కష్టపడగలిగితే అంత కష్టమూపడి చదివి పరీక్షలుప్యాసై, పెద్ద వుద్యోగానికి చప్పున పోకపోతే, చెల్లాచెదురైపోయిన కుటుంబాన్నంతటినీ ఒకచోట చేరదీసి చక్కని యిల్లూ, గట్రా ఏర్పాటు చేయాలని యీ 'డింభకుడు' పట్టిన

అనువాదం: విశ్వాత్ముల నరసింహమూర్తి

శపథం ఎలా నెరవేరుతుందీ? పట్టుదల ఎంతవుంటేనేం— శరీరం దెబ్బ తింటోంది: చదువుతుంటే కళ్లముందు పేజీలు, పేజీల్లోపంక్తులు నాట్యమాడుతున్నాయి ఒక్కొక్కసారి చేతుల్లోవున్న పుస్తకం గిరగిరా తిరిగి పోతున్నట్లు అనిపించేది ఆ తరువాత టేబిల్, దాంతరువాత నాగది. దేనివంక చూస్తే అదే వున్న చోట వుండకుండా గిరిగిరాలు తిరిగిపోతూ కనిపించేది.

ఇంత బలవత్తరంగా వస్తున్న నిద్రని ఆపుకోటం కోసం నాలుగు అడుగులు వేద్దామని పెట్టెమీదనుంచి లేచాను లేచి తలుపుతీద్దాంకదా అని, గుమ్మందాకా వెళ్లాను. అక్కడ వొళ్లు ఒక్కసారిగా తూలిపోయింది. నేలమీద కుప్పన కూలబడిపోయాను వొళ్లు తెలియని నిద్ర ఆవహించేసింది. బయటనుంచి పిచ్చుకలు, చిమ్మటులు చేసే చప్పుళ్లు లీలగా వినిపిస్తునే వున్నాయి.

ఇంతలోఏమిటో విచిత్రమైనకల! తలుపుమీద ఎవరో తట్టినట్లు అలికిడి ఆ చప్పుడుతోపాటు చెవులు బద్దలయ్యే గొంతుకతో ఎవరో నన్ను 'చిన్నా! చిన్నా!!' అని పిలుస్తున్నారు. ఆ కంఠస్వరం ఎక్కడో విన్నదానిలాగే తోస్తోంది. ఆఁ! అవును ... కొన్ని నెలల్క్రితంవరకు "ఒరేజాక్! నువ్వు పుత్తగాడిదివిరా!!" అని కేకలువేసిన కంఠంకదూ యిది?

తలుపుమీద తట్టుతున్న చప్పుడు అంతకంతకూ ఎక్కువౌతోంది "ఒరేయ్! చిన్నా! నేనురా, మీనాన్నని. తలుపుతియ్, చప్పున!" అని మాటలు వినిపిస్తున్నాయి.

ఏమిటీ కల? అంతా చిత్రంగా వుంది అవతల పిలుస్తున్న మనిషికి సమాధానం చెపుదా మను కొంటాను, లేచివెళ్ళి తలుపు తీయటానికి ప్రయత్నించాను. మోచేతులు నేలమీద బలంగా ఆనించి లేవబోయాను కూడాను' కాని తల విపరీతమైన బరువు లేవలేక మళ్లీ పడిపోయాను ఆ పడిపోవటంలో స్పృహ తప్పింది

మళ్ళీ స్పృహవచ్చి చూసేసరికి అంతా మారిపోయింది. నేను పడివున్నది కటిక నేలమీద కాదు, తెల్లటి పరుపు పరచివున్న మంచం మీద. మంచం చుట్టూ నీలి దోమతెరలు వేళ్లాడుతున్నాయి గది కూడా నా గది కాదు. ఇక్కడ వెలుతురు కళ్లు జిగేల్ మనేలా లేదు చాలా హాయిగా వుంది గోడ మీది గడియారం చేసే చప్పుడు, పక్కనే ఎవరో కప్పులో చెంచాపెట్టి తిప్పుతున్న చప్పుడూ తప్ప మరేశబ్దమూ వినిపించటం లేదు. ఎక్కడ వున్నానో, యిక్కడికి ఎలా వచ్చానో ఏమీ బోధపడలేదు కాని యింత శుభ్రమైనచోట వున్నందుకు మాత్రం మనస్సులో సంతోషిస్తున్నాను. ఇంతలో దోమతెరలు కొద్దిగా పక్కకి తొలిగాయి మా నాన్నగారు—మష్యూ ఐ సెట్టీ—చేతిలో కప్పు పుచ్చుకొని నా మీదికి వొంగి నిల్చున్నారు. ఆయన నేత్రాలు అశ్రుజలపూరితాలై వున్నాయి, పెదవులపై మధుర మందహాసం ముద్రితమై వుంది ఈ కల బాగుంది ఇంత మంచికల అంత త్వరగా అంతమైపోవటం నా మనస్సుకి నచ్చలేదు. అందుకని సంభాషణ సాగించాను.

"మీరేనా నాన్నా? నిజంగా మీరేనా?"

"అవును, చిన్నా! నేనే! నిజంగా నేనే ఇటు చూడు"

"ఇప్పుడు నేనెక్కడున్నాను నాన్నా?"

"ఆస్పత్రిలో బాబూ! ... ఎనిమిది రోజులుగా వొంటిమీద స్పృహ అన్నది లేకుండా పడివున్నావ్ నాయనా! ఇప్పటికి కొంచెం తేరుకొన్నావు"

"కాని, యిక్కడికి మీ రెలా వచ్చారు? మిమ్మల్ని చూస్తుంటే నాకిదంతా ఏమిటో కలలా వుంది. ఏదీ, మీ చెయ్యి యిలా యివ్వండి

నాన్నగారు నన్ను రెండుచేతులతోనూ పొదివి పట్టుకొన్నారు.

"మూడు; దుప్పటి తీసెయ్యకు నా బాబువి కదూ! అట్టే మాట్లాడకునాయనా! డాక్టరుగారు మాట్లాడకూడదన్నారు."

నన్ను మాట్లాడనీయకుండా వుంచటంకోసం మానాన్నగారు ఎంతసేపైనా సరే తనే మాట్లాడారు.


"చిత్రమేమిటంటే — యీవేళకు సరిగ్గా ఎనిమిదిరోజులక్రితం నన్ను మా ఆఫీసువాళ్లు యీ 'సెవెన్సీస్' ప్రాంతంలో పర్యటించి ఆర్డర్లు బుక్ చెయ్యమని పంపించారు. పనిలోపనిగా నిన్నూ చూడవచ్చుకదా అని చాలా సంతోషించాను. సరాసరి మీ కాలేజికివచ్చి నీకోసం వాకబుచేశాను. నువ్వు ఎక్కడా కనిపించలేదు నువ్వు వుండేగదికిపోయి చూడమన్నారు వచ్చిచూస్తే తలుపులోపలవైపు

అన్నా-చిన్నా

గడియవేసివుంది. తలుపు తట్టాను. ఎంతకీ సమాధానం రాలేదు. దాంతో నాకు మతిపోయినట్లు అయింది. తలుపుమీద ఒక్క తన్ను తన్నాను. అంతే — తలుపులు వూడి చక్కా వచ్చాయి. తీరా లోపలికి వచ్చిచూస్తే ఏముందీ? — నువ్వు తలుపు దగ్గరే పడివున్నావు నొంటిమీద చెయ్యివేసి చూశాను. జ్వరం పేలిపోతోంది...అబ్బ! ఎంత సుస్తీ చేసిందిరా నీకు!! వరసగా ఐదురోజులు వొళ్లు తెలియని మైకంలోపడి ఏమిటేమిటోమాట్లాడేస్తున్నావ్... ఏమిటో, 'చెదిరిపోయిన కుటుంబం' అంటావు... ఒకచోట చేరదీస్తానంటావ్.. 'ఇల్లూ వాకిలీ' ఏర్పాటు చేస్తానంటావ్...ఒకటేమిటి? ఉండివుండి తాళం చెవు అంటావ్ ... ఇవన్నీ చెపుతుంటే నీకిప్పుడు నవ్వు వస్తోందికాని, ఆ ఐదురోజులూ నేనెంత భయపడ్డానో! క్షణమైనా యీ మంచం వదిలిపెట్టి అవతలకి పోవటానికి నాకు కాళ్లు ఆడలేదంటే నమ్మ ... అబ్బ! ఈ మంచంపక్కన యిలా కూర్చుని ఎటువంటి భయంకరమైన రాత్రులు గడిపాననుకొన్నావ్!...అది అలా వుండగా — వాడెవడో మష్యూ వియట్ అట — మష్యూవియట్టేగా వాడిపేరు?—వా డెంతపేచీ పెట్టాడనుకొన్నావ్? రాత్రివేళల్లో నేను కాలేజీలో వుండ కూడదన్నాడు ఆదేమంటే రూల్స్ అంటాడు; రూల్స్! రూల్సూ! వాడిఖాందాను. వాడి రూల్సుకి నేను భయపడతాననుకొన్నాడు కాబోలు ... ఆ వెధవ తాళంచెవుల గుత్తులు ఆడించి నన్ను బెదిరించగల ననుకొన్నాడు. ఆ పప్పులు మనదగ్గరేం వుడకవ్! మొఖంవాచేట్లు చివాట్లు పెట్టాను."

ఎం వియట్ గారిని మొఖం వాచేలా చివాట్లు పెట్టగలిగిన నాన్నగారి ధైర్యానికి చాలా విస్తుబోయాను. మళ్ళీ అంతలో వియట్టూ, ఆయన తాళం చెవులూ ఆ గొడవ అంతా మరచిపోయాను

"అమ్మ ఎలావుంది?" అంటూ అతి విరుద్ధమైన కంఠంతో అడిగాను ఆక్షణంలో ఆమె నా సాన్నిధ్యంలోనే వున్నట్లు, నా కోసం మాతృహస్తాలను చాచినట్లు విచిత్రమైన భావన కలిగింది ఆ హస్తాలను అందుకోబోయి గాలిలోకి చేతులు ఎత్తాను.



హకల్ బెరిపిన్
వెల 2-0-0

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0

రాజూ - పేద
వెల రు. 2-0-0
తపాల ఖర్చు ప్రత్యేకం
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు-1

"అదుగదుగో! మళ్ళీ దుప్పటి తీసేస్తున్నావ్. ఇలా చేశావంటే నీకు అసలేమీ చెప్పను." అన్నారు నాన్న. అదొక రకమైన మందలింపు "మీ అమ్మ కులాసాగానేవుంది వాళ్ల తమ్ముడు బాప్టిస్టీ దగ్గరే వుంటోంది.

"జాక్ అన్నయ్య ఎలావున్నాడు?"

"వాడా? వాడు వుత్తగాడిద. వాణ్ణి 'గాడిద' అన్నానంటే వాడు నిజంగా గాడిద కాదనుకో, కాక పోగా—పాపం—వాడుచాలా బుద్ధిమంతుడు. అరె! మళ్లా దుప్పటి తీస్తావూ?...వాడిపని యిప్పుడుబాగానే వుంది. ఎంత బాగుంటేనేం—వాడా ఏడుపు మాత్రం మానటంలేదు. వాళ్ల ఆఫీసు డైరెక్టరుకి వీడంటే మంచి అభిప్రాయం ఏర్పడిందికూడాను. వీణ్ని తన శెక్రటరీగా వేసుకొన్నారు వీడి పని అల్లా ఆయన ఏది చెప్పితే అది రాస్తూవుండటమే. ఏమీ కష్టం లేదు. హాయైన ఉద్యోగం"

"అంటే పాపం—వాడిపని యిక జీవితాంతం అలా రాస్తూవుండటమేనా?" అంటూ విపరీతంగా నవ్వేశాను. నేను నవ్వటంచూసి నాన్నా నవ్వారు. నవ్వుతూనే దిక్కుమాలిన దుప్పటి తీసేస్తున్నానని మళ్ళీ కేకలువేశారు

ఆస్పత్రి ఎంతమంచిది! ఆ చక్కనివోట నీలి దోమతెరలమధ్య మంచంలో పడుకొని హాయిగా కాలం గడిపాను. నాన్నగారు ఒక్కక్షణమైనా నామంచం వదిలిపెట్టి వెళ్లేవారుకాదు ఆయన హమేషా నాకు దూరంకాకుండా అలాగే దగ్గిరసా కూర్చుని వుండాలని కలవరించేవాణ్ణి కాని అది ఎలా సాధ్యపడుతుంది ఆయనకి జీతం యిచ్చి పెట్టుకొన్న ద్రాక్షసారా వుత్పత్తిదార్ల సంఘం ఆయన్ను యీ ప్రాంతంలో పర్యటించమని పంపించింది. ఆపని ఆగటానికి వీల్లేదు.

ఆయన విధిలేక వెళ్ళిపోయారు. నేను పూర్తిగా ఒంటరివాణ్ణైపోయాను ఆస్పత్రిని ఆవరించిన సాంద్ర నిశ్శబ్ద వాతావరణంలో నా ఒంటరితనం మరీ భరించరానిదిగా తయారైంది. కిటికీపక్కగా పడక కుర్చీ వేయించుకొని, దానినిండా దిండ్లు పేర్పించుకొని వాటిమధ్య పడుకొని పుస్తకాలు చదువుకొంటూ కాలక్షేపం చేస్తున్నాను ప్రతిరోజూ పొద్దునా సాయంకాలం గేటుకాపరి కసాగ్ని సతి నాకు భోజనం తెచ్చి పెట్టేది. ఆమె తెచ్చిపెట్టిన తిండి మాట్లాడకుండా తినేసి, ఆమెతో ఒక్కమాట అయినా మాట్లాడకుండా అవతలకు పంపించేవాణ్ణి.

నాకు ఆవిడఅంటే ఎందుకో అట్టే గిట్టలేదు. మనిషి పండుటాకులా పాలిపోయి పచ్చగావుండేది. ఆవిడను చూస్తున్నంతసేపూ జబ్బులూ వథ్యాలే జ్ఞాపకం వచ్చేవి. అంచేత ఆవిడవంక చూడటానికి కూడా నాకు మనస్కరించేది కాదు.

ఒకరోజు ఉదయం మిగిలిన అన్ని రోజుల్లాగే చదువుతున్న పుస్తకంమీదనుంచి చూపులైనా మరల్చకుండా, భోజనం తెచ్చి బల్లమీద పెట్టిన యిల్లాలికి ధన్యవాదాలు అర్పించాను. మామూలుకి భిన్నంగా ఆ రోజు అతి మృదుమధురమైన కంఠం మారు పలికింది. మారుపలకటమే కాదు. "మీ వొంట్లో యిప్పుడు ఎలావుంది మష్యూ డేనియల్?" అని అతి ఆప్యాయంగా అతి ఆదరణగా నా యోగక్షేమాలు విచారించింది. నేను ఆశ్చర్యపోయి తలపైకి ఎత్తి చూశాను.

అక్కడ నా ఎదురుగుండా నిలబడివున్నదెవరు?

నీలోత్పలాక్షి!

సాక్షాత్తు నా ఆరాధ్యదేవత అయిన నీలోత్పలాక్షి. ఆమె వదనారవిందంపై రుచిర మందహాసం వెల్లి విరుస్తోంది

మామూలుగా నాకు అన్నం తెచ్చిపెట్టుతున్న కసాగ్నిసతికి అకస్మాత్తుగా జబ్బు చేసిందనీ, అంచేత అధికారులు తనను యీపనికి నియోగించారనీ నీలోత్పలాక్షి చెప్పింది అవనతవదనయై, అర్ధనిమీలిత నేత్రయై, నేను క్రమశః స్వస్థతజెందుతూవుండటం తన కెంతో ఆనందదాయకమైన విషయమనీ వెల్లడించింది నునుసిగ్గుతెరలను చీల్చుకొంటూ రుచిర మందహాసంచేసి మళ్లీ సాయంకాలం వస్తానని చెప్పి నావద్ద శెలవు తీసుకువెళ్లిపోయింది. ఆ సాయంకాలం ఆమె నిజంగానే వచ్చింది. అలాగే మర్నాటిఉదయం; మర్నాటిసాయంకాలం, తానే నాకు భోజనం పట్టుకొచ్చింది ఇక నా ఆనందపారవశ్యానికి అంతు లేకుండా పోయింది. నాకు జబ్బుచేసినందుకు చాలా సంతోషించాను: నాకేకాదు — కసాగ్నిసతికికూడా

★ అన్నా - చిన్నా ★

అకస్మాత్తుగా జబ్బు చేసినందుకు మరీ సంతోషించాను అసలా క్షణంలో ప్రపంచంలో జబ్బు లంత మంచివి మరొకటి లేదనిపించింది

జబ్బుపడి ఆస్పత్రిగదిలో కిటికీదగ్గర నేను గడిపిన రోజులు మధురాతిమధురమైనవి. సూర్యోదయ సమయాల్లో బంగారు కాంతులు విరజిమ్మే కనుగొలకులతో నీలోత్పలాక్షి నాగదికి వచ్చేది. అలాగే సూర్యాస్తమయసమయాల్లోనూ అట్టి వేళల్లో ఆమె కనులకాంతి ఆకాశ నీలిమలోని నక్షత్రకాంతిని పోలి వుండేది మౌనసందేశాలను అందచేసే ఆమె నీల లోచనాలు ప్రతిరాత్రీ నాకు కలల్లో కనిపించేవి ఆ సుందర స్వప్నాలను విలోకిస్తూ నిద్రపోవటమే మరచిపోయేవాణ్ణి ఆమెకు వెంటనే చెప్పవలసిన అనేక రహస్యాలు నా గుండెలో కదులుతుండేవి. ఏరోజుకారోజు వాటి నామెకు చెప్పివెయ్యాలన్న తొందరతో వేకువఝామునే లేచి, ఆమె రాకకోసం ఎదురుచూస్తూ కూర్చునేవాణ్ణి కాని.. ఆమెమూర్తి ప్రత్యక్షమయ్యేసరికి నాకంఠం మూగపోయేది


నా మౌనాన్ని చూసి నీలోత్పలాక్షి మనస్సులో చాలా ఆందోళనపడేది ఎప్పటికైనా నేను నోరు తెరిచి మాట్లాడగలుగుతాననే ఆశతోద్దీ వందసాకులు వెతికి వీలైనంతమటుకు నా మంచంపక్కనే వుండాలని ప్రయత్నించేది: కాని ఈ 'డింభకాధముడి'కి ఏనాటికీ నోరు పెగిలేది కాదు ఆమె ఆశలన్నీ అడియాసలయ్యేవి

అప్పుడప్పుడూ నాలో గల ధైర్యాన్నంతటినీ కూడగొట్టుకొని పెదిమ విప్పి పలుకరించేవాణ్ణి

నా పిలుపు వినగానే ఆమె నీలలోచనాలలో కమనీయమైన కాంతిపుంజం కొట్టవచ్చినట్లు కనుపించేది నాకై ఆమె అనాదిగా దాచివుంచిన దరహాస చంద్రికలు ఒక్కసారిగా వొలకబోసినట్లు వెల్లివిరిసేవి. ఆ మధురానుభూతికి తట్టుకోలేని నాకు అంతటితో తలతిరిగినట్లయ్యేది కూడగట్టుకొన్న ధైర్యం ఒక్కసారిగా కరిగిపోయేది

"హాష్ట్ల మీరు చాలా దయగా వుంటున్నారు మీకు ఋణపడి పోతున్నాను" అనో, లేక "ఈ వేళ పులుసు చాలా బాగుంద"నో అర్థంలేని మాటలు, అంతకంటే అర్థంలేని గొంతుకతో అని వూరుకొనేవాణ్ణి

నాయీ పేలవమైన పదాలు విని ఆమె పెదవి



పంచతంత్రం
బొమ్మల కథల పుస్తకం
మొదటి భాగం
(మిత్రభేదం, మిత్రలాభం)
కర్త విశ్వాత్ముల నరసింహామూర్తి
మీ కాపీ రిజర్వు చేసుకోండి.
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు-1

విరిచేది. ఆ పెదవి విరుపులో 'ఇక ఎప్పటికీ ఇంతేనా?' అనే ప్రశ్నార్థకం స్ఫురించి, సిగ్గుతో తల వంచుకొనే వాణ్ణి. నిరాశోపహతయై ఆమె నిశ్శబ్దంగా గది విడిచి వెళ్లేది.

జారిపోయిన అవకాశాన్ని తలుచుకుని లోలోపల కుమిలిపోయేవాణ్ణి. అయినా 'నామనస్సులోని మాట రేపు - అంటే రేపే - ఏమైనా సరే, చెప్పి తీరుతాన'ని నాలో నేనే బింకం పోయేవాణ్ణి.

అలాంటి 'రేపులు' అనేకం వచ్చాయికాని, మనం చెప్పదలుచుకొన్నదిమాత్రం చెప్పలేక పోయే వాళ్లం.

చివరికి నన్నుచూసి నాకే ప్రాణం విసిగింది: మాటలతో చెప్పటం మనకిక చేతకాదని రూఢి చేసు కొన్నాను. ఇక ఒకటేమార్గం వుంది: చెప్పదలచు కొన్న దేదో కాగితంమీదరాసి చదువుకోమని ఆమె చేతికిద్దామని నిశ్చయించుకొన్నాను. నిశ్చయించు కొన్నప్రకారం ఒకనాటి సాయంకాలం ఆమె నాకు అన్నం పట్టుకువచ్చినప్పుడు, చాలా ముఖ్యమైనజాబు ఒకటి రాయవలసివచ్చిందనీ, అందుకు అవసరమైన కలమూ కాగితమూ తెచ్చిపెట్టవలసిందనీ అడిగాను. ఆమె అర్థం చేసుకొంది—నేను రాయబోయే జాబు ఎవరికైందీ! తృటిలో కాగితమూ కలమూ తెచ్చి నాముందుపెట్టి, తను ముసిముసినవ్వులు నవ్వుకొంటూ గదిలోంచి బయటకు వెళ్లిపోయింది.

రాయదలచుకొన్న జాబు ఆరాత్రి అంతా కూర్చుని రాశాను. ఎంతకీ అంతం కాదనుకొన్న యీజాబులో తెల్లవారేసరికి మూడే మూడు పదాలు వున్నాయి. అంకెకి పదాలు మూడేకాని, అవి వెల్లడించగలిగినంత మధురభావం మరేపదాలలోవుంది? మానవపరిభాషలో ఏ పదజాలానికీ లేని ప్రభావం యీ మూడుముక్కలకీ వుంది. ఇవి ఆమె చదివితే చాలు.

రెడీ! నీలోత్పలాక్షి వచ్చేస్తోంది. నా గుండె వేగంగా కొట్టుకొంటోంది. అంత ఆలోచించి రాసిన జాబును అతిపదిలంగాతీసి జాగ్రతగా మడిచి అర చేతిలో పట్టుకు నిల్చున్నాను. ఆమె గదిలోకి రాగానే గుండె రాయిచేసుకొని ఆ జాబును ఆమెచేతిలో పెట్టెయ్యదలచుకొన్నాను. ఆ దృశ్యం ఎలా ఎలా నడుస్తుందో అంతలో వూహించుకొన్నాను!

నీలోత్పలాక్షి లోపలికి వస్తుంది:—

వచ్చి, పులుసుగిన్నె పదిలంగా టేబుల్ మీద పెట్టుతుంది.—

నావైపు తిరిగి 'ఈవేళ ఎలావుంది, మీకు?' అని నన్ను అడుగుతుంది.—

ఆ ప్రశ్నకు సమాధానం ఏమీ చెప్పకుండా అనమానమైన ధైర్య సాహసాలతో 'ఈ జాబు మీ కోసమే'నని చిరునవ్వు నవ్వుతూ చేతిలోని కాగితాన్ని ఆమెకు యిచ్చేస్తాను.—

...ఉష్! ఉష్! గది బయట కోమలాంగి కాలి సవ్వడి. నీలోత్పలాక్షి వచ్చేస్తోంది. ఊపిరి బిగబట్టి నిల్చున్నాను. గుండె దడదడా కొట్టుకొంటోంది. పట్టలేని ఆవేశంలో ప్రాణమే ఎగిరిపోతుందా అనిపిస్తోంది.

తలుపు తెరుచుకొంది...హాతోస్మి!

నా ఎదురుగా వున్నది నీలోత్పలాక్షి కాదు. భయంకర నారీపిశాచి! కళ్ళద్దాల రాకాసి!! అనుకోని యీ మార్పు ఎందుకు వచ్చిందో ఆ ముసలిదాన్ని అడిగేధైర్యం నాకు లేకపోయింది. బిక్కచచ్చి వూరుకొన్నాను...కాని యీపూట ఆమె ఎందుకు రాలేదనే సమస్య నన్ను వేధిస్తూనే వున్నది. పోనీ—యీపూట కాకపోతే సాయంకాలమైనా రాకపోతుందా అని కాచుకు కూర్చున్నాను. కాని...కాని...ఆ సాయంకాలమూ రాలేదు; ఆ మర్నాటివుదయమూ రాలేదు; ఆతరువాత ఏనాడూ రాలేదు.

తరువాత వాకబు చేశాను. నీలోత్పలాక్షిని కాలేజిలోనుంచి పంపించేశారట. పసితనంపోని యీపిల్ల ఎవ్వరూ చూడకుండా కాలేజి హాస్టల్ చక్కెర బొక్కేస్తోందట. అందుకని పెద్దదై బుద్ధి వచ్చేవరకు బందిఖానాలాంటి ఆ అనాథశరణాలయం లోనే మరొక నాలుగేళ్లపాటు వుండమని పంపించేశారట.

(ఇంకావుంది)

వృశ్చికలగ్నంలో పెళ్లి

రామంపెళ్లి ఆరోజు ఉదయం జరుగుతుంది. వాడి వివాహసందర్భంలో కానుకగా యిద్దామని తెచ్చిన గడియారం టేబులుమీద మెరసిపోతూంది. ఇంక ఆట్టేవ్యవధి లేదు. గోపాలం, సుబ్రహ్మణ్యాం నాగానే ముగ్గురంకలిసి బయలుదేరటం మా ప్రోగ్రాం. బయటవానకురుస్తుండటంచేత రెయిను బూట్లు తొడుక్కుని వెళదామని గోడమూలలోనున్న బూట్లని యివతలకి లాగి పెద్దగాపుకేకపెట్టి క్రిందపడవేశాను.

గోడను అంటిపెట్టుకొని పెద్ద తేలు ! నల్లగా నిగనిగలాడుతూ వంకరతిరిగిన పెద్దతోక చివరనున్న కొండిచూడగానే పైప్రాణాలు పైకెగసిపోయినాయి. మూరు మాటలేక దాన్ని పరీక్షిస్తూ అలాగేవుండి పోయాను.

ఇంతలో "ఇంకావెళ్లలేదండీ" ! అంటూమా శ్రీమతి అక్కడికివచ్చేసింది. చెదరి పోయిన ధైర్యాన్ని సాధ్యమైనంతవరకు కూడగట్టుకొని అటుచూడు" అని ధీమాతో అన్నాను. ఆవిడ దాన్నిచూసింది ! ముఖాన్ని చేతులతో కప్పుకొనివేళ్లసందులగుండా చూసింది! వెనక్కి వెనక్కివెళ్లి గోడనుగుద్దుకుంది!

"దాన్నక్కడి నుంచి తీసేయాలి! " అన్నాను.

"అయితే వెంటనే ఆపనిచేయండి" అంది.

"ముందరదాన్ని చంపాలి"

"చంపడి"

"ఎల్లా"

"చెప్పు తీసుకుని కొట్టండి! "

"అదేదో నువ్వే చెయ్యి"

"మీరు మగవారు! "

"నువ్వు ఆడదానివి! మగవారితో బాటు సమానహక్కులు కావాలని గోలచేయటమేగాని, అవసరమొచ్చినప్పుడు మీశక్తి సామర్థ్యలను ప్రదర్శించలేరు ! "అన్నాను.

"మీరు మహా ప్రదర్శించారులెండి! అయినా తేలు నెదురుగుండా పెట్టుకొని ఈ వాదనేమిటి! త్వరగా చంపండి!" అంది.

ఇంక తప్పదనుకుని లేనిధైర్యాన్ని తెచ్చుకుని, ఒకడుగు ముందుకువేసి క్రిందకువంగి చప్పుడు కాకుండా, చెప్పువెనకభాగంకేసి నా కుడిచేతిని చాపి అకస్మాత్తుగా వెనక్కి ఒక్క గెంతు గెంతాను! గెంతిన దూరం నాలుగడుగులకు తక్కువుండదు!

"ఏంజరిగిందండీ!" అని మా ఆవిడ ప్రశ్నించింది.

చెమట పట్టినముఖాన్ని తుడుచుకుంటూ "అది కదిలింది!"అన్నాను.

"చెప్పా? "

"కాదు! తేలు! "

"లేదు కదలలేదు. నేను చూస్తూనే వున్నానుగా! మీరూహించారు అంతే. ఆలస్యం చెయ్యక చంపండిబాబూ!" అన్నదావిడ.

"గోడమూలలో నక్కివున్న ఆ తేలుని చెప్పుతో కొట్టటానికి ప్రయత్నించటం చాలా తెలివితక్కువ. అసలు దానికి దెబ్బ ఎలా తగులుతుంది?" అన్నాను.

"అయితే మీరు దానిని చంపబోరన్నమాట !"

"నా తరంగాదు గదా......"

ఇంతలో "నీ తరమైంది అంటూ ఒకటేడిసింది టోయి ఎప్పుడైనా" అంటూ ప్రత్యక్షమయ్యాడు గోపాలం !

"ఏమిటి సంగతి!" అడిగాడు.

"పెద్ద తేలొచ్చింది!" అన్నాను.

"ఎక్కడ!" ప్రపంచ పోటీలలో గూడా ఎప్పుడూ కనీ వినీ ఎరుగని హైజంపు చేశాడు!

"అదుగోచూడు!"చూపించాను.

"అబ్బ! ఎంతపెద్ద తేలు! ఎంతసేపటినుండీ వుంది!" అడిగాడు.

"షుమారు అరగంటనుండీ" అన్నాను.

"మరయితే దాన్ని ఎందుకు చంపలేదు?"

"దాన్ని ప్రేమించాను!"

"నకేలే ఏమైనా దాన్ని చెప్పు తీసుకుకొట్టటం అసాధ్యం. గోడమూలలో వుండటంచేత చెప్పు దెబ్బ తగలదు" అన్నాడు.

"చూశావుటే!"అని శ్రీమతికేసి



విజయగర్వంతో చూశాను. ఆవిడ నాకేసి చురచుర చూసింది"

"నాకొక కర్ర కావాలి!"

"మా ఇంట్లో లేదు!"

"అమెరికా వాండ్లకు హైడ్రోజను బాంబువుంది. మీ ఇంట్లో చిన్న కర్రగూడా లేద —పక్కింటి వాళ్ల నడిగి తీసుకురా!"

"మాకూ వాళ్లకీ మాటల్లేవు! పిల్లవాళ్లు రోడ్డు ఖరాబుచేయడం విషయంలో మాకు వాళ్ళకీ సివిల్ వార్ జరిగింది"

"ఏడిసినట్టేవుంది! పోనీ వెదురు గడవుందా?

"వెదురుగడను పోలిన వస్తువు కూడా ఏదీలేదు!"

"విచారించవలసిన విషయమే! నువ్వు వెంటనే బజారుకుపోయి మేదరకొట్టుకు వెళ్ళి ఒకగడ కొనుక్కురా ఇనుపకొట్ల కెదురుగుండా సోడ షాపు ప్రక్కనే ఒకటుంది. పెళ్ళికి లేటవుతోంది త్వరగా రావాలి."

వాడి ఆజ్ఞప్రకారం పొడుగాటి గడనొకదానిని ఇంటికి తీసుకొచ్చాను. జాగ్రత్తగా గదిలోకి పట్టుకు వస్తూండగానే గోపాలం నా చేతిలోంచి దాన్ని లాక్కున్నాడు వెంటనే దానిని నిలబెట్టాడు. గదిమధ్యలో వ్రేలాడుతున్న విద్యుద్దీపం పగిలింది పగిలిన లైటును రక్షిద్దామనే ఉద్దేశంతో వాడు గడ పైభాగాన్ని నెమ్మదిగా వంచాడు. మొదలు పైకిలేచి గోడనివున్న గడియారాన్ని ముక్కలుచేసింది. ఏమిజరిగిందో చూతామని కుతూహలంతో గడతోసహా చుట్టూ తిరిగాడు ఆ గడ మా శ్రీమతికి తగిలి నా రొమ్మును తాకి చివరకు బల్లపై పెట్టివున్న, పెళ్లి కానుక కోసమై తెచ్చిన, గడియారాన్ని పప్పు పప్పుచేసి తనయాత్ర ముగించింది! నాకు ఒళ్లుమండింది. గోపాలంగాడి చేతిలోనుంచి గడను లాక్కుని గోడకానించాను వాణ్ని మింగేద్దామన్నంతకోపం వచ్చింది!

"ఏం జరిగిందేమిటి?" అంటూ సిద్ధమయ్యాడు మా సుబ్రహ్మణ్యం.

"నీ మొహం!" అన్నాను.

అర్ధరాత్రి హత్య

"ఇదేనాండీ రంగయ్యగారి భవనం?" అని ప్రశ్నించాడు ఆయువకుడు.

"అవునండి. ఇదేనండి" అని జవాబిచ్చాడు అరుగుపైన కూర్చొని ఉన్న రంగయ్యశెట్టి.

"నేను యీ ఊరికి క్రొత్తగా వచ్చానండి. ఇల్లుకొరకు వెతుకుతున్నాను" అన్నాడు.

ఆఊరిలో రంగయ్యశెట్టిది పెద్ద భవంతి. ఆయన ఆ భవనంలో ఒక ప్రక్కభాగంలో ఉండి మిగిలిన భవనం అద్దెకు యిస్తుండేవాడు. భవనం అన్ని హంగులతో కలకలలాడుతున్నది. కాని అద్దెమాత్రం చాలా ఎక్కువ చెప్పేవాడు. అద్దె ఎక్కువ మూలంగా శెట్టి భవనంలోనికి ఎవరూ అద్దెకు దిగేవారు కాదు. రంగయ్యశెట్టి బెంగపెట్టుకున్నాడు ...... ఇన్నాళ్లకు మళ్లా తన యింటిలో అద్దెకు దిగుటకు వచ్చేరని తెలవగానే ఆనందం పట్టలేక పోయాడు. ఆ యువకుడి పేరు రామారావు. అతడు ఊరంతా మంచియిల్లుకోసం తిరిగాడు. కాని మంచిఇల్లు ఎక్కడా దొరకలేదు. రంగయ్యశెట్టి యిల్లు చూచి చాలా సంతోషించాడు రామారావు. రంగయ్య చెప్పిన

కె. పి. రావు

ఎక్కువ అద్దెకు కూడ ఒప్పుకొన్నాడు. రామారావు యింటికి అడ్వాన్సు యిచ్చి రెండు రోజులలో భార్యను తీసుకొనివచ్చి యింటిలో ప్రవేశిస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

రెండు రోజులు గడచిన తరువాత రామారావు భార్యను తీసుకొని వచ్చి యింటిలో ప్రవేశించాడు. భార్య స్వభావం భర్త స్వభావం పరస్పర విరుద్ధమైనవి. వారిద్దరు ప్రతీ చిన్న విషయానికి దెబ్బలాడుకొనేవారు ఒకరు తూర్పు అంటె మరొకరు పడమర అంటారు.

రంగయ్యశెట్టి వీరి తగువులు తీర్చలేకపోయేవాడు. రాక రాక వీళ్లు యింటిలో అద్దెకు దిగారు. వీళ్లుపోతే యింత అద్దె యిచ్చేవారు మరి దొరకరని రంగయ్య ఆరాటం.

"ఏమండీ రామారావుగారూ మీరు యిలాగ ప్రతివిషయానికి ఆడవాళ్ళతో పోట్లాడుతుంటె ఎట్లాగండి? మనం మగవాళ్ళం ఏదో విధంగా సర్దుకు పోవాలిగాని" అని రామారావుకు నచ్చచెప్పపోయేవాడు.

కాని రామారావు యివి ఏమీ వినేవాడు కాడు. ఇలా కాదని రంగయ్యశెట్టి సుశీలకు నచ్చచెప్పబోయాడీవిధంగా - "చూడమ్మా! ప్రతివిషయాని కిట్లా దెబ్బలాడుతే ఎట్లా సంసారంచేస్తావమ్మా? చూచి చూడనట్లు తప్పుకొని పోవాలికాని" అని.

సుశీల యిది విని "మీకు తెలియదులెండి. యీయనకు తన పంతమే నెగ్గవలెనని గర్వం. నేనేనా అంత తక్కువదాన్ని" అనేది.

రామారావు సుశీలలమధ్య దెబ్బలాట జరుగనిరోజులేదు. వీళ్ళ దెబ్బలాటలవలన ఆ వీధిలోనివారికి

వృశ్చిక లగ్నంలో పెళ్లి

కోపంతో గోడమూలను వున్న తేలుని చూపించాడు గోపాలం.

సుబ్రహ్మణ్యం కీటక భీకరుడు! చిన్నప్పటినుంచీ తేళ్లను, పాములను చంపటం వాడికి సరదా! ధైర్యంగా ముందుకు నడిచాడు. తేలుని సమీపించి, వంగి, బాగా పరీక్షించాడు. కుడికాలు బూటుతో దాన్ని కదిపి క్రిందపడవేశాడు. అటూ యిటూ కదిపి చూశాడు. వెనక్కి తిరిగిఅన్నాడు.

"మ్యునిసిపాలిటీ వాళ్లచేత ఈమధ్య ఇంట్లో "స్ప్రేయింగ్" చేయించారా ?"

"అవును! నిన్ననే!" అన్నాను.


"మరి చెప్పవేం! ఆ తేలు చచ్చిపోయింది!"

అప్పటికి ప్రాణం కుదటపడింది. ఒక నిట్టూర్పు విడిచి ముహూర్తం మించకుండా పెళ్లికి చేరుకున్నాము. ★

రాత్రులందు నిద్ర లేకుండాపోయేది రంగయ్యశెట్టి "ఏదో కొత్త సంసారం కొద్దిరోజులకు వారే దెబ్బలాటలు మానివేస్తారు" అని సర్ది చెప్పేవాడు ఆవీధివారితో

ఒకరోజు అర్ధరాత్రి పెద్ద గలభా జరిగింది రామారావు యింటినుండి "అమ్మో! చంపకండి! చంపకండి!! బాబోయ్!" అన్న కేకలు వినిపించసాగాయి వీధిలోనివారంతా నిద్ర నుండి అదిరిపడి లేచారు యింకేముంది - ఆ దుర్మార్గుడు ఆ పిల్లను చంపివేస్తున్నాడనిలాంతర్లు, కర్రలు పుచ్చుకొని పరుగెత్తుకొని వచ్చారు రంగయ్యశెట్టికి యీ కేకలు విని పై ప్రాణాలు పైకే పోయాయి భలే వారికి యిల్లు అద్దెకు యిచ్చాంరా భగవంతుడా అని అనుకోసాగాడు

ఆఖరుకు అంతా చేరి ధైర్యం చేసి రామారావుగది తలుపులు తెరవమనీ బాదారు గది తలుపులు తెరచుకొన్నాయి అందరు ఒక్కసారి ఆశ్చర్యపడ్డారు రామారావు చేతిలో ఒక ఎలుకను పట్టుకొని బయటకు వచ్చాడు అదిచూచి అందరూ ఒక్కసారి ఘొల్లున నవ్వారు ఎలుకంటే సుశీలకు భయమని అందరికీ తరువాత తెలిసింది. ఆమెను ఎలుకభయమునుండి రక్షించుటకు రామారావు ధైర్యంచేసి అర్ధరాత్రిన యీ హత్య చేశాడట! అందరూ తమ తొందరపాటుకు విచారిస్తూ నవ్వుకొంటూ యిళ్ళకు చేరుకొన్నారు ఆరోజునుండి రామారావు సుశీలలమధ్య దెబ్బలాట జరగలేదు - ! ★



ఆంధ్ర బాలానందసంఘం, త్యాగరాయ నగర్ శాఖవార్షికోత్సవం క్రితం నెల జరిగినప్పుడు ఆశాఖలోని నృత్య విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యం

ఫొటో . పి గంగాధరరావు, మద్రాసు.

విజ్ఞానవీధులు

"డాక్టర్"

చిట్టిప్రశ్నలకు జవాబులు

రత్నకుమారిగారు, హైదరాబాదు

—ఎండలో కట్టిన వస్త్రము గదులలోకి వెలుగుని పరావర్తముచేసినట్టే చంద్రబింబము సూర్యరశ్మిని వెన్నెలగా పంపిస్తుంది. వేడిమిని ఎక్కువగా పరావర్తము చెయ్యలేవు ఈ రెండూను. చంద్రబింబము తారులాగ నల్లగా ఉండినట్లైతే వెన్నెల ఇప్పటికన్న ఎక్కువ వేడిమిని కలిగియుండును.

* * *

చంద్రా వెంకటరెడ్డిగారు, కమలాపురం.

—బ్లాటింగు పేపరుముక్కమీద కుట్టు సూదినిపెట్టి, ఆ ముక్కని నీటి ఉపరితలము మీద మెల్లగా దింపి విడవండి బ్లాటింగు కాగితము నీటిని పీల్చుకుని నీటి అడుక్కి దిగిపోతుంది. సూదిని, రబ్బరుపొరని పోలే నీటి ఉపరితలం నిలబెట్టుతుంది. దీపపు మసినికూడా నీరు ఈరీతిగనే నిలబెట్టుతుంది పెసలూ సెనగలూ నీటిలో దిమ్మరించినప్పుడు కొన్నిగింజలు నీటిమీద నిలబడతాయి. నీటిని వేలితో నీటిలోపలికితోస్తే తేలిపోక, దిగిపోతాయి అంటే అసలు నీటిలో మునిగేవే ఇవి. నీటిమీది పొరమీద తేలినవికాని నీటిలో తేలవు.

* * *

కోశయ్యగారు, వుప్పుగుండూరు.

—తుమ్మచెట్టు, చివుళ్ళకోసని పిండి పదార్థము తయారుచేస్తుంది. దానికోసమే కంచెచీమలు దాని కొమ్మలనిండా ప్రాకి "కాపలాపని" చేస్తాయి.

* * *

ఏలూరి వీరరాఘవరావుగారు, నిడదవోలు.

—ఏ వస్తువు మనకి కనబడడానికేనా ఆ వస్తువునుండి మనకు చేరే కాంతి కారణము. ఈ కాంతియొక్క తీక్షత దూరము రెట్టింపైతే నాలుగోవంతుగా తగ్గిపోతుంది. దూరము మూడురెట్లైతే తొమ్మిదోవంతుగా తగ్గిపోతుంది కనక విమానమువల్ల మననైపు మరల్చబడిన కాంతి త్వరగా హరించిపోతుంది. నక్షత్రాలు చాలా దూరంగా వున్నప్పటికీ అవి సూర్యునికన్న ఎన్నోరెట్లు పెద్దవి గనకనూ, అవి స్వతః ప్రకాశకములు గనుకనూ ఇంకా అంత మాత్రంగా కనబడుతూన్నాయి విమానానికి స్వంతప్రకాశము లేదుగదా?

* * *

యక్ నరసయ్యగారు, మిరియాలగూడెం.

—చెమట అన్నది మన చర్మముపైన గల రంధ్రములద్వారా పైకివచ్చే అనవసరపుద్రావణము వేసవిలో, గాలిలో నీటియావిరి జాస్తిగా వుంటుంది. కనక జంతువుల చెమటలోని నీరు ఇగిరి గాలిలో చేరడానికి వీలు తక్కువ చెమట ఇగిరినచో శరీరపు తాపక్రమము తగ్గగలదు ఎండవేడిమి ఎక్కువగానుండునట్టి వేసగిలో ఇది అవసరము. శరీరపువేడిమిని తగ్గించు యత్నములో చర్మము ఎక్కువ చెమటను వెలువరించును ఎంతచెమట ఆరును? అన్నది గాలితో అప్పటివున్న తేమనుబట్టియుండును.

* * *

క. విజయరామమోహన్ గారు, రాజోలు.

—భూమి కంపిస్తూన్నట్లు చూపించే యంత్రమే భూకంపాన్ని సూచించే సీస్మొమీటరు, చూరునకు ఒక దారముకట్టి, నేలకి చేరువగా ఒక బరువైన బంతిని ఆదారము రెండోకొనకి కట్టి ఈ బంతికి అడుగున పెన్సిలుముల్లు గుచ్చి నేలమీద పరచిన తెల్లకాగితముమీద ఈ పెన్సిలు గీత గీసేటట్టు ఏర్పాటు చెయ్యండి ఇప్పుడు భూమి కంపిస్తే భూమీ, దానిమీది తెల్లకాగితమూ కంపిస్తాయి చూరుకూడా కంపిస్తుంది గాని, బంతిమాత్రము జడత్వమువల్ల ఉన్నచోటునే ఉంటుంది మొదట. కనక బంతికి దిగువన గుచ్చిన పెన్సిలు కాగితముమీద గీత గీస్తుంది సీస్మొమీటరు ఇలాటి సాధనమే ఏర్పాటు కొంత భిన్నము గీతనుబట్టి భూకంపమునూ, కంపముయొక్క శక్తినీ కనుక్కుంటూరు.

* * *

యూ నరసింహాచార్యులుగారు, వరంగల్లు.

"బాలానాం రోదనం బలం" అంటే చిన్నపిల్లలు ఏడేవా ఏడ్పు బలంవల్ల,—అంటే ఏడ్చి—సాధిస్తారన్నమాట. అంతేగాని పిల్లలకి ఏడ్చినట్లయిన బలము వచ్చునని అర్థము కాదు.

★

పసిపిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

జమ్మి వారి "లివర్ క్యూర్"

నెలసరి మకాములు.

రోగుల సదుపాయం కొరకు, ఈ దిగువ తెలిపిన ప్రదేశాలలో నెలనెలా అదే నియమిత తేదీలలో మా డాక్టరును సంప్రతించుటకు ఏర్పాట్లు గావించబడినవి.

సంప్రతించు వేళలు { ఉదయం: 9 గం॥ నుండి 11 గం॥ వరకు మాత్రమే
మధ్యాహ్నం: 3 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు మాత్రమే

ఊరు	తేది	విలాసము
గుంటూరు	14-వ తేది (2 పూటలూ)	మె॥ జరూ మెడికల్స్, మెయిన్ రోడ్డు.
మచిలీపట్నం	16-వ తేది (2 పూటలూ)	మె॥ ఆనందా ఫార్మసీ, కెమిస్టులు, మెయిన్ రోడ్డు.
ఏలూరు	18 వ తేదీ (2 పూటలూ)	మె॥ రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు,
రాజమండ్రి	19 వ తేది (2 పూటలూ)	మె॥ ఈశ్వరదాస్ & కంపెనీ, మెయిన్ రోడ్డు.
కాకినాడ	20-వ తేది (2 పూటలూ)	మె॥ వి. ఎల్. మూర్తి & సన్, కెమిస్టులు, డ్రగిస్టులు, మార్కెట్ రోడ్డు.
విశాఖపట్టణం	21-వ తేది (2 పూటలూ)	మె॥ వైజాగ్ మెడికల్ స్టోర్స్, మెయిన్ రోడ్డు

జమ్మి వెంకటరమణయ్యా అండ్ సన్స్

హెడ్డాఫీసు — మద్రాసు 4

గవర్నరుపేట, విజయవాడ. ఓరుగంటివారివీధి, విజయనగరం.

సినిమాలు, విమర్శలు

ప్రస్తుతం తెలుగులో భక్తుల జీవితచిత్రాలేమి, పౌరాణిక కథల చిత్రాలేమి పది పదిహేనుదాకా నిర్మాణానికి సంకల్పించబడి ఉన్నాయి వీటిలో నిర్మాణంలో కొన్ని, నిర్మాణానికి సిద్ధంగా కొన్ని ఉన్నాయి వీటిలో చాల వరకు పూర్వం ఒకసారి నిర్మింపబడినవే

ఏమాదిరి చిత్రాలు తీయాలీ అని శాసించే అధికారం రాజ్యాంగరీత్యా దేశంలో ఎవరికీ లేదు. కొన్ని సెన్సార్ నియమాలకు లోబడి ఏ కథనైనా తీసుకుని చిత్రం నిర్మించే హక్కు ప్రతి నిర్మాతకూ ఉన్నది అయితే నిర్మాతల స్వాతంత్ర్యం కూడా, సంకెళ్లు లేని సంపూర్ణ స్వాతంత్ర్యం కాదు డబ్బిచ్చి చిత్రం చూసే ప్రతి ప్రేక్షకుడూ నిర్మాతల స్వాతంత్ర్యానికి ఒక సంకెల వేస్తున్నాడు అధిక సంఖ్యాకులైన ప్రేక్షకులు ఏ రకం చిత్రాన్ని అభిమానిస్తే, లేక ఏ రకం చిత్రాన్ని అభిమానిస్తారని తోస్తే, ఆ రకం చిత్రాన్నే నిర్మాతలు తీస్తారు సినిమాపరిశ్రమ బాగా లాభాలు వస్తే తప్ప కొనసాగని భారీ పరిశ్రమల్లో ఒకటి కనుక, నిర్మాతలు ప్రేక్షకుల అభిరుచులను అనుసరించే వ్యవహరిస్తారు నిర్మాత వ్యక్తిగత అభిప్రాయాలేమైనా, సినిమా తీయవలసివచ్చేటప్పటికి, ప్రేక్షకుల అభిరుచులనే కొలబద్దగా స్వీకరిస్తాడు ప్రతి భారీపరిశ్రమా ఇలాగే నడుస్తోంది ఇందుకు సినిమాపరిశ్రమ నొక్కదాన్నే విమర్శించవలసిన అవసరం లేదు

ఈ కారణంచేత పౌరాణిక చిత్రాల పునర్నిర్మాణంపై ప్రేక్షకుల అభిప్రాయాలెలా ఉంటాయో పరిశీలించడానికి ఈ సినిమాశీర్షికలో కొన్నాళ్ళ క్రితం ఒక చర్చ ప్రారంభింపబడింది ఆ చర్చకు ఒక వందమందికిపైగా పాఠకులు తమ అభిప్రాయాలు పంపారు. వీటిలో కొన్నిటిని మాత్రమే ప్రచురించడానికి వీలైంది. ఈ చర్చఫలితం 18 8 54 వారపత్రికలో ఇవ్వబడింది.

ప్రేక్షకులలో తమ అభిప్రాయాలను సాధ్యమైనంత సహేతుకంగా వెల్లడించ కలిగినవారు పౌరాణికచిత్రాలనుగూర్చి ఏమనుకుంటున్నారో పరిశీలించడానికి, వారి అభిప్రాయాల ప్రకటనకు అవకాశం కలిగించడానికి ఆ చర్చ ప్రారంభించబడినది ఈ చర్చవల్ల నిర్మాతలకు కూడా లాభం ఉండకపోదు తాము తీసే చిత్రాల్ని గూర్చి ప్రేక్షకులు ఏమనుకుంటున్నారో తెలుసుకోడానికి పత్రికలు ముఖ్య సాధనాలు.

అయితే ఈ శీర్షికలో ఈ చర్చ జరగడం, కొందరికి బాధ కలిగించినట్లు తోస్తుంది సినిమాకు సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రేక్షకులు విమర్శించి తీరాలి కనుక విమర్శిస్తున్నారని కొందరు భావించారు. సినిమాలు ప్రజలజీవితంలో స్థిరపడ్డాయి వీటిమీద ప్రజలకు ఆసక్తి ఉండడం అసహజంకాదు అదీకాక సినిమాకు సంబంధించిన ప్రతి విషయాన్ని వివరంగా పాఠకులకోసం ప్రకటించే సినిమా పత్రికలూ, ఇతరపత్రికలు చాలా ఉన్నాయి. ఈ పత్రికలను చదివే పాఠకులకు సినిమా తారల జీవితచరిత్రల దగ్గిర్నించి, సినిమా కళ ప్రయోజనందాకా అన్ని విషయాలూ కరతలామలకాలై ఉంటాయి, ఇన్ని పత్రికలు పనికట్టుకుని సినిమా విశేషాలు అందజేస్తుంటే పాఠకులు వాటిపై అభిప్రాయాలు ఏర్పరచుకోకుండా ఉండడమూ, వాటిని వ్యక్తపరచకుండా ఉండడమూ అసంభవం సినిమాలపై పాఠకులలో సహజంగా ఉన్న కౌతుకాన్ని పత్రికలు కొంతవరకూ ప్రతిబింబిస్తున్నాయి, కొంత వరకూ ఎక్కువ చేస్తున్నాయి అందుచేత పాఠకులు సినిమాకు సంబంధించిన విషయాల్లో విమర్శనాదృష్టితో పాల్గొనడంలో అసహజం ఏమీ లేదు. అలాగే, పౌరాణిక చిత్రాల పునర్నిర్మాణంపై చర్చించడం కూడా బేసబబు కాదు.

* * *

పత్రికలకూ, సినిమాలకూ సహజవైరం ఏదో ఉందనీ, సినిమాలమీద పత్రికలకు ఈర్ష్య ఉండడం సహజమనీ, అందుచేత పత్రికలు సినిమాలను నిందిస్తూ ఉంటాయనీ కొందరు భావిస్తున్నారు

సినిమాలు లక్షలాది ప్రజలకోసం ఉద్దేశించబడినవి. ఈ లక్షలాది ప్రజల్లో చదువు వచ్చినవారికన్న చదువు రానివారే ఎక్కువ మంది ఉన్నారు. వీరే సినిమాలకు ప్రధాన పోషకులు. పత్రికలు చదువుకున్నవారికోసం మాత్రమే నడపబడుతున్నాయి. వీరు ప్రస్తుతానికి మనదేశంలో అల్పసంఖ్యలో ఉన్నారు. కనుక సినిమాల కార్యరంగం వేరు, పత్రికల కార్యరంగం వేరు. సినిమాలకు సినిమాలకు పోటీ ఉండవచ్చును. పత్రికలకూ పత్రికలకూ పోటీ ఉండవచ్చును. ఈ పోటీ ధోరణి ఒకరినొకరు నిందించుకోడానికి కాక ఆయా పరిశ్రమల అభివృద్ధికి దారితీసేటట్లయితే, అది హర్షించదగినదే కాని, గర్హించదగినది కాదు. పత్రికలకూ సినిమాలకూ 'యాచకో యాచకశ్శత్రుః' అనే సామెత ప్రకారం వైరాన్ని, పోటీని అంటగట్టడం ఎంత హాస్యాస్పదంగా ఉందంటే, ఈ వాదాన్ని వివరంగా పరిశీలించడం కూడా దండగే.

అయితే మా వారపత్రిక సినిమాలపట్ల ఇటువంటి శత్రుభావం చూపుతోందని కొందరు భావిస్తున్నందువల్ల, ఈ అపోహను ఖండించవలసి వస్తోంది. సినిమాలనుండి ప్రజల్ని రక్షించడానికి మా వారపత్రిక కంకణం కట్టుకున్నదని వీరు ఆరోపిస్తు

స్వయంసిద్ధ

(36-వ పేజీ తరువాయి)

చండి మామగారి ముఖంకేసి దిటవుగా చూస్తూ "నేను సూటిగా ఉన్న యథార్థాన్ని ఉన్నట్లు చెప్పాను మామగారూ! ఏ భ్రాంతియితే ఇన్నాళ్ళనుంచీ పడుతున్నారో, ఇప్పుడుకూడా అదే భ్రాంతి పడుతున్నారు. తమరు విచారణ చెయ్యటానికని యెప్పుడయితే వచ్చారో – దానికవసరమైన కాగితాలూ మొదలైనవి ఎదుట సిద్ధంగా ఉన్నప్పుడు – వాటిని స్వయంగా చూడకుండా ఇలా మాట్లాడటం భావ్యమేనా?" అని అడిగింది.

హరినారాయణబాబు గట్టిగా నిట్టూరుస్తూ కుర్చీలోంచి లేచి నిలబడి, దీర్ఘనిశ్వాసతోపాటు – రుద్ధకంఠంతో "హూఁ" అన్నాడు

చండి రెప్పవాల్చకుండా చూసింది మామగారు తననుకూడా రమ్మనమని సంజ్ఞ అయినా చెయ్యకుండానే – వరండాలోకి ఉన్న గుమ్మంలోనుంచి తమ చదువుల గదిలోకి వెళ్ళిపోతున్నాడు. (సశేషం)

★ సినిమాలు, విమర్శలు ★


న్నా? అనీతిని బోధించే సినిమాలను, అవినీతిని ఆకర్షవంతంగా చూపించే సినిమాలను ఎవరూ హర్షించరు అయితే సినిమాలన్నీ అవినీతిని బోధిస్తున్నాయని, సినిమాలను ప్రజలు చూడకూడదనీ మా పత్రిక ఎన్నడూ వ్రాయలేదు సినిమాపరిశ్రమ దేశంలో స్థిరపడిపోవడమే కాక, అనేకులకు జీవనోపాధినీ, ఇంకా అనేకులకు వినోదాన్ని కల్పిస్తోంది నిర్మాతలు ఆశించినా, ఆశించకపోయినా, ఈ దేశంలో కళా వ్యాసంగానికి సినిమాయే కొంతవరకూ ఆధారంగా ఉన్నది కనుక సినిమాపరిశ్రమ పోవాలని ఎవరూ కోరడంలేదు ఈ పరిశ్రమలో కొంత మంచీ, కొంత చెడూ ఉన్నది సినిమా పరిశ్రమ స్థిరపడిన మాట ఎంతనిజమో, అది అరాజకంలో పడినమాటా అంతే నిజం తయారయ్యే చిత్రాల్లో కొన్ని సంతృప్తికరంగానూ, కొన్ని అసంతృప్తికరంగానూ ఉంటున్నాయి వీటిలో అవాంఛనీయ విషయాలను విమర్శించడం, వాంఛనీయమైనవాటిని ప్రోత్సహించడం అవసరం


పైగా, అసంఖ్యాకులైన ప్రజల మనస్సులను ఇంత సులభంగా, శీఘ్రంగా ఆకర్షించ గల శక్తి సినిమాలకున్నంతగా మరి దేనికీ లేదు ప్రజల అభిరుచులను తీర్చిదిద్ది, రూపొందించడంలో సినిమాను పోలిన కళ మరొకటి లేదు ముఖ్యంగా యువతీ యువకుల ప్రవర్తన, ఆలోచనలు, స్వభావాలు అన్నిటిమీదా సినిమాలకు అమోఘమైన ప్రభావం ఉంది సంఘపరంగా ఆలోచించే ప్రతి రచయితా, విమర్శకుడూ ఈ ప్రభావాన్ని గుర్తించకుండా ఉండలేడు ఈ ప్రభావంలో ఉన్న మంచిని మాత్రమే హర్షించి, చెడును గర్హించకుండా ఉండలేడు ఈ బాధ్యత ఎవరూ అతని నెత్తిపై పెట్టనవసరం లేదు అతనికతడే ఈ బాధ్యతను స్వీకరిస్తాడు ఈ బాధ్యత అతనికి లేదంటే, ఇక దేశంలో ఏ సాంఘిక కార్యకలాపానికీ అవకాశం గాని, అవసరం గాని లేదు 'ఎవరికి వారే, యమునా తీరే' అన్నట్లయితే, ప్రభుత్వం గాని, ఇతర ప్రజాహిత సంస్థలు గాని ఉండవలసిన అవసరం లేదు సంఘపరంగా, బాధ్యతాయుతంగా ఆలోచించవలసిన అవసరం ఉన్ననాడే, ప్రభుత్వాల అవసరమూ, పత్రికల అవసరమూ, విమర్శకుల అవసరమూ కలుగుతుంది

సినిమాలలోని మంచి చెడ్డలు నిర్మాతల కొక్కరికే సంబంధించిన విషయాలు కావు సినిమాలకు సంఘం మీద సాటిలేని ప్రభావం ఉండడంవల్లనే, సంఘపరంగా ఆలోచించే విమర్శకులు అవసరమవుతున్నారు ఇంతమాత్రాన సినిమాలనుండి ప్రజలను రక్షించడానికి పత్రికలు కంకణం కట్టుకున్నాయని కొందరు నిందించడం సమర్థనీయంగా లేదు మా వారపత్రిక ఇటువంటి కంకణం ఏమీ కట్టుకోలేదు విమర్శకులనుండి సినిమాపరిశ్రమను రక్షించడానికి కొందరు కంకణం కట్టుకుని ఉండవచ్చును సినిమాలలో కళాదృష్ట్యా కనిపించే మంచి చెడులను చూపించి, మంచిని ప్రోత్

అంతఃపురంలో అక్బర్, జోద్ బాయ్

అంజలీవారి "అనార్కలీ" లో ఒక సన్నివేశం రంగారావు, కన్నాంబ





చక్రవర్తి అని తెలిసి సంభ్రమంతో సలాం చేస్తున్న అనార్కలి.
ప్రఖ్యాత ప్రణయ కథ "అనార్కలీ"లో రంగారావు, అంజలీదేవి.

హించడం, సినిమాలకు సంబంధించిన వార్తలను పాఠకులకు అందజెయ్యడం మాత్రమే ఈ సినిమాశీర్షిక ప్రయోజనం అంటే, అది యథార్థానికి సన్నిహితంగా ఉంటుంది.

సినిమా ప్రొడ్యూసర్లను, డైరెక్టర్లను, తారలను ఇవతమోళ్య కళాబ్దపు శత్రుపక్షాలుగా భావించే పత్రికావిలేఖరులున్నారని మరొక ఆరోపణ. బహుశా ఈ ఆరోపకుల దృష్టిలో తారలు, తదితరులు అప్పుడే స్వర్గంనుండిదిగివచ్చిన దేవతాగణాలై ఉండవచ్చును. మా వారపత్రికకు సంబంధించినంతవరకూ, సినిమా వారికి రాక్షసత్వాన్నిగాని, దేవత్వాన్నిగాని ఆపాదించే ప్రయత్నం జరగలేదని సినిమా వారికీ, పాఠకులకూకూడా స్పష్టంగా తెలిసే ఉంటుంది.

సినిమాలలో అంతా మంచే ఉన్నది, లేక అంతా చెడే ఉన్నది అని కళ్లుమూసుకోవడం వివేకంకాదు. సినిమానిర్మాతలు తీసిన అన్ని చిత్రాలూ అద్భుతంగా లేక పెద్దసంస్థలు తీసిన చిత్రాలుకూడా అన్నీ ఉత్తమంగా లేకపోవచ్చును. గొప్పకళను సృష్టించడం అందరికీ, అన్ని వేళలా సాధ్యమయ్యే పనికాదు. లోపాలను చూపినంత మాత్రాన, ఒక పత్రిక సినిమాపరిశ్రమకు శత్రువూ కానక్కర్లేదు; అర్థంలేని ప్రశంసలు కురిపించినంతమాత్రాన మిత్రమూ కానక్కరలేదు. ఈ శీర్షికలో వివిధచిత్రాలను సమీక్షించేటప్పుడు, మంచి ఉందనిపించినచోట ప్రశంసించడం, చెడు ఉందనిపించినచోట విమర్శించడం జరిగింది. కళాదృష్ట్యా చేయబడిన ఈ ప్రశంసలు, విమర్శలు నిర్మాణాత్మకంగానే ఉంటున్నాయి గాని శత్రుభావం వెల్లడించేవిగా ఉండడంలేదు. "అవ్వయ్యార్" చిత్రంపై ఈ శీర్షికలో పడిన ఒక విమర్శను చదివి, తెలుగులో బాక్సాఫీస్ వద్ద అపజయమంటే ఎరగని ఒక అగ్రశ్రేణి దర్శకుడు, ఆ విమర్శ చాలా చక్కగాను, సహేతుకంగాను ఉందని అన్నారు. సినిమాలపై మా వారపత్రికకు ఏదో ఈర్ష్య ఉండేరు. ఇంకా పలువురు నటులు, రచయితలు, పాఠకులు ఈ శీర్షికలోని సమీక్షలపై అదే భావం వెల్లడించారు.

* * *

ప్రజలను సినిమాల అవినీతినుండి రక్షించడానికి మా వారపత్రిక ప్రయత్నిస్తోందని ఆరోపించేవారికి ప్రజల్నిగూర్చి చాలా చిత్రమైన అభిప్రాయాలున్నాయి. ప్రజలలో అవినీతి బాగా ప్రబలినప్పుడే వారికి నీతులమీదికి బుద్ధి పోతుందనీ, ప్రస్తుతం ప్రజలు చాలా అవినీతిపరులుగా ఉన్నారనీ, అందుచేత వారికి నైతికంగా జిహ్వాచాపల్యం ఎక్కువౌతోందనీ, ఈ చాపల్యాన్ని తీర్చడానికి పత్రికలూ, సినిమాలు ఉపయోగపడుతున్నాయని వీరివాదన. ప్రజల నీత్యవినీతులమీద, పత్రికల, సినిమాల ప్రయోజనాలమీద వీరి భావాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. ప్రజలంతా అవినీతిపరులవుతున్నారన్నా, అందుచేత వారికి నీతిచాపల్యం ఎక్కువౌతోం

"పరివర్తన"

ప్రేక్షకుల అభిప్రాయాలు

జనతావారి పరివర్తన ఈ మాసారంభంలో ఆంధ్రదేశంలో విడుదలై, విజయవంతంగా నడుస్తోంది. ఇది ఆంధ్ర ప్రజల అభిమానం చూరగొంటుందనిపిస్తోంది. వినోదానికి వినోదం, కథలో పటుత్వం ఉన్న కొద్ది చిత్రాల్లోనూ ఇది ఒకటి ఈ చిత్రం ఒక మిక్స్చర్. కొంచెం స్టంటూ, మోసగాళ్ల ఎత్తు పైఎత్తులూ, చిన్న తరగతి ప్రేమ అన్నీ వున్నాయి

ఎక్కడా మొదట సూచించకుండా, అన్నదాన సమాజంలో జరిగిన ఆనందరావు సుందరమ్మల పెళ్ళిమాత్రమే ఈ చిత్రంలో పరివర్తనను సూచిస్తుంది కాని మిగతా కథంతా మామూలు పరిణామ రీతుల్ని అనుసరించే నడిచింది

తన జమిందారీ వ్యవహారాలన్నీ చక్కబెట్టి ఆస్తిని వృద్ధిచేసి చేతి కప్పగించిన దివాన్ రామయ్యగారిపై ఆనందరావుకు కలిగిన ద్వేషకోపాలు, జాగ్రత్తగా, క్రమక్రమంగా మెట్టుపై మెట్టెక్కుతూ పరిణామం చెందుతూ వచ్చాయి "ఎలాగైనా ఆనందరావుగారు మీ తరవాతేగా!" అని బోర్డుమ్మాలు హెడ్ మాస్టరు అన్న మాటతో నాటబడ్డ ద్వేషబీజం "రామయ్యగారి మాట కాదనటానికి వీరికి దమ్ములుండొద్దూ" అనే గుసగుసలవల్ల ఏర్పడ్డ పౌరుషంతో మొలకెత్తింది. తన ఎస్టేటువల్ల పేరుపొంది, తన ఎదురుగుండానే తనను కాదని రామయ్య వార్షికోత్సవానికి అధ్యక్షతవహించి మర్యాద పొందటంతో చిగిర్చిన ఆ మొలక, నౌకర్లూ చాకర్లనోటినుంచి రామయ్యనుంచి వచ్చే ప్రతీమంచిమాటతోటి పెరిగింది రామయ్య తన ప్రమేయం లేకుండానే తన వ్యవహారాలు చక్కబెడుతున్నాడనే కోపం ప్రజ్వరిల్లి అన్నదాన సమాజ విరాళ విషయంలో పూర్ణత్వంజెంది రామయ్య దివాన్గిరీకి స్వస్తి చెప్పించింది ఈ పరిణామానికి, చలపతి పిచ్చయ్యల చెప్పుడు మాటలు పూర్తిగా తోడ్పడ్డాయి

రామయ్య సంసారమంటే ఆనందరావులో కలిగిన ఆ ద్వేషంకూడా క్రమంగానే నిష్క్రమించింది. తన ప్రాణస్నేహితులు, తను నమ్మినబంట్లు తనకి టోపీవేసి గోతిలో దింపారు నాగన్న పూర్వపు హెచ్చరికను పాటించని ఆనందరావు, ఉన్న ఆస్తి అంతా ఊడిపోయే పరిస్థితుల్లో "బహుశా చలపతే ఆ దస్తావేజుని కాజేసుంటాడు" అన్న విషయాన్ని నమ్మవలసి వచ్చింది బికారిగా, రోగిగా, తను విరాళమివ్వ నిరాకరించిన సమాజాన్ని చేరాడు భూతదయ లక్ష్యంగా పెట్టుకొని సుందరం, సేవచేయటానికి వెనుకాడక సోదరుడు సత్యంతో కూడ వాదించి, ఆనందరావుని కాపాడడం, మిత్రత్వంకోసం వెదకే అతని హృదయంలో సత్య సుందరాలకు తావు దొరికింది. రౌడీమూకలవద్ద సత్యం చూపిన విశ్వాసం, అభిమానం, వారి స్నేహాన్ని బలవత్తరం చేశాయి.

నటీనటులలో పెరుమాళ్లు నాగన్నగా, దొరైస్వామి రామయ్యగా, బాల నటుడు నాగేశ్వరరావు శివంగా చక్కగా నటించారు. ముఖ్య పాత్రధారులు, సావిత్రి, ఎన్ టి. రామారావు, నాగేశ్వరరావులు తమపాత్రలను సమర్థతతో నటించారు. చలపతిగా రమణారెడ్డి వినోదకరంగా నటించాడు. చలపతి, కాసులుసైడ్ లవ్ కొంచెం వెకిలిగా ఉన్నా, పిచ్చయ్యలో కొంచెం 'ఓవర్ యాక్షన్' ఉన్నా అవంత పెద్ద లోపాలు కావు. బొమ్మల బండివద్ద పిల్లల ఆటపాటలు అసహజంగా ఉన్నాయి. ఇక జైళ్లలో ఖైదీల పాట ఈమధ్య చిత్రాల్లో పరిపాటయిపోయినదే

పాటలు, సంగీతం బాగున్నాయి. "నందామ" అన్న పాట హైడ్రోజన్ బాంబు మొదలు పూరిమన్య మ్రిరిరకూ ప్రపంచపు పోకడలన్నీ ఏకరువు పెట్టింది. నిర్లక్ష్యం, అసహ్యం వ్యక్తపరచడానికి బూటుకాళ్ళు క్లోజప్పూ, సుందరమ్మ చేతినీళ్ల గ్లాసులోంచి ఆనందరావు ముఖం క్లోజప్పూ, డైరక్టర్, ఫోటోగ్రాఫర్ల నైపుణ్యానికి నిదర్శనాలు.

మొత్తంమీద "పరివర్తన" ఉత్తమ శ్రేణికి జెందిన సాంఘికచిత్ర మనడానికి సందేహం లేదు. ప్రసిద్ధ నటీనట బృందం ప్రేక్షకుల్ని మరింత ఆకర్షించటానికి తోడ్పడుతుంది.

సత్యం—కాకినాడ.

* * *


ధనంపై మానవులకున్న మమకారమే మానవత్వానికన్నా, ధనానికే విలువ పెరిగేటట్టు చేస్తుంది ఈ ధనమే మంచీ చెడూ విచక్షణను మరపించి, అమాయకులను బాధపెట్టడమే కాకుండా చివరకు వ్యక్తి పతనానికి కూడా కారణమౌతుంది

ఆనందరావుగా ఎన్ టి రామారావు తన పాత్రను తాను చక్కగా పోషించుకొన్నాడు తన తండ్రి ఎంతో నిజాయితీగా బ్రతికి, చివరకు ఆనందరావు చేత మాట లనిపించుకొని తనఉద్యోగంకూడా మానుకున్నపుడు ఆవేశపూరితుడై ఆనందరావుపై కత్తిగట్టిన సత్యంగా నాగేశ్వరరావు ఎంతో నేర్పరితనంతో నటించాడు పిచ్చయ్యగా చదలవాడ, చలపతిగా రమణారెడ్డి బాగానే నటించారు. కానీ చలపతి తలవూపు మాత్రం తగ్గిస్తే బాగుండు నేమో! మిక్కిలినేని, దొరస్వామి, పెరుమాళ్ళు, బాలసరస్వతి బాగానే నటించారు. రామకోటి పాత్ర అంత బాగుగాలేదు సత్యం చలపతిని నడి బజారులో తల్లబద్దలయ్యేట్లు సోడాకాయతో కొట్టినపుడు నెత్తురు కారుతున్నా అతడు తల వూపు మానలేదు. దీనికన్నా స్పృహ తప్పిపడినట్లు చూపిస్తే బాగుండేదేమో! "అవునంటారా! కాదంటారా!" అనే పాట ఆ చిన్న కుర్రవాని టోనుకు సరిపడలేదు. మ్యూజిక్ కూడా అంత బాగాలేదు అన్నిశెట్టివారి పాటలు కొద్ది దెబ్బ తిన్న

సినిమాలు, విమర్శలు

దానికే పత్రికలనూ, సినిమాలనూ వారు అభిమానిస్తున్నారన్నా కేవలం హాస్యాస్పదంగా ఉంది ప్రజల్లో అవినీతినీ, నీతి చాపల్యాన్నీ తూచడానికి వీరు ఏ 'స్కేల్స్' ఉపయోగిస్తున్నారో తెలియదు. పత్రికల, సినిమాల సాంఘిక ప్రయోజనాలపట్ల ఇంతకన్న 'సినికల్' దృక్పథం బహుశా మనకెక్కడా కనిపించదు. సామాజిక జీవనానికి అవసరమైన కొన్ని నియమాలను సమర్థించడం, కళలో ఉత్తమ ప్రమాణాలను సమర్థించడం, కొంతమంది సినిమానిర్మాతల స్వీయప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నంత మాత్రాన ఆ నియమాలను, ప్రమాణాలను తృణీకరించడం ఉచితం కాదు. అమల్లో ఉన్న నియమాలు, ప్రమాణాలు ఇప్పటి సమాజానికి, సహాయకారులు కావని భావించి కొత్తనియమాలను, ప్రమాణాలను ప్రతిపాదించడం వేరు; అసలు ఏ నియమాలు, ప్రమాణాలు అక్కరలేదు, స్వీయ ప్రయోజనం ఒక్కటే నీతి అని సమర్థించడం వేరు. కొన్నేళ్ళక్రితం తెలుగులో కొందరు రచయితలు ఇలాగే కేవలం సమాజ వ్యతిరేకమైన రచనలు చేశారు. ప్రస్తుతం వారి రచనలు ప్రజలమనస్సుల్లో కాక కాలగర్భంలో తలదాచుకుంటున్నాయి.

★



ఆత్మగౌరవంగల సూరయ్యను రంగయ్య అవమానిస్తున్నాడు.

"పల్లెపడుచు" లో సి ఎస్ ఆర్, ముక్కామల, జి వరలక్ష్మి

స్తులుగా కనిపించాయి ఇన్ని చిన్నచిన్న లోపా లున్నప్పటికి పినిశెట్టివారి కథ, సంభాషణ ఉండుటవల్లా, ముఖ్యంగా రామారావు నాగేశ్వరరావుల నటనా చాతుర్యంవల్ల ఈ చిత్రం ఆంధ్రదేశ మంతటా మహోజ్వలంగా నడుస్తుం దన టంలో సందేహంలేదు ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ ప్రకాశరావు గారు ప్రశంసనీయులు

కె ఎ సత్యనారాయణ

—తణుకు

* * *

ఇన్నాళ్లు చిత్రరంగంలో నాయకుల పాత్ర ధరిస్తూ ప్రసిద్ధికెక్కినవారు నాగేశ్వరరావు, రామారావు ప్రేక్షకులు వారిద్దరిలో ఎవరు బాగా నటించగలరో వని వాదించుకుంటూ వచ్చారు వారి వాదనకు సమాధానంగా జనతావారి "పరివర్తన" విడుదల అయింది చిత్రంలో యిద్దరివీ వేరు వేరు పాత్రలు ఒకరిది కష్టసుఖాలు తెలిసి, సమయోచితంగా, సహనం గలిగి నటించ వలసిన పాత్ర మరొకరిలో ధనగర్వం, అధికారం, అహంభావం పుట్టిపడాలి ఇద్దరికీ చిత్రంలో ఉత్తమంగా పోషింపబడ వలసిన పాత్రతే ఏ పాత్ర లోపించినా చిత్రం దెబ్బతింటుంది నాగేశ్వరరావు, రామారావు తమ తమ పాత్రలను యెంతో నేర్పుతో చక్కగా పోషించారు వీరితో పాటు ప్రకాశరావుగారి దర్శకత్వంగూడా అఖండ విజయాన్నందుకుంది

ఆనందరావు జన్మదినోత్సవంలో "నేకల రాజు" నృత్యం అనవసరంగా కల్పించారు జైలులో దొంగల ఆట, పాటగూడా అనవసరమే! కొన్ని పాటలు అనవసరంగా కల్పించారు

పినిశెట్టిగారి మాటలు సందర్భోచితంగా ప్రేక్షకులను ఉత్తేజపరుస్తున్నాయి చిత్రంలో కథాగమనం హెచ్చు స్థాయిలో వుంది అనిసెట్టిగారి పాటలు లోకప్రపోకడలను ప్రేక్షకులకు తమాషాగా పరిచయం చేస్తాయి. కమల్ ఘోష్‌గారి ఛాయాగ్రహణం యెంతో సహజంగా వుంది సంగీత దర్శకత్వాన్ని నిర్వహించిన మాస్టర్ వేణు, చలపతిరావుగార్ల సంగీతం యేమంత రాణింపుకు రాలేక పోయింది

జనతావారు తమ మొదటి చిత్రంలోనే అఖండవిజయాన్ని, ప్రేక్షకుల ఆదరాభిమానాలను అందుకోగలరని ఆశించవచ్చును

సి వి నారాయణరావు

—నెల్లూరు

* * *

జనతావారి పరివర్తన ఒక బ్రహ్మాండమైన చిత్రరాజము ఇందులో నాగేశ్వరరావు, ఎన్ టి రామారావు, ఉండుట చిత్రానికొక ప్రత్యేకాకర్షణ వీరిద్దరూ కలసి నటించిన సన్నివేశాలలో నాగేశ్వర అతి సహజంగాను, ఎన్ టి రామారావు డాబుసరిగాను నటించారు సుందరమ్మ పాత్రకు సావిత్రి బదులు ఇంకెవరైనా

ప్రేక్షకుల అభిప్రాయాలు

భరవాలేదు రమణారెడ్డి, కుటుంబరావుల నటన ఉత్తమంగా ఉంది మాస్టర్ నాగేశ్వరరావు శివం పాత్ర బాగా నటించాడు కథలో ఆనందరావు తన దత్తత కొరకు చలపతి, పిచ్చయ్యల దగ్గరకువచ్చి తిరిగి ఇంటికి వెళ్లకపోవటం అసందర్భముగా నున్నది సాంబయ్య దావావేసి డిక్రీ పుచ్చుకున్నంతవరకూ తనింట్లో ఉండటానికి అధికారమున్నప్పటికీ లేనట్లు చూపుట అసందర్భము పినిశెట్టివారి మాటలు, అనిసెట్టివారి పాటలు భావయుక్తముగా నున్నవి సంగీతంలో కొత్తపోకడలు లేక కాపీ పోకడలు కనిపిస్తున్నాయి తాతినేని ప్రకాశరావుగారి డైరెక్షను చాలా బాగుంది.

ఎన్ చిట్టివీరాచారి,

—విజయనగరం

* * *

తాతినేని ప్రకాశరావుగారి దర్శకత్వంలో తయారైన "పరివర్తన" చిత్రం జనరంజకంగానే ఉంది చిత్రం ప్రారంభంలో చప్పగావున్నా, తరువాత రసవత్తరమైన సన్నివేశాలతో నిండియున్నది కథ "మానవునికి ధనంకాదు ముఖ్యం, మానవత్వం ముఖ్యం" అనే సిద్ధాంతంమీద కేంద్రీకరింపబడినది కాని చిత్రంలో కొన్ని అనవసరపు సన్నివేశాలు ప్రవేశపెట్టి ప్రేక్షకులకు విసుగు కలిగించారు ఉదాహరణకు కౌసులు రామయ్య వాళ్లింటికి వియ్యానికొచ్చి సత్యందగ్గర నిర్భయంగా వచ్చి కూర్చోటం, సత్యం అమాయకుడిలా ప్రవర్తించటం, కౌసులువిషంతాగే సన్నివేశం మొదలైనవి

నటనలో నాగేశ్వరరావు, రామారావు, సావిత్రి, ఇతరచిత్రాలలోకన్న మిన్నగానే నటించారు చిన్నవాడైనా మాస్టర్ నాగేశ్వరరావు చక్కగానే నటించాడు

పాటలలో ముఖ్యంగా 'అమ్మా, అమ్మా, అవనీమాత' అనునది, మరియు ఎల్లలపాట చాలా చక్కగా వున్నవి

యమ్ సురేష్‌కుమార్,

—గుంటూరు

సినిమా వార్తలు

జూపిటర్ వారి తెలుగు చిత్రం

జూపిటర్ పిక్చర్స్‌వారు తమ తెలుగు చిత్రం 'ప్రొడక్షన్ నంబర్ వన్'ను ఈనెల 2వ తేదీన నెప్ట్యూన్ స్టూడియోలో ప్రారంభించారు ఈ చిత్రం 'వేలైకారి' అని ఇదివరలో తీయబడిన తమిళచిత్రం కథను అనుసరించి తీయబడుతుందని, అంజలీదేవి ఇందులో నటిస్తుందని తెలుస్తోంది సముద్రాలవారు మాటలు, పాటలు రచిస్తారు దర్శకుడు దీక్షిత్

* * *

అనార్కలి

అంజలీ పిక్చర్స్‌వారి "అనార్కలి" ముప్పాతికభాగందాకా తయారైందని తెలుస్తోంది అంజలీదేవి, నాగేశ్వరరావు, రంగారావు, నాగయ్య, కన్నాంబ, సురభి బాలసరస్వతి, పేకేటి వగైరా తారాగణం నటించే ఈ చిత్రాన్ని వేదాంతం రాఘవయ్యగారు డైరెక్టు చేస్తున్నారు సము



"అమరసందేశం" లో జనసమూహంమధ్య ఇబ్బంది పడుతున్న రేలంగి

ద్రాలవారు రచన, ఆదినారాయణరావు సంగీతం, శేఖర్ కళ నిర్వహిస్తున్నారు. బానిసలను అమ్మే బజారులో అనార్కలీని అమ్మేటప్పుడు ఆమె నృత్యం చేసే దృశ్యాన్ని త్వరలో పిక్చరైజ్ చేయనున్నారు. దాని తర్వాత అక్బర్ దర్బారును చూపించే పెద్ద సెట్ మీద పని చెయ్యడంతో చిత్రం ఆఖరి ఘట్టంలో పడుతుందట. సెట్టులు భారీఎత్తున వేయబడడమే కాకుండా, అవి మొఘల్ చక్రవర్తుల కాలంనాటి అపూర్వ శిల్పనైపుణ్యాన్ని జ్ఞప్తికి తెచ్చేవిధంగా ఉండడం ఈ చిత్రంలోని ఒక ప్రత్యేకత అని తెలుస్తోంది.

* * *

"నౌక్రి"

బిమల్ రాయ్ స్వయంగా నిర్మించిన "నౌక్రి" హిందీ చిత్రం పూర్తయిందని తెలుస్తోంది. నిరుద్యోగ సమస్యను చిత్రించే కథతో తయారైన ఈ చిత్రంలో శీలారమణి, కిశోర్ కుమార్, అచలా సచ్‌దేవ్, కన్హయలాల్, కృష్ణకాంత్ వగైరా నటీనటులు నటించారు. ఈ చిత్రం అక్టోబరులో విడుదల అవుతుందట. అభ్యుదయవాది అయిన దర్శకుడుగా పేరొందిన బిమల్ రాయ్ తీసిన అన్ని చిత్రాలాగానే ఈ చిత్రంకూడా ఉత్తమస్థాయిలో ఉంటుందని ఆశించబడుతున్నది. బిమల్ రాయ్ మాస్కోలో ప్రారంభం కానున్న భారతీయ చలనచిత్రోత్సవానికి త్వరలో బయలుదేరి వెళ్ళనున్నాడు.

* * *


"బహుత్‌దిన్ హువే" గూర్చి డా॥ రాధాకృష్ణన్

ఈ మాసం ఆరంభంలో ఢిల్లీలో విడుదల అయిన జెమినీవారి హిందీచిత్రం "బహుత్ దిన్ హువే" ప్రదర్శనానికి ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు. ఆయన ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ, సినిమా చాల ఉపయోగకరమైన సాధనమనీ, ప్రజల అభిరుచులను, నైతిక జీవనాన్ని అభివృద్ధిచేయడానికి సినిమా ఉపయోగించబడినట్లయితే, దాన్ని తప్పక హర్షించవలసి ఉంటుందనీ అన్నారు. సినిమా అనేది పూర్తిగా మంచిదని గాని, పూర్తిగా చెడ్డదనీ గాని ఎవరూ అనరనీ, ప్రతిఒక్క చిత్రాన్ని, దాని బాగోగులనుబట్టి, ఉపయోగాన్నిబట్టి మంచిదో చెడ్డదో నిర్ణయించవలసిందేననీ కూడా ఆయన అన్నారు.

వాసన్ గారు తమకు 30 ఏళ్లుగా పరిచితులనీ, సినిమా అంటే ఆయనకున్న ప్రేమవల్లనే సినిమాపరిశ్రమలోకి ఆయన దిగారనీ, ఆయన వ్యాపారదృష్టితో కొంత దేశంలో మంచి అభిరుచిని, సంస్కృతిని



అశోకా వారి "ఎన్ మగళ్" లో ఎస్. వరలక్ష్మి



"అమరసందేశం" లో హేమాంగిని పద్మ



పెంపొందించడానికి సినిమాలు తీస్తున్నారనీ, డా॥ రాధాకృష్ణన్ అన్నారు


"బహుత్ దిన్ హుఏ"ను గూర్చి చెబుతూ, ఈ చిత్రంలో నైతిక అనుభూతులు కలిగించే దృశ్యాలు చాలా ఉన్నాయనీ, ఊరికే కథను చెప్పడానికే గాక ప్రజల మనస్సులకు హత్తుకునేలా కథను చెబుతూ ఒక నీతిని బోధించడానికి కూడా ఈ చిత్రం తీయబడిందనీ ఆయన అన్నారు

వాసన్ గారు డా॥ రాధాకృష్ణన్‌కు కృతజ్ఞత తెలుపుతూ, ఢిల్లీలో తమ చిత్రం విడుదలైన మూడు థియేటర్లలోను మొదటిరోజు వసూలైన సొమ్ములో జెమినీకి వచ్చే వాటాను వరదబాధితులకుగాను భారత ప్రధాని నిధికి ఇస్తామని ప్రకటించారు ★

'సంసారే లోకమెంతో చిత్రమురా భళి'

ఇటీవల విడుదలైన "పరివర్తన" లో

[illegible]



పల్లెపట్టు



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Prees. 7, Thambu Chetty St, Madras